జాతీయ దినపత్రిక

Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :131 పేజీలు 8 వెల : 5 మంగళవారం 10 ఫిబ్రవరి 2026



విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న
ఉదయం తెలుగు దినపత్రికకు మరియు UM TV
కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల
నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు
మండలాల వారిగా విలేకరులు కావలెను

జాతీయ దినపత్రిక ఉదయం న్యూస్ UM TV

Contact : 94401 40418, 63038 17489







2లో..




## క్షేత్రస్థాయిలో ఉదాసీనత పనికిరాదు

ఎవరి బాధ్యతలు వారు సక్రమంగా నిర్వహించాలి

అప్పుడే ఆశించిన ఫలితాలను సాధిస్తాం

అధికారులకు డిప్యూటీ సిఎం పవన్ కీలక సూచనలు

# స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాలు సాధించాలి

గతంలో జిల్లా కలెక్టర్ల సదస్సులు నిర్వహించేవారు కాదు.. ఇప్పుడు మూడునెలల కోసారి నిర్వహిస్తున్నాం. ప్రతినెలా రెండుసార్లు మంత్రివర్గ భేటీ జరుగుతోంది. నెలవారీగా అధికారులు సమీక్ష చేసుకోవాలి. జిల్లా స్థాయిలో కలెక్టర్లు, ఇన్‌ఛార్జ్ మంత్రులు సమర్థంగా పనిచేయాలి. ప్రపంచం గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ వైపు వెళ్తోంది. అమరావతి కేంద్రంగా క్వాంటం కంప్యూటింగ్‌కు శంకుస్థాపన చేశాం.

66 లక్షల హైరిస్క్ కేసుల హెల్త్ స్క్రీనింగ్ మాతాశిశు ఆరోగ్యానికి పెద్దపీట సమీక్షలో అధికారులకు సిఎం చంద్రబాబు సూచన

•అట్టడుగు వర్గాలకు ప్రభుత్వ పథకాలు

•క్వాంటమ్ కంప్యూటర్లు ఎగుమతి చేసే స్థాయికి ఏపి

•జిల్లాస్థాయిలో కలెక్టర్లు, మంత్రులు సమన్వయంతో సాగాలి

•అధికారులు, కార్యదర్శులు, మంత్రులతో సిఎం చంద్రబాబు

2లో..

ఐదేళ్లు అవుతున్న అతనికి విముక్తి కలగలేదని తెలిపారు. మొన్న కలిసి అన్ని వివరాలు ఇచ్చారు.. భూములపై అప్పటి పాలకులు ఎంత దుర్మార్గంగా వ్యవహరించారు అనే దానిపై అందరూ ఆలోచించాలని చంద్రబాబు పేర్కొన్నారు.ఇక, రెవెన్యూ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను రాష్ట్రవ్యాప్తంగా ఇస్తున్నాం.. భూ వివాదాలు లేకుండా..

## రాష్ట్రంలో పెరిగిన అత్యాచారాలు ,హత్యలు



2లో..

మున్సిపల్ ఎన్నికల తరవాత పన్నుపోటు

సిఎం రేవంత్‌పై ఎంపి డికె అరుణ ఆరోపణలు



2లో..

## బందరు పోర్టు రూపురేఖలు మారనున్నాయి: ఎంపి



2లో..

## గుంటూరు కేసులో అంబటికి బెయిల్

ఇతర కేసుల కారణంగా విడుదలపై అనుమానం

# తిరుమలలో సొంత డెయిరీపై ఆలోచించాలి !



తిరుమల పవిత్రతను కాపాడేందుకు తీసుకునే చర్యలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెడితే బాగుంటుంది. ఎందుకంటే దాదపు ఏడాదిన్నరగా తిరుమల లడ్డూ కల్తీ చుట్టూనే రాజకీయాలు నడుస్తున్నాయి. ఈ విషయంలో సిట్ దర్యాప్తు సాగుతోంది. ప్రత్యేక విచారణలు చేపట్టారు. మరో ఏకసభ్య కమిటీ వేస్తున్నట్లు సిఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఇక తిరుమల పవిత్రత దెబ్బతినకుండా, రాజకీయాలకు తావు లేకుండా కఠిన చర్యలకు అసవరమైన నిర్ణయాలు తీసుకోవడంలో దృష్టి పెడితే మంచిది. తిరుమలలో తీసుకునే నిర్ణయాలను ఇప్పుడు ఎవ్వరూ ప్రశ్నించరు. భక్తులకు వసతి పెంచడం, సౌకర్యాలు పెంచడం, శీఘ్రగతిన దర్శనాలు కల్పించడంలో ప్రధాన నిర్ణయాలు జరగాలి. తిరుమలలో సామాన్యులకు సత్వర దర్శనం అన్నది కలగా మారింది. విఐపిల తాకిడి పెరుగుతోంది. స్వామిని దర్శించుకున్న వారే ఇంకా దర్శించుకుంటున్నారు. అలాగే తిరుమలలో ప్లాస్టిక్ నిషేధం జరగాల్సి ఉంది. లడ్డూలను తాటాకు బుట్టల్లో సరఫరా చేస్తామని గతంలో ప్రకటించినా అమల్లోకి రాలేదు. మంచినీటి సమస్యలు రాకుండా చూడాలి. తిరుమలలో సొంత డెయిరీ ఏర్పాటుపై ఆలోచన చేయడం లేదు. ఇకపోతే తెలంగాణ నేతల సిఫార్సులపై విక్ష ఇంకా కొనసాగుతోంది. ఈ విక్ష తొలగిపోవాలి. తెలంగాణ నేతలను చిన్నచూపు చూడడం ద్వారా ప్రభుత్వం ఈ ప్రాంతా ప్రజలను అవమానపరుస్తోంది. తిరుమల కొండల్లో పచ్చదనం పెంచాల్సి ఉంది. అడువుల్లో సామాజిక వనాలు పెరగాలి. ఇవన్నీ వదిలేసి ఇంకా కల్తీ నెయ్యి వ్యవహారంతో టిడిపి కూటమి ఒకవైపు, వైకాపా నేతలు మరో వైపు అన్నట్లుగా విమర్శలు, ప్రతివిమర్శలు చేయడం సరికాదు. గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో సాగుతున్న రాజకీయ ఘటనలు దిగజారుతున్న రాజకీయ విలువలకు పరాకాష్టగా మారాయి. తిరుపతి లడ్డూ కల్తీపై సుప్రీంకోర్టు జోక్యంతో సిబిఐ ఏర్పాటు చేసిన సిట్ నివేదిక బహిరంగ పరచకుండానే అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు తమ స్వంత వ్యాఖ్యానాలతో రాజకీయంగా లబ్ది పొందే చర్యలకు దిగారు. లడ్డూ ప్రసాదంలో కొవ్వు అంటూ అధికార కూటమి చేసిన ప్రచారానికి ప్రాయశ్చితంగా యజ్ఞాలు, యాగాలు, పూజలకు వైసిపి నాయకులు తెరతీసారు. దీనికి పోటీగా లడ్డు కల్తీ చేసిన వైసిపి నేతలంటూ అనేక జిల్లాల్లో పేరు, ఊరు లేని బ్యానర్లు వెలిశాయి. పరస్పర విమర్శలతో మొదలై, హద్దులు దాటిన వ్యక్తిగత విమర్శలకు చేరి, దాడులకు, గృహ దహనాల వరకు ఆ వివాదం విస్తరించింది. తిరుపతి లడ్డు కోట్ల మంది ప్రజల విశ్వాసంతో ముడిపడిన సున్నితమైన అంశం. తమ విశ్వాసానికి తగ్గట్టుగా ప్రసాదం పవిత్రంగా వుండాలని కోరుకుంటారు. అలాంటి లడ్డూలో ఆవు కొవ్వు, ఇతర జంతువుల కొవ్వుల లాంటివి కలిశాయని ముఖ్యమంత్రి చెప్పడంతో తక్షణం నిజానిజాలు తేల్చి దోషులకు శిక్ష వేసివుంటే ఇంత రచ్చ జరిగి ఉండేది కాదు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హిందూ మతానికి అపచారం జరిగిందంటూ కనకదుర్గమ్మ గుడి మెట్లు కడిగారు. ఇలా కాకుండా నిజాలు నిగ్గుతేల్చి దోషులను కోర్టు ముందు నిలబెట్టి ఉంటే బాగుండేది. అన్నింటికి మించి తిరుమల శ్రీవారు కోట్లకు పడగలెత్తారు. ఆయనకు వందలాది గోవులు కూడా ఉన్నాయి. నిజానికి చిత్తశుద్ధి ఉంటే గోశాలలను విస్తరించి, సొంత డెయిరీ ఏర్పాటు చేసివుంటే పేచీ వచ్చేది కాదు. గోశాలలను పెంచి, డెయిరీ ఏర్పాటు చేస్తే నిరుద్యోగ సమస్యా కొంత తీరుతుంది. నెయ్యి కల్తీ సమస్య ఉత్పన్నం కాదు.

## ఎపి అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న కీలక నిర్ణయం

విద్యార్థులు సభాసమావేశాలు వీక్షించేలా ఏర్పటు

ఫోన్ లేదా ఇ మెయిల్ ద్వారా విద్యాసంస్థలు సంప్రదించాలి



అమరావతి: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కీలక నిర్ణయం తీసుకున్నారు.. అసెంబ్లీ సమావేశాలను విద్యార్థులు ప్రత్యక్షంగా అసెంబ్లీ సభలో వీక్షించుకునే అవకాశం కల్పించనున్నారు. అసెంబ్లీ జరిగే ప్రతి రోజు విద్యార్థులు సభ సమావేశాలను ప్రత్యక్షంగా చూడగలుగుతారు. చట్టసభల పట్ల విద్యార్థులలో అవగాహన పెంపొందించడానికి ఈ కార్యక్రమం చేపడుతున్నారు.. ఇందుకు సంబంధించి స్కూల్స్, కాలేజీలు తమ విద్యార్థులను తరలించేందుకు ముందుగా అసెంబ్లీ కార్యాలయానికి ఈ-మెయిల్ ద్వారా సంప్రదించాలని సూచించారు.. అసెంబ్లీ సమావేశాలను టీవీల్లో చూడడం కాదు.. అసెంబ్లీకి వెళ్లి.. ప్రత్యక్షంగా మన సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు.. ప్రతిపక్ష నేతలు ఎక్కడ కూర్చుంటారు.. స్పీకర్ ఎటువైపు ఉంటారు? అసెంబ్లీలో సెక్యూరిటీ ఏంటి? అక్కడ ఉండే ఇతర సదుపాయాలు ఏంటని ప్రత్యక్షంగా చూడడం.. తెలుసుకోవడం ఎవరికైనా ఇష్టమే.. అలాంటి అవకాశం విద్యార్థులకే వస్తే.. ఎగిరి గంతేస్తారు.. అందుకే ఈ అవకాశం కల్పించాలని స్పీకర్ నిర్ణయించారు. అయితే, బ్జడెట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో.. ఒక్కో బ్యాచ్‌లో 30 మంది విద్యార్థులు.. 45 నిమిషాల పాటు అసెంబ్లీ సమావేశాలను ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం ఉంటుందని వెల్లడించారు.. వివరాల కోసం ఆసక్తి ఉన్న స్కూల్/కాలేజీలు 0863-2449184, 0863-2449185 ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చని ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సూచించారు..

# స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాలు సాధించాలి



అమరావతి: ప్రభుత్వ పథకాలను అట్టడుగు వర్గాలకు కూడా చేరవేయాలని ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశించారు. సచివాలయంలో మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు వర్చువల్‌గా పాల్గొన్నారు. జీఎస్‌డీపీ వృద్ధిరేటు, స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాలు, పది సూత్రాల అమలు, ఆదాయార్జన శాఖలు, రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు, పీపీపీ ప్రాజెక్టుల పురోగతిపై సీఎం సమీక్షించారు. రియల్‌టైమ్ గవర్నెన్స్‌లో భాగంగా సాంకేతికతతో పాటు అవేర్, డేటా లీక్, పాలనలో ఏఐ టూల్స్ వినియోగం, కేంద్ర ప్రాయోజిత పథకాల యాక్షన్ ప్లాన్, యువతకు నైపుణ్యాభివృద్ధి, వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్ విధానం అమలుపై చర్చించారు. విశాఖలో గూగుల్ తో పాటు ఇతర సంస్థలు కూడా డేటా సెంటర్లు ఏర్పాటు చేయబోతున్నాయి.. మొత్తం 5 గిగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్లు రాబోతున్నాయి.. కాకినాడలో గ్రీన్ అమ్మోనియా తయారీకి కూడా కార్యాచరణ మొదలైందిఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ వివిధ

అంశాలపై అధికారులకు దిశానిర్దేశర చేశారు. గతంలో జిల్లా కలెక్టర్ల సదస్సులు నిర్వహించేవారు కాదు.. ఇప్పుడు మూడునెలల కోసారి నిర్వహిస్తున్నాం. ప్రతినెలా రెండుసార్లు మంత్రివర్గ భేటీ జరుగుతోంది. నెలవారీగా అధికారులు సమీక్ష చేసుకోవాలి. జిల్లా స్థాయిలో కలెక్టర్లు, ఇన్‌ఛార్జ్ మంత్రులు సమర్థంగా పనిచేయాలి. ప్రపంచం గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ వైపు వెళ్తోంది. అమరావతి కేంద్రంగా క్వాంటం కంప్యూటింగ్‌కు శంకుస్థాపన చేశాం. రెండేళ్లలో ఇక్కడి నుంచి క్వాంటం కంప్యూటర్లు తయారవుతాయి. మనమే ప్రపంచానికి క్వాంటం కంప్యూటర్లు అందిస్తాం. ఏఐ, క్వాంటం కంప్యూటర్లు, డేటా సెంటర్లతో పెనుమార్పులు వస్తాయని సీఎం అన్నారు. వివిధ శాఖల వారీగా పురోగతిని అధికారులు సీఎంకు వివరించారు. సమావేశంలో స్త్రీ శక్తి పథకం విజయవంతమైన అమలుపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను సీఎం ప్రత్యేకంగా అభినందించారు. సమావేశంలో ఏపీఎస్‌ఆర్టీసీ పనితీరుపై రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రశంసలు కురిపించారు. ఈ ప్రశంసలపై సంతోషం వ్యక్తం చేసిన మంత్రి మండిపల్లి.. తమకు బాధ్యత మరింత పెరిగిందన్నారు.స్త్రీ శక్తి పథకం ద్వారా ఇప్పటివరకు 4 కోట్ల మంది మహిళా ప్రయాణికులకు ఉచిత బస్సు ప్రయాణ సేవలను ఏపీఎస్‌ఆర్టీసీ విజయవంతంగా అందించిందని తెలిపారు. మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. స్త్రీ శక్తి పథకాన్ని కేవలం బరువుగా కాకుండా బాధ్యతగా స్వీకరించి సేవలు అందిస్తామని తెలిపారు. భవిష్యత్తులో ఇంకా మెరుగైన సేవలను మహిళలకు అందిస్తామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. సమావేశంలో సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. వైఎస్ జగన్ ఇంటి దగ్గర ఉన్న హెలిప్యాడ్ భూమిపై ఆరా తీశారు. జగన్ ఇంటి పక్కన ఉన్న హెలిప్యాడ్ కోసం భూమిని బలవంతంగా లాక్కున్నారు.. ప్రైవేట్ వ్యక్తికి దగ్గర కొనుక్కున్న భూమిని హెలిప్యాడ్ కోసం ఇవ్వనంటే.. బెదిరించారు.. అయినా ఇవ్వకపోతే.. 22-ఎలో పెట్టారు.. ప్రైవేట్ ల్యాండ్ ను దుర్మార్గంగా లాక్కున్నారు..

చట్టాలు చేయాల్సిన ముఖ్యమంత్రి, చట్టాలను అమలు చేయాల్సిన వ్యక్తి ప్రైవేట్ వ్యక్తి భూమిని ఇల్లీగల్ గా 22-ఎలో పెట్టాడు.. ఇది పరాకాష్ట కాదా? అని ప్రశ్నించారు. ఐదేళ్లు అవుతున్న అతనికి విముక్తి కలగలేదని తెలిపారు. మొన్న కలిసి అన్ని వివరాలు ఇచ్చారు.. భూములపై అప్పటి పాలకులు ఎంత దుర్మార్గంగా వ్యవహరించారు అనే దానిపై అందరూ ఆలోచించాలని చంద్రబాబు పేర్కొన్నారు.ఇక, రెవెన్యూ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను రాష్ట్రవ్యాప్తంగా ఇస్తున్నాం.. భూ వివాదాలు లేకుండా.. పకడ్బందీగా సర్వే ప్రక్రియ చేపడుతున్నాం.. క్యూఆర్ కోడ్ సహా ఇతర భద్రతా ఫీచర్లతో పాస్ పుస్తకాలను అందజేస్తున్నాం.. సాగునీటి కోసం ఇప్పటి వరకూ రూ. 24 వేల కోట్లు ఖర్చు చేశాం.. అని చంద్రబాబు వెల్లడించారు. సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శులతో కీలక సమీక్షా సమావేశం సోమవారం ప్రారంభమైంది. సీఎస్ కె.విజయానంద్ స్వాగతోపన్యాసం చేశారు.

# రెండేళ్ల అభివృద్ధిని చూసి ఓటేయండి



అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర పన్నుల వాటా పంపిణీలో ఉత్తరాది రాష్ట్రాలకు అందుతున్న నిధులపై సీఎం రేవంత్ రెడ్డి విరుచుకుపడ్డారు. తెలంగాణ వంటి అభివృద్ధి చెందుతున్న రాష్ట్రానికి నుంచి నిధులను సేకరించి, ఇతర రాష్ట్రాలకు కట్టబెడుతున్నారని ఆయన విమర్శించారు. ఉత్తరప్రదేశ్ రూపాయి పన్ను చెల్లిస్తే కేంద్రం ఆ రాష్ట్రానికి 2 రూపాయలు తిరిగి ఇస్తోందని, ఇక బీహార్ విషయానికొస్తే రూపాయికి బదులుగా ఏకంగా 6 రూపాయలు నిధులుగా వెళుతున్నాయని ఆయన వివరించారు. ఈ స్థాయి వివక్షపై తెలంగాణ నుంచి గెలిచిన బీజేపీ ఎంపీలు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎప్పుడైనా పార్లమెంట్‌లో నోరు మెదిపారా అని ఆయన నిలదీశారు. రాష్ట్రం నుంచి 8 మంది ఎంపీలను గెలిపించినందుకు తెలంగాణకు మీరు చేసిన మేలేమిటని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలు పైకి విమర్శలు చేసుకుంటున్నప్పటికీ, లోపల మాత్రం ఆ రెండు పార్టీలు ఒక్కటేనని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గతంలో కేంద్రం ప్రవేశపెట్టిన వివాదాస్పద రైతు వ్యతిరేక చట్టాలకు బీఆర్‌ఎస్ బేషరతుగా మద్దతు తెలిపిందని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా, నోట్ల రద్దు సమయంలో కేసీఆర్ అసెంబ్లీని ప్రత్యేకంగా ఏర్పాటు చేసి మరీ ప్రధాని మోదీని అభినందించిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. మోదీ ప్రేమలో అమరత్వం పొందుతానని గతంలో కేసీఆర్ చెప్పలేదా అని ఆయన ఎద్దేవా చేశారు. పిల్లి కళ్లు మూసుకొని పాలు తాగినట్లుగా వీరిద్దరి మధ్య ఉన్న అనుబంధం బయటపడదని అనుకుంటున్నారని, కానీ బీఆర్‌ఎస్ , బీజేపీ మధ్య పక్కాగా 'క్విడ్ ప్రో కో' ఒప్పందం నడుస్తోందని ఆయన ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి అక్రమాలపై కేంద్ర దర్యాప్తు సంస్థలు ఎందుకు మౌనంగా ఉన్నాయని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. అత్యంత ఖరీదైన ఫార్ములా-ఈ కారు రేస్ అక్రమాలకు సంబంధించిన ఫైల్స్ ఈడీ వద్ద ఉన్నా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని నిలదీశారు. అలాగే, కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన భారీ అవినీతిపై సీబీఐకి ఫిర్యాదు చేసినా కేంద్రం ఉదాసీనంగా వ్యవహరించడం వెనుక ఉన్న మర్మమేమిటని అడిగారు. బీఆర్‌ఎస్ నాయకులను కాపాడేందుకే బీజేపీ ఈ కేసులను అటకెక్కించిందని రేవంత్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. తెలంగాణ ప్రజల హక్కుల కోసం తన ప్రభుత్వం పోరాటం కొనసాగిస్తుందని, కేంద్రం నుంచి రావాల్సిన ప్రతి పైసాను సాధించుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో త్రిముఖ పోరు నెలకొందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భవిష్యత్తును ఆలోచించుకొని ఓటు వేయాలని ప్రజలను కోరారు. 12 ఏళ్లుగా కేంద్రంలో ఉన్న భాజపా.. తెలంగాణకు ఏమైనా ప్రాజెక్టులు మంజూరు చేసిందా? అని ప్రశ్నించారు. పాలమూరు-రంగారెడ్డిని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటిస్తామని ప్రధాని మోదీనే స్వయంగా హామీ ఇచ్చారు. వాటి గురించి చెప్పట్లేదు.. కానీ, మోదీని చూసి ఓటేయాలని భాజపా నేతలు అడుగుతున్నారు. వరదల్లో నీటమునిగిన వస్తువులన్నీ కేంద్రం నుంచి నిధులు తెచ్చి తిరిగిస్తామని గత జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో బండి సంజయ్ హామీ ఇచ్చారు. ఆ హామీని నమ్మి ఆ పార్టీకి చెందిన 50 మందిని కార్పొరేటర్లుగా గెలిపించారు. ఎన్నికలయ్యాక అడిగితే.. వస్తువులకు బీమా ఉంటుందని బండి సంజయ్ మాటమార్చారు. తెలంగాణకు రూ.లక్షల కోట్లు ఇచ్చామని భాజపా నేతలు చెబుతున్నారు. దీనిపై సీఎస్‌ను వివరణ అడిగితే.. మనం రూపాయి చెల్లిస్తే.. కేంద్రం 42 పైసలు ఇస్తోందని చెప్పారు. కేంద్రానికి వచ్చే పన్నుల్లో దక్షిణాది రాష్ట్రాలే 40 శాతానికి పైగా చెల్లిస్తున్నాయి. తెలంగాణకు వచ్చిన ఐటీఐఆర్ ప్రాజెక్టును రద్దు చేశారు. హైదరాబాద్‌కు వచ్చిన సెమీకండక్టర్ ప్రాజెక్టును మోదీ ఒత్తిడి చేసి.. ఏపీకి తరలించారు. ఇప్పుడు మోదీని చూసి ఓటేయాలని భాజపా నేతలు అడుగుతున్నారు. అసలు మున్సిపల్ ఎన్నికలకు మోదీకి

ఏం సంబంధం? భాజపా నేతలకు దేవుడు అసదుద్దీన్ ఒవైసీ. ఆయన పేరు లేకుండా ఆ నేతల ప్రచారం ఉండదు. మత రాజకీయాల ద్వారా భాజపా రాజకీయ మనుగడ సాగిస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇకపోతే తెలంగాణ కోరిన మూసీ రివర్ ఫ్రంట్, ట్రిపుల్ ఆర్, మెట్రో విస్తరణ

వంటి పథకాలపై ఎలాంటి కదలిక లేదన్నారు. అయితే తెలంగాణ అభివృద్ధికి తాము రెండేళ్లలో అనేక పనులు చేపట్టామని అన్నారు.

## మొదటి పేజి తరువాయి

### క్షేత్రస్థాయిలో ఉదాసీనత పనికిరాదు

అమరావతి: క్షేత్రస్థాయిలో అధికారులు ఉదాసీనంగా వ్యవహరించవద్దని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయి నుంచి పైస్థాయి అధికారి వరకు ఎవరికి వారు సక్రమంగా బాధ్యతలు నిర్వర్తించాల్సిందేనని చెప్పారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన వివిధ శాఖల కార్యదర్శులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పవన్ పాల్గొని మాట్లాడారు. తాము నాలుగు గోడల మధ్య కూర్చునే వ్యక్తులం కాదని పవన్ అన్నారు. అంతా అద్భుతంగా ఉందని చెబుతున్నా.. కొన్నిచోట్ల గ్యాప్స్ ఉన్నాయని వ్యాఖ్యానించారు. అనుకున్న లక్ష్యాలను నిర్దేశించుకున్న సమయానికి పూర్తిచేయాలని తేల్చిచెప్పారు. పాలసీలను అమలు చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నా మన్నారు. పల్లెపండుగకు రూ.2,500 కోట్లు, అడవితల్లి బాటకు రూ.1,005 కోట్లు మంజూరు చేశామని చెప్పారు. వివిధ పథకాలకు రూ.11,328 కోట్లు మంజూరు అయ్యాయని వివరించారు. జల్‌జీవన్ మిషన్‌కు రూ.25వేల కోట్ల మొబిలైజేషన్ చేశామన్నారు. ఇప్పటికే దాదాపు రూ.10వేల కోట్ల పనులు ప్రారంభ మయ్యాయని పవన్ తెలిపారు. ఉన్న తక్కువ వనరులను ఉపయోగించుకొని ఎక్కువ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రధాని సహాయ సహకారాలు, ముఖ్యమంత్రి అనుభవం ఎంతో ఉపయోగ పడుతుందని వెల్లడించారు. ప్రతి రూపాయి క్షేత్రస్థాయిలో కనిపించాలని... ప్రాజెక్టులు పారదర్శకంగా చేపట్టాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో ఉదాసీనత ఉంటుందన్నారు డిప్యూటీ సీఎం. ముఖ్యమంత్రి ఇచ్చిన టార్గెట్‌లు రీచ్ కావలంటే చాలా వరకూ ఎక్స్క్యూజెస్ కనిపిస్తున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి, తాను అకౌంటబిలిటీ ఫిక్స్ చేసుకుంటున్నామని.. అందుకే క్షేత్ర స్థాయిలో ఫలితాలు రావాలని కోరుతున్నామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశంలో జీఎస్డీపీ వృద్ధి రేటు, స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాల సాధన కోసం పది సూత్రాల అమలు, ఆదాయార్జన శాఖల పురోగతిపై సమీక్షించారు. 2026-27లో కేంద్ర ప్రాయోజిత పథకాల కార్యాచరణపై దిశానిర్దేశర చేసారు.

# ముగిసిన మున్సిపల్ ఎన్నికల ప్రచారపర్వం

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రచార పర్వం ముగిసింది. చివరిరోజు ఉధృతంగా ప్రచారం సాగింది. కాంగ్రెస్ నుంచి మంత్రులు తమ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. బిజెపి, బిఆర్ఎస్ నేతలు కూడా ప్రచారంలో దూసుకుపోయారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 116 మున్సిపాలిటీలు , 7 మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో ఎన్నికల ప్రచారానికి తెరపడింది. అధికార , ప్రతిపక్ష పార్టీలు తమ సత్తా నిరూపించుకునేందుకు ఈ ఎన్నికలను సెమీ ఫైనల్స్‌గా భావిస్తున్నాయి. అగ్రనేతల పర్యటనలు, రోడ్ షోలు, ఇంటింటి ప్రచారంతో ఇన్నాళ్లూ మార్మోగిన వీధులన్నీ ఇప్పుడు నిశ్శబ్దంగా మారాయి. ఫిబ్రవరి 11న జరగనున్న పోలింగ్‌లో ఓటర్లు ఎవరికి పట్టం కడతారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఈ ఎన్నికల్లో ఓటర్ల బలం గణనీయంగా ఉంది. మొత్తం 123 పట్టణ స్థానిక సంస్థల పరిధిలో 2,996 వార్డులు, డివిజన్లకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించు కోవడానికి మొత్తం 52,43,023 మంది ఓటర్లు సిద్ధంగా ఉన్నారు. ఇందులో పురుష ఓటర్ల సంఖ్య 25,62,639 కాగా, 26,80,014 మంది మహిళా

ఓటర్లు ఉన్నారు. పురుషుల కంటే మహిళా ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉండటం ఈ ఎన్నికల్లో కీలక పరిణామంగా కనిపిస్తోంది.

# మున్సిపల్ ఎన్నికల వేళ

హైదరాబాద్: మద్యం ప్రియులకు మున్సిపల్ ఎన్నికలు షాక్ ఇచ్చాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్సైజ్ శాఖ కీలక ప్రకటన చేసింది. రెండు రోజుల వైన్స్ బంద్ కానున్నాయి. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు సమయం ఆసన్నమవుతోంది. ఫిబ్రవరి 11న పోలింగ్ జరగనుంది. 13 ఫలితాలు విడుదల కానున్నాయి. ఈ ఆయా మున్సిపాలిటీల పరిధిలోని మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి. ఈనెల 9వ తేదీ నుంచి సాయంత్రం 5 గంటల నుంచి 11 వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు మద్యం దుకాణాలను మూసివేయాలని ఎన్నికల, ఆబ్కారీ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా 13వ తేదీ వరకు ఫలితాల నేపథ్యంలో వైన్స్, బార్లు మూసివేయనున్నారు. మరోవైపు.. సోమవారంతో మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి తెరపడింది. సాయంత్రానికి మైకులు మూగబోయాయి. గతానికి భిన్నంగా ఈసారి జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలు అధికార, ప్రతిపక్షాల మధ్య యుద్ధ వాతావరణాన్ని తలపించాయి. వ్యూహాలు, ప్రతి వ్యూహాలతో రంగంలోకి దిగిన కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీల నేతలు ఒకరిపై మరొకరు పై చేయి సాధించాలన్న పట్టులతో ప్రజాక్షేత్రంలో అడుగు పెట్టాయి.

# బిఆర్ఎస్ ప్రచారంతో కార్యకర్తల్లో జోష్



హైదరాబాద్: బీఆర్ఎస్ పార్టీ కూడా ప్రచారంలో దూసుకుపోయింది. చివరి రోజు కెటిఆర్, హరీష్ రావులు పలు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ లక్ష్యంగా విమర్శలు సంధించారు. ఇచ్చిన హామీలు తుంగలో తొక్కారని విమర్శించారు. ఇప్పటికే వార్డులు, డివిజన్ల అభ్యర్థులు సహా బీఆర్ఎస్ ముఖ్య నేతల నుంచి గల్లీ నాయకుల వరకు ప్రచార క్యాంపెయిన్‌లో మునిగిపోయారు.గత పదేండ్లలో బీఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో సుడిగాలి పర్యటనలు చేపట్టారు. నిత్యం ఐదు లేదా ఆరు మున్సిపాలిటీలను చుట్టేసారు. ఓటర్లతో మమేకమై గులాబీ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కేటీఆర్ ఇప్పటికే రాజన్నసిరిసిల్ల, కరీంనగర్, ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లో పర్యటించారు. ఆదివారం తాండూరు, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట నియోజకవర్గాల పరిధిలోని కాంగ్రెస్ చేసిన మోసాలను బహిరంగసభా వేదికలపై ఎండగట్టారు. ఆరు గ్యారెంటీల పేరిట వంచించిన తీరును వివరిస్తూ ముందుకెళుతున్నారు. కాంగ్రెస్, బీజేపీ చీకటి ఒప్పందాలను ఎండగడుతున్నారు. మరోవైపు హరీశ్‌రావు వారం రోజులుగా అలుపెరగకుండా ప్రచారం చేస్తున్నారు. ఉమ్మడి మెదక్ పరిధిలోని సిద్దిపేట, గజ్వేల్, మెదక్, ఉమ్మడి రంగారెడ్డి, ఆదిలాబాద్ జిల్లాల్లోని మున్సిపాలిటీల్లో పర్యటించారు. కాంగ్రెస్ రెండేండ్ల పాలన కుంభకోణాలకు నిలయంగా మారిందని ఆరోపణాస్త్రాలు సంధించారు. బీజేపీ తెలంగాణకు చేస్తున్న ద్రోహాన్ని ప్రజలకు విడమరిచి చెప్పారు. ఆదివారం పటాన్‌చెరువు, సదాశివపేట, జహీరాబాద్, సంగారెడ్డి, ఇంద్రేశం మున్సిపాలిటీల్లో ప్రచారం సాగించారు. ప్రచారంలో భాగంగా హరీశ్‌రావు సం గారెడ్డి జిల్లాలో ఆదివారం ఒకేరోజూ 15 కార్న ర్ మీటింగ్‌లో పాల్గొని రికార్డు సృష్టించారు. బీఆర్ఎస్ పార్టీ నేతల ప్రచారానికి విశేష స్పందన లభిస్తున్నది. కేటీఆర్, హరీశ్‌రావు నిర్వహించిన సభలు, సమావేశాలకు పెద్దసంఖ్యలో జనం కదిలివచ్చారు. వారి ప్రసంగాలను ఆసక్తిగా వినడం కనిపించింది. కాంగ్రెస్, బీజేపీ నేతలపై విసిరిన పంచ్‌లకు ఈలలు, చప్పట్లతో ప్రతిస్పందనలు మార్మోగాయి. కేసీఆర్‌ను ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి దుర్భాషలాడుడిన తీరుపై ప్రజలు పిడికి÷-లలెత్తి ఆగ్రహాన్ని ప్రదర్శించారు. కాంగ్రెస్‌కు ఓటుతోనే బుద్ధిచెప్తామని హెచ్చరించారు. కేటీఆర్, హరీశ్‌రావు, మాజీ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, మున్సిపల్ పార్టీ ఇన్‌చార్జిల ప్రచారజోరుతో అభ్యర్థులు సంతోషంగా ఉన్నారు. విజయం సాధిస్తామని ధీమా కనబరుస్తున్నారు. క్యాడర్‌లో సైతం ఉత్సా హం తొణికిసలాడుతున్నది. పార్టీ అభ్యర్థుల విజయానికి రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తున్నారు.

# ఓటు కోసం నేతల పాట్లు

నిజామాబాద్:మున్సిపాలిటీ ఎన్నికలకు ఒక్కరోజే సమయం ఉండడంతో ఓట్లు వేసే వారి గురించి అభ్యర్థులు ఆరా తీస్తున్నారు. ఉపాధి, ఉద్యోగాల కోసం వెళ్లిన వారిని రప్పించేందుకు రంగంలోకి దిగారు. బరిలో ఉన్న అభ్యర్థులు తమ వార్డులోని ఓటర్లు ఎక్కడెక్కడ ఉన్నారు.. ఎవరు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లారని ఆరా తీస్తూ వారిని ప్రసన్నం చేసుకునేందుకు పరుగులు పెడుతున్నారు.

మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు ఒక్క రోజే ఉండడంతో గెలుపే లక్ష్యంగా ఓటర్లను తమ వైపు తిప్పుకునేలా పలువురు అభ్యర్థులు హామీలతో పాటు ఆఫర్లు ఇస్తున్నారు. గంపగుత్త ఓట్లను రాబట్టేందుకు కులసంఘాలకు భారీగా తాయిలాలతో గాలం వేసేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. పట్టణాల్లో ఓటర్లు వివిధ పనులో బీజీగా ఉంటుండడంతో అభ్యర్థులు తెల్లవారగానే ఓటర్ల ఇళ్లకు అభ్యర్థులు తమ అనుచరగణంతో కాలనీల్లోని పలువురి ఇళ్లకు వెళ్లి ఓట్లు అడుగుతున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న వాహనాల్లో ఆయా వార్డుల్లో ప్రధాన వీధుల్లో పర్యటిస్తూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఇంటింటికి తిరుగుతూ అభ్యర్థుల గుర్తులతో కూడిన కరపత్రాలను ఓటర్లకు అందిస్తూ తమకే ఓటు వేయాలని ప్రాధేయపడుతున్నారు. ఈనెల 11వ తేదీన జరిగే మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్ దేవుళ్ళు ఓటు వేసి ఎవరిని గెలిపిస్తారో వేచి చూడాల్సిందే. మున్సిపల్ ఎన్నికల్లో ఒక్కో ఓటు కీలకం కానుంది. ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న అభ్యర్థులు ఒక్కో ఓటు కోసం పడరాని పాట్లు పడుతున్నారు. అభ్యర్థులు మున్సిపల్ ఎన్నికల్లో ప్రతీ ఓటు తమకే పడేలా ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఓటరు జాబితాలో నమోదైన ఓటర్ల ఇంటింటికి అభ్యర్థులు వెళ్లి ప్రచారం చేస్తున్నారు. ఉద్యోగాలు, ఉపాధి రీత్యా ఇతర పట్టణాలకు ప్రాంతాలకు వలస వెళ్లిన పట్టణ ఓటర్లను రప్పించేందుకు అభ్యర్థులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఓటరు జాబితాలో నమోదై స్థానికంగా ఉండని

వారిని తమవైపు తిప్పుకునేందుకు అభ్యర్థులు ప్రయత్నాలు చేస్తున్నారు. తమ మద్దతుదారులు ఎవరెవరు ఎక్కడ ఉన్నారనే వివరాలను సేకరించి వారితో రోజుకు ఒకసారైన మాట్లాడుతూ తమకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థిస్తున్నారు. ఎక్కువ మంది ఓటర్లు ఉంటే వారి వద్దకు తమ సన్నిహితులను పంపిస్తున్నారు.

## పదేళ్లలో చేయని అభివృద్ధి ఇప్పుడెలా చేస్తారు

ఖమ్మం:రాష్ట్రంలో పదేండ్లు అధికారంలో ఉండి ఏమీ చేయలేనోళ్లు.. ఇప్పుడెట్ల అభివృద్ధి చేస్తారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రశ్నించారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు, అధికారంలో ఉన్నప్పుడు దొర పోకడ తప్ప పేదోల కష్టాలు తెలుసుకోలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. రెండేళ్లలో ప్రజాప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని అన్నారు. పంచాయితీల్లో మద్దుత తెలిపనట్లే మున్సిపల్ ఎన్నికల్లోనూ ప్రాజమద్దతు తమకు ఉందన్నారు. చివరి రోజు ఆయన సుగిగాలి పర్యటనలతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో కేసీఆర్ వరి వేస్తే ఉరేనని చెప్పారని.. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సన్నబియ్యం పండించే రైతులకు మద్దతు ధరతో పాటు బోనస్ డబ్బులు కూడా చెల్లిస్తున్నామన్నారు. 'ప్రస్తుతం ఉన్నది దొరల పాలన కాదు.. బడుగు, బలహీన వర్గాలు, మైనార్టీల సంక్షేమ ప్రభుత్వం' అన్నారు.

# గుంటూరు కేసులో అంబటికి బెయిల్

**ఇతర కేసుల కారణంగా విడుదలపై అనుమానం**

గుంటూరు:వైకాపా నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుకు మంజూరైంది. సీఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యల కేసులో ఇటీవలే అరెస్టైన అంబటికి బెయిల్ మంజూరు చేసింది గుంటూరు స్పెషల్ మొబైల్ కోర్టు. అంబటి బెయిల్ పిటిషన్ పై సోమవారం విచారణ చేపట్టిన కోర్టు బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో కస్టడీ పిటిషన్ ను డిస్మిస్ చేసింది కోర్టు.

సీఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యల కేసులో అంబటి బెయిల్ మంజూరయ్యింది. ఈ కేసుకి సంబంధించి అంబటిని జనవరి 31న అరెస్ట్ చేశారు పోలీసులు. ప్రస్తుతం రాజమండ్రి జైలుకు రిమాండ్ ఖైదీగా ఉన్నారు అంబటి రాంబాబు. ఈ కేసుకు సంబంధించి పోలీసులు దాఖలు చేసిన కస్టడీ పిటిషన్ ను డిస్మిస్ చేసింది కోర్టు. అయితే.. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ర్యాలీ కేసులో కూడా అంబటికి రిమాండ్ విధించింది కోర్టు. ఈ కేసులో కూడా బెయిల్ వస్తే అంబటి విడుదలయ్యే అవకాశం ఉంది. ఈ క్రమంలో అంబటి రిలీజ్ ఎప్పుడు అన్న అంశంపై ఉత్కంఠ నెలకొంది.సీఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యల కేసులో ఆయనను శనివారం జనవరి 31 అరెస్ట్ చేశారు పోలీసులు. ఆదివారం ఫిబ్రవరి 1 అంబటి రాంబాబును గుంటూరు ప్రత్యేక సివిల్ కోర్టులో హాజరు పరచగా 14 రోజుల రిమాండ్ విధించింది కోర్టు.

జనవరి 31న వైసీపీ చేపట్టిన పాప ప్రక్షాళన కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్న అంబటి కర్రలతో, రాళ్లతో వచ్చి కారును అడ్డుకొని దుర్భాషలాడారు. టీడీపీ కార్యకర్తలు.. ఈ క్రమంలో సహనం కోల్పోయిన అంబటి టీడీపీ కార్యకర్తలు, సీఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేశారు.

# బందరు పోర్టు రూపురేఖలు

## మారనున్నాయి: ఎంపి

అమరావతి: మచిలీపట్నంలో నౌకానిర్మాణం, మరమ్మతుల కోసం ఏపీ మారిటైమ్ బోర్డుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని ఎంపీ బాలశౌరి తెలిపారు. దీంతో మచిలీపట్నం పోర్టు రూపురేఖలు మారనున్నాయని చెప్పారు. షిప్‌బిల్డింగ్, రిపేర్ సౌకర్యాల ఏర్పాటు కోసం జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో సంప్రదింపులు జరుగుతున్నాయన్నారు. ఇన్నాళ్లకు బందరు వాసుల కల నెరవేరనుందని తెలిపారు. అనుమతులు ఇచ్చిన చంద్రబాబు, పవన్ కల్యాణ్‌కు ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు.

దీంతో ఇక పనులు వేగంగా జరుగనున్నాయని అన్నారు. పోర్టు కల ఇన్నాళ్లకు నెరవేర బోతున్నదని అన్నారు.

## రాష్ట్రంలో పెరిగిన అత్యాచారాలు ,హత్యలు

మహబూబ్‌నగర్:రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు, హత్యలు, దారుణాలు పెరిగిపోయాయని బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల తర్వాత ట్యాక్స్‌లు పెంచేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధమవుతోందని ఆరోపించారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డిపై ఎంపీ డీకే అరుణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఖజానాలో చిల్లిగవ్వ లేదని చూపిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రజలను మరోసారి మోసం చేసేందుకు సిద్ధమవుతోందని విమర్శించారు.మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నానని అరుణ తెలిపారు. అన్ని మున్సిపాలిటీల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ హైకమాండ్ ఆదేశాల మేరకు ప్రచారం నిర్వహించానని చెప్పుకొచ్చారు. మహబూబ్‌నగర్ కార్పొరేషన్, భూత్‌పూర్, జడ్చర్ల మున్సిపాలిటీల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ నిధులు అవసరముందని ఎంపీ అన్నారు.మహబూబ్‌నగర్ చుట్టుపక్కల గ్రామాలు విలీన గ్రామాలుగా కలిశాయని ఎంపీ అరుణ వివరించారు. కార్పొరేషన్ అభివృద్ధి కోసం మాస్టర్ ఎ÷-లాన్ కూడా అవసరం ఉందని చెప్పుకొచ్చారు. పట్టణాల్లో స్లమ్ ఏరియాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. బీజేపీ అభ్యర్థులు ఎన్నికల్లో గెలవగానే సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తామని తెలిపారు.

# అధిష్టానం ఆదేశిస్తే బద్వేలు తెలుగుదేశం ఇంచార్జ్ పగ్గాలు చేపడుతా

**డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి**
**సూర్యనారాయణ రెడ్డికి ఇంచార్జ్ పగ్గాలు ఇస్తే టిడిపిలో చేరేందుకు సిద్ధమవుతున్న బద్వేలు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ శివ రామకృష్ణారావు వర్గం వైసీపీలోని కొన్ని వర్గాలు**
**రోజురోజుకు బలం పుంజుకుంటున్న సూర్యనారాయణ రెడ్డి**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

అధిష్టానం ఆదేశిస్తే బద్వేలు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పగ్గాలు చేపడుతాను అని డీసీసీబీ చైర్మన్ మంజూరు సూర్యనారాయణ రెడ్డి స్పష్టంచేశారు కాగా సూర్యనారాయణ రెడ్డికి ఇంచార్జ్ పగ్గాలు ఇస్తే తెలుగుదేశం పార్టీలో చేరేందుకు బద్వేలు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ శివరామకృష్ణ రావు వర్గం వైసీపీలోని కొన్ని వర్గాలు గా సిద్ధంగా ఉన్నట్లు
సమాచారం అలాగే తెలుగుదేశం పార్టీలోని అసమ్మతి వర్గం కూడా సూర్యనారాయణ రెడ్డి వర్గములో చెరెందుకు ఇప్పటినుంచి రంగం సిద్ధం చేసుకుంటున్నారు కాగా కడప జిల్లాలోని కొందరు కూటమి ఎమ్మెల్యేలు బద్వేల్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా సూర్యనారాయణ రెడ్డికి ఇవ్వాలని మద్దతు ఇచ్చినట్లు సమాచారం ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి వద్ద చెప్పినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి
బద్వేల్ నియోజకవర్గం వేములూరు గ్రామానికి చెందిన సూర్యనారాయణ రెడ్డి రాజకీయ రంగ ప్రవేశం తెలుగుదేశం పార్టీలోనే జరిగింది దాదాపు 35 సంవత్సరాలుగా ఆ పార్టీలోనే కొనసాగుతున్నారు ఎన్నో సేవా కార్యక్రమాలు ఆయన చేశారు ఇప్పటికీ చేస్తూనే ఉన్నారు తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడంలో ఆయన మొదటినుంచి క్రియశీల పాత్ర పోషిస్తున్నారు ఇది ఎవరు కాదని సత్యం ఇటువంటి వ్యక్తికి బద్వేలు నియోజవర్గ తెలుగుదేశం పార్టీ పగ్గాలు అప్పగించాలని పార్టీ అధిష్టానం యోచిస్తుంది తెలుగుదేశం పార్టీలోనూ ఇదే చర్చ కొన్ని రోజులుగా జరుగుతుంది గడచిన ఐదు అసెంబ్లీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు ఓటమి చెందారు ఒకప్పుడు బద్వేల్ అసెంబ్లీ తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉండేది దివంగత మాజీ మంత్రి వీరారెడ్డి జీవించి ఉన్నంతకాలం బద్వేల్ అసెంబ్లీ తెలుగుదేశం పార్టీకి ఎదురు లేదు ఆయన చనిపోయిన తర్వాత ఆయన ఏకైక కూతురు విజయమ్మ ఉప ఎన్నికల్లో పోటీచేసి విజయం సాధించారు అదే తెలుగుదేశం పార్టీకి బద్వేల్ అసెంబ్లీలో చివరి విజయం ఆ తర్వాత జరిగిన ప్రతి ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధించలేకపోయారు ఇది కూడా పార్టీ అధిష్టానం గుర్తించింది బద్వేల్ అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ కుమారుడు రితేష్ రెడ్డి ఉన్నారు విజయమ్మ రితేష్ రెడ్డి బద్వేల్ నియోజకవర్గం లో పార్టీని నడిపిస్తూ ఉంటారు బద్వేల్ అసెంబ్లీ అంటేనే వీరారెడ్డి గుర్తుకొస్తారు 2001
ఎన్నికల ముందు వరకు బద్వేలు అసెంబ్లీలో తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తూ వచ్చింది ఇప్పుడు నియోజవర్గం వైసీపీకి వన్ సైడ్ అయింది కేవలం తెలుగుదేశం పార్టీ తప్పిదాలు ముఖ్య నేతల కుల పిచ్చి అహంకారం కారణంగానే తెలుగుదేశం పార్టీ సాంప్రదాయ ఓట్లను పోగొట్టుకుంది అంతేగాక బద్వేలు తెలుగుదేశం పార్టీలో భజన బృందాల బెడద ఎక్కువగా ఉంది కనీసం 10 ఓట్లు కూడా పార్టీకి సంపాదించే లేని మినీ నాయకులు కొందరు ముఖ్య నాయకులను అంటిపెట్టుకొని తమ పనులు చూసుకుంటారు ఇది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం ఈ విషయాన్ని పార్టీ అధిష్టానం గుర్తించినట్లు సమాచారం ఇప్పుడు పార్టీ దిద్దుబాటు చర్యలు చేపట్టినట్లు సమాచారం ఇందులో భాగంగానే రితీష్ రెడ్డి సూర్యనారాయణ రెడ్డి పేర్లు ఐ వి ఆర్ సర్వే ద్వారా చేస్తున్నట్లు సమాచారం ఇందులో ఎక్కువ శాతం సూర్యనారాయణ రెడ్డి వైపు
మొగ్గు చూపినట్లు తెలిసింది జిల్లా పార్టీ వర్గాలు కూడా ఇదే విషయాన్ని చెబుతున్నాయి
ఇంచార్జ్ మార్చుకపోతే తెలుగుదేశం పార్టీ బద్వేలు అసెంబ్లీలో మరింత దెబ్బతినే ప్రమాదం ఉందని సూచనలతో కూడిన హెచ్చరికలు చేస్తున్నాయి



# తెలంగాణలో సర్పంచ్‌లకు కొత్త అధికారాలు: అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షణ బాధ్యత సర్పంచ్‌లకు

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

సర్పంచ్ ఛైర్మన్‌గా 11 మంది సభ్యులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు. పౌష్టికాహార నాణ్యత, పంపిణీని తనిఖీ చేయనున్న ఈ కమిటీ పిల్లలు, గర్భిణులకు పోషకాలు అందేలా చూడటమే లక్ష్యం. తెలంగాణలోని గ్రామ పంచాయతీల సర్పంచ్‌లకు రాష్ట్ర ప్రభుత్వం కీలక అధికారాలు అప్పగించింది. ఇకపై అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షణ బాధ్యతలను పూర్తిగా సర్పంచ్‌లే చూసుకోనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. పౌష్టికాహారం పంపిణీలో జరుగుతున్న అక్రమాలను అరికట్టి, అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. గతంలో రెండేళ్లపాటు గ్రామాల్లో ఎన్నికైన పాలకవర్గాలు లేకపోవడంతో అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షణ పూర్తిగా గాడితప్పింది. చాలాచోట్ల పౌష్టికాహారం పక్కదారి పడుతున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో ఇటీవలే కొలువుదీరిన కొత్త పంచాయతీ పాలకవర్గాలకు ఈ బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా సర్పంచ్‌ల నేతృత్వంలో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయనుంది. ఈ కమిటీకి సర్పంచ్ ఛైర్మన్‌గా వ్యవహరించనుండగా, మొత్తం 11 మంది సభ్యులు ఉంటారు. అంగన్‌వాడీ టీచర్ కన్వీనర్‌గా, ఏఎన్‌ఎం, స్కూల్ సైన్స్ టీచర్, ఒక రిటైర్డ్ ఉద్యోగి, చిన్నారుల తల్లులు ఇందులో సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ ప్రతి నెలా కేంద్రాలకు అందుతున్న బియ్యం, పప్పు, బాలామృతం, గుడ్లు, పాలు వంటి సరుకుల నాణ్యతను, పంపిణీని తనిఖీ చేస్తుంది. ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా గర్భిణులు, బాలింతలకు అందుతున్న భోజనాన్ని కూడా పరిశీలిస్తుంది. లక్షల రూపాయల విలువైన పోషకాహారం లబ్ధిదారులకు సక్రమంగా అందేలా చూడటమే ఈ కమిటీ ప్రధాన విధి.

# సీఎం సహాయనిధి పేదలకు వరం....

**ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి**
**సీఎం సహాయనిధి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ**

**హోళగుంద, ఉదయం న్యూస్,**



పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం అని, పేద కుటుంబాలు వైద్యశీకోసం దరఖాస్తు చేసిన వెంటనే సీఎం నిధులు మంజూరు చేస్తున్నారని ఆలూరు టిడిపి ఇంచార్జ్ శ్రీమతి వైకుంఠం జ్యోతి అన్నారు. సోమవారం ముఖ్యమంత్రి సహాయనిధి( సీఎం రిలీఫ్ ఫండ్) ద్వారా లబ్ధిదారులకు మంజూరైన చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీమతి వైకుంఠం జ్యోతి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అబ్దుల్ సుభాన్, సింగల్ విండో చైర్మన్ విష్ణు రెడ్డి , వైకుంఠం యూత్ గిరి,బూత్ కన్వీనర్లు తాహెర్, వలి బాషా, శాలి.అమాన్, ఐ టీడీపీ హనుమంతు,మండల మైనార్టీ కార్యదర్శి ఇలియాస్ చేతుల మీదుగా హోళగుంద మండలానికి చెందిన లబ్ధిదారులైన సయ్యద్.హబీబ్ – రూ.59,879/–, బి. ప్యారిమా బీ – రూ.20,541/–, హరిజన పావని – రూ.40,795/–, గోపాల్ రూ.43727/–, విమల రూ.16000 రూపాయలతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ వైకుంఠం శివప్రసాద్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో అభివృద్ధితోపాటు ప్రజా సంక్షేమంతో దూసుకెళ్తున్నామని అన్నారు. సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ముఖ్యంగా అభివృద్ధిలో వెనుకబడిన ఆలూరు నియోజకవర్గాన్ని ఇన్చార్జి బాధ్యతలు చేపట్టిన నాటినుండి గ్రామ గ్రామాన అభివృద్ధి పరుస్తున్నామని అన్నారు. ఆపదలో ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ కు,లబ్ధి చేకూరేలా పటిష్ట చర్యలు తీసుకున్న ఆలూరు టిడిపి ఇంచార్జ్ శ్రీమతి వైకుంఠం జ్యోతి,సహకరించిన జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అబ్దుల్ సుభాన్,మండల కూటమి నాయకులకు లబ్ధిదారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల కూటమి నాయకులు, కార్యకర్తలు,లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ కార్యక్రమం:

**డాక్టర్ ముఖేష్:ఆంజనేయులు నాయక్:**

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



సోమవారం నాడు స్థానిక ఆసుపత్రి నందు డాక్టర్ ముఖేష్ మరియు డాక్టర్ ఆంజనేయులు ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రెండవ మరియు మూడవ త్రైమాసికం గర్భిణీలకు ప్రతినెల 9వ తేదీన అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో కార్యక్రమము నిర్వహించ బడుతుందని, గర్భిణీలకు ఉచిత పరీక్షలు బిపి ,బ్లడ్ షుగర్ హిమోగ్లోబిన్ ,యూరిన్ ఆల్బుమిన్ ,వి డి ఆర్ ఎల్ హెచ్బీఎస్ ఏజీ ,బ్లడ్ గ్రూపింగ్ హెచ్ఐవి మొదలైన బేసిక్ లాబరేటరీ పరీక్షలు ఎత్తు బరువు మరియు పొట్ట పరీక్షించడం లాంటి సాధారణ పరీక్షలు మరియు చికిత్స నిర్వహించ బడుతుందని తెలిపారు. గర్భిణీల ఆరోగ్య సంరక్షణ మరియు మాతా శిశు మరణాల రేటును తగ్గించడం హైరిస్క్ ప్రెగ్నెన్సీ గుర్తించడం, బర్త్ ప్లానింగ్, చైల్డ్ కేర్ గురించి తెలియజేయడం చికిత్స అందించడం లక్ష్యంగా కార్యక్రమము నిర్వహించ బడుతుందని తెలిపారు. మరియు గర్భవతులకు పోషకాహారం రక్తహీనత ఆరోగ్య సంరక్షణ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో 40 మంది గర్భిణీలు సేవలు ఉపయోగించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి పిహెచ్ఎన్ సరస్వతి , స్టాఫ్ నర్సులు,ఆరోగ్య సిబ్బంది ఆశ కార్యకర్తలు గర్భిణీలు మరియు బయట నుండి వచ్చే రోగులు పాల్గొన్నారు. ఈ పరీక్షలను బట్టి హై రిస్క్ ప్రెగ్నెన్సులను గుర్తించి చికిత్స చేయడం అవసరమైతే రిఫరల్ చేయడం జరుగుతుందని తెలిపారు.

# లంకమల దేవస్థానం పేరుతో చందాలు వసూలు చేస్తే చర్యలు తప్పవు

**బద్వేలు ఆలయాల ఈవో రామలింగారెడ్డి**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



ప్రసిద్ధి గాంచి న శ్రీ లంకమల్లేశ్వర రామలింగేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించి ఎవరైనా చందాల పేరుతో వసూలు చేస్తే చర్యలు తప్పవని దేవాదాయ శాఖ కార్యనిర్వహక కార్యదర్శి రామలింగారెడ్డి తెలిపారు. ఆదివారం దేవాదాయ శాఖ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి వస్తున్న సందర్భంగా కొంతమంది వ్యక్తులు అనధికారికంగా దేవస్థానం పేరు చెప్పి ధనధాన్య వస్తు రూపంలో విరాళా లు సేకరించడం జరుగుతున్నట్లు తెలిసిందని, అటువంటి వ్యక్తులకు ఎవ రూ విరాళాలు ఇవ్వవద్దని పేర్కొన్నారు. లంకమల అభయారణ్యంలో వెలసిన రామలింగేశ్వర స్వామి పేరు చెప్పి పుస్తకాలు పెట్టి చందాలు వసూలు చేస్తున్నట్లు తెలుస్తుందని ఇలాంటి సమయంలో ఏ ఒక్కరూ రూపాయి కూడా చెల్లించరాదని ఆయన పేర్కొన్నారు. అలా వసూలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈవో రామలింగారెడ్డి తెలిపారు. ఎవరైనా ప్రముఖపుణ్యక్షేత్రాల పేరుతో చందాలు వసూలు చేసినట్లు తెలిస్తే తమ దృష్టికి తేవాలన్నారు.



# రెజ్లింగ్‌లో ఆళ్లగడ్డకు సిల్వర్ బ్రాంచ్ మెడల్స్

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**

చిత్తూరులో 6 వ తేదీ నుండి 8 తేదీ వరకు జరిగిన రెజ్లింగ్ రాష్ట్రస్థాయి పోటీలలో అండర్ 17 విభాగంలో ఆళ్లగడ్డ ఆర్.ఆర్ అకాడమీకి క్రీడాకారులు ఎం వివేకానంద సిల్వర్ మెడల్ లహరి నాయుడుబ్రాంజ్ మెడల్ జిల్లా పరిషత్ చాపిరేవుల సాధించారు ఈ క్రీడాకారులను బత్తుల రవికుమార్ నంద్యాల జిల్లా పి.డి, పి ఈ టి అసోసియేషన్ సెక్రటరీ నాగశేషులు నంద్యాల జిల్లా పిడి పి ఈ టి అసోసియేషన్ జాయినింగ్ సెక్రటరీ ఆర్ ఆర్ అకాడమీ కోచ్ డిపి సుబ్బారాయుడు క్రీడాకారులను ప్రోత్సహిస్తూ బహుమతి ప్రధానం చేసి ఇంకా మంచి శిక్షణతో ఉన్నత స్థాయిలో రాణించాలని వారు తెలిపారు

# 38 సంవత్సరాల అనంతరం కలుసుకున్న చాగలమర్రి జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



నంద్యాల జిల్లా చాగలమర్రిలో అపురూప దృశ్యం ఆవిష్కృతమైంది. 38 ఏళ్ల క్రితం వీడ్కోలు పలికిన నేస్తాలు.. మళ్ళీ ఒక్కటయ్యారు. స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల 1986–87 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. సుదీర్ఘ కాలం తర్వాత కలుసుకోవడంతో మిత్రుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. చిన్ననాటి ముచ్చట్లు, తరగతి గది జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఉద్వేగానికి లోనయ్యారు. తమ ఎదుగుదలకు కారణమైన గురువులను మర్చిపోలేదు. వారికి పాదాభివందనాలు చేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జీవయ్యతో పాటు విశ్రాంత ఉపాధ్యాయులు కైప మధుసూదన్ శర్మ, శివారెడ్డి, కృష్ణయ్య, కర్నాటి వెంకటరెడ్డి, డ్రాయింగ్ టీచర్ నరసింహులు పాల్గొన్నారు. గురువుల ఆశీస్సులు తీసుకున్న విద్యార్థులు, పాఠశాల రుణం తీర్చుకుంటామని తెలిపారు. ఈ వేడుకలో పూర్వ విద్యార్థులు కరిముల్లా, మధు, కిరణ్ కుమార్, జిఎం భాష, చెలువయ్య, సత్యబాబు తదితరులు పాల్గొని.. నాటి మధుర స్మృతులను గుర్తుచేసుకున్నారు.

# సానుకూలంగా స్పందించి దివ్యాంగుల సమస్యలు

**ఆళ్లగడ్డ ఉదయం ప్రతినిధి**



తాలూకా శిరివల్ల మండలం స్టేషన్ కు కొత్తగా వచ్చినా సి ఐ సార్ డి రాముడు గారిని మరియు సబ్ ఇన్స్పెక్టర్ మధుసూదన్ గారిని దివ్యాంగుల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి కలవడం జరిగింది వీటిలో భాగంగా 2016 చట్టంలో సెక్షన్ 92 91 అమలు చేయుటకు కృషి చేయాలని సిఐ మరియు ఎస్ఐ గారిని కోరడం జరిగింది . సానుకూల ంగా స్పందించి దివ్యాంగుల సమస్యలు ఏమైనా ఉన్నా మా దృష్టికి తీసుకురావచ్చు అని హామీ ఇవ్వడం జరిగింది దివ్యాంగుల నాయకులు దివ్యాంగుల రాష్ట్ర అధ్యక్షులు ఎన్ సుధాకర్ గారు మరియు వికలాంగుల ఆదరణ సేవా సమితి వ్యవస్థాపకులు జజ్జారి మరియదాసు గారు మాట్లాడుతూ సిఐ,ఎస్ఐ గారు ఇవాళ సమస్యల పైన స్పందించి సిఐ గారు పై నుండి కిందికి దిగి వచ్చి మా పట్ల ఎంతో మక్కువ చుట్టూ ఆదరించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిరివల్ల మండల అధ్యక్షులు భాష రుద్రవరం మండల అధ్యక్షులు అబ్దుల్ రహిమాన్ బాల ఎల్లప్ప కొత్తూరు సత్తార్ ప్రజాసంఘాల నాయకులు రమణ పాల్గొనడం జరిగింది

# విద్యార్థులకు ఉచిత కంటి అద్దాల పంపిణి......

**ఉదయం న్యూస్ చాగలమర్రి**






నంద్యాల జిల్లా అందుత్వ నివారణ సంస్థ వారి ఆధ్వర్యంలో చాగలమర్రి పట్టణంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు దృష్టిలోపం ఉన్నవారిని గుర్తించి వారికి తగిన సూచనలిస్తూ దృష్టిలోపం ఉన్నవారికి కంటి అద్దలు ఉచితంగా నివారణ సంస్థ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జీవయ్య , నాలుగవ ఎంపిటిసి ఇంచార్జి జెట్టి నాగరాజు , టీడీపీ యువ నాయకుడు జెట్టి కుమార్ , జెట్టి సాయి , బసవరాజు ,డాక్టర్ రమేష్ , కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ దండు సురేంద్ర , ఎఎన్ఎం సి. హెచ్. గ్యార్లెట్ , ఆశ వర్కర్ పుష్పలత , తదితరులు పాల్గొన్నారు.

# 31వ వార్డు బసవన్నగడ్డ యువత సందేశం .

**ఉదయం న్యూస్ వనపర్తి.**



మేము బసవన్నగడ్డ 31వ వార్డు యువతఅభివృద్ధిని కోరుకునే యువత,భవిష్యత్తును మార్చాలని ఆశించే యువత.గతంలో మాటలే విన్నాం...ఇప్పుడు పనులు చేసే నాయకుడు కావాలి.వార్డు సమస్యలను దగ్గరగా తెలుసుకునియువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూమౌలిక సదుపాయాలు మెరుగుపరుస్త నిజమైన అభివృద్ధి చేయగల నాయకుడుBRS పార్టీ అభ్యర్థి షేక్ జహంగీర్ అని మేము నమ్ముతున్నాం.భారత రాష్ట్ర సమితి (BRS)తెలంగాణ అభివృద్ధికి పునాది వేసిన పార్టీ.
అదే అభివృద్ధినిమన బసవన్నగడ్డకు తీసుకురాగల శక్తి కూడా దీ=ాకే ఉంది. కారు గుర్తుకు ఓటు వేయండి BRS పార్టీకి ఓటు వేయండి షేక్ జహంగీర్ ని ఘన విజయం దిశగా నడిపించండి
మా ఓటు -- అభివృద్ధికిమా మద్దతు -- షేక్ జహంగీర్ కిఇట్లు,31వ వార్డు -- బసవన్నగడ్డ యువతశివ, గంగాధర్, బాలు, నవీన్.

# 23వ వార్డు బిజెపి పార్టీ అభ్యర్థి తెలుగు ఆంజనేయులు గెలిపించండి.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



వనపర్తి జిల్లా వనపర్తి పట్టణంలోని 23వ వార్డులో ప్రజలకు ఏ సమస్య వచ్చినా నిరంతరం వాళ్లకి అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని ప్రతి ఒక్కరు గత పది సంవత్సరాలుగా నేను చేసిన సేవా కార్యక్రమాలకు గుర్తుంచుకొని తనను గెలిపిస్తే ఇంకా వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తారని డ్రైనేజీలు రోడ్లు మంచినీటి వసతున్ని కల్పిస్తానని ఇంటింటికి తిరుగుతూ వాటిలోని ప్రతి సభ్యులకి బిజెపి పార్టీ గుర్తు కమలం గుర్తుకే ఓటు వేయాలని 23వ వార్డు ప్రజలను కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో వాకిటి సుదర్శన్ వార్డు ఇంచార్జ్,బిజెపి సీనియర్ నాయకులు మల్లెల శ్రీనివాసులు ,సీనియర్ నాయకులు సంద వెంకటేష్, ఉందే కోటి వెంకటేష్, ఈశ్వర్ గౌడ్, నాగరాజు ,చంద్రశేఖర్, నాగన్న, మహిళలు చంద్రమ్మ, కృష్ణవేణి, నాగమణి, కౌసల్య, కవిత, సుమిత్రమ్మ మాజీ కౌన్సిలర్, నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

# ఈ నెల 11 జరుగనున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించిన

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**




సాధారణ మున్సిపల్ ఎన్నికలు 2026 నిర్వహణలో భాగంగా సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు ఆయేషా మస్రత్ ఖానం సమక్షంలో జిల్లాలో ఎన్నికలు జరగనున్న చేర్యాల, హుస్నాబాద్, దుబ్బాక, గజ్వేల్– ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీల ఎన్నికల పోలింగ్ ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ మరియు అదర్ పోలింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ పద్ధతిలో ఆన్లైన్ లో కేటాయించారు.

ఉదయం న్యూస్
ఎడిటర్: సి. శేఖర్ యం

# ప్రాథమిక అభ్యాస అధ్యయనం ఎఫ్ఎల్ ఎస్ మోడల్ పరీక్షలు నిర్వహించాలి:

కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్



ప్రాథమిక పాఠశాల విద్యార్థుల చదువును అంచనా వేసే అధ్యయనం ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ లో భాగంగా విద్యార్థులకు మాక్ పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, గోపాలపూర్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. 3వ తరగతి విద్యార్థులతో గణితం, ఆంగ్ల పాఠాలు చదివించారు. ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ కి సంబంధించిన మోడల్ టెస్ట్ పేపర్లలోని పలు ప్రశ్నలను అడుగుతూ విద్యార్థుల నుండి సమాధానాలు రాబట్టారు. ప్రతి విద్యార్థితో పాఠాన్ని చదివిస్తూ స్పష్టంగా అర్థవంతంగా చదివేందుకు మెళకువలు నేర్పారు. ప్రతి విద్యార్థి నోట్ బుక్ లో రైటింగ్ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీలో భాగంగా జిల్లాలోని ఏ పాఠశాలలోనైనా విద్యార్థులకు ర్యాండడమైజేషన్ విధానంలో పరీక్షలు జరుగుతాయని, అందువల్ల ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధతో ఎఫ్.ఎల్.ఎస్ కి సిద్ధం చేయాలని అన్నారు. విద్యార్థులకు తరచూ మాక్ టెస్టులు నిర్వహించాలని ఆదేశించారు. మండల విద్యాధికారులు ఎప్పటికప్పుడు ఈ అంశంపై సమీక్ష నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. బుధవారం బోధన కార్యక్రమానికి ప్రాధాన్యత ఇస్తూ కఠినమైన పాఠాల పట్ల దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యా సంవత్సరం కొద్దికాలమే ఉన్నందున ప్రతి విద్యార్థి పై శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, మండల విద్యాధికారి వాసవి పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పేరును మార్పు చేయడం సిగ్గుచేటు...ఎమ్మిగనూరు కాంగ్రెస్

ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి



ఎమ్మిగనూరు మండలం ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర కాంగ్రెస్ పార్టీ మహాత్మ గాంధి జాతీయ గ్రామీణ ఉపాది పదకంపేరు మార్చటం మరియు చట్టాలు మార్పు చేయ కూడదని నిరసన తెలియజేశారు , తదుపరి ఎమ్మిగనూరు మండలం డిప్యూటీ ఎమ్మార్వో వీరేంద్ర గౌడ్ గారికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఖాసిం వలి గారు ఆధ్వర్యంలో డిటి వీరేంద్ర గౌడ్ గారికి మెమొరాండం సమర్పించారు. నియోజకవర్గ కాంగ్రెస్ కోఆర్డినేటర్ ఖాసిం వలి మాట్లాడుతూ మహాత్మగాంది జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం పేదలకు ఎంతో ఆసరాగా వుంటుంది. ఎన్నో కుటుంబాలకు మేలు చేసింది. అట్లాంటి పథకాన్ని ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ఖునీ చేస్తుంది. పథకాన్ని నిలిపి వేయాలని కుట్రలు చేస్తుంది. కొత్త చట్టలతో ఉపాధిని చంపేయాలని చూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వము దగ్గర ఉద్యోగుల జీతంలు ఇవ్వటానికి నెల నెల అప్పులు చేస్తు వున్నారు, మరి యేవిదముగా 40% భరించగలదు, ఎం ఎన్ ఆర్ ఈ జి ఏ ఎస్ లో పనులు నిర్ణయించే అధికారం గ్రామసభలదే . గ్రామాలకు ఏమి కావాలనేది గ్రామసభల నిర్ణయం తీసుకొనేవారు. కాని ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం తెచ్చిన జిగ్రామ్ జి చట్టంలో పనులు ఢిల్లీ లో నిర్ణయిస్తారట. చట్టంతో పని హక్కును తొలగించినారు. ప్రభుతాలు నిర్ణయించే గ్రామాల్లో మాత్రమే ఇక పనులు కల్పిస్తారట. గ్రామ్ జి చట్టం ఆంద్ర ప్రదేశ్ రాష్ట్రానికి పెను భారం అవుతుంది. 'ఉపాధి' పథకానికి కేంద్రం తూట్లు పొడుస్తోంది. చంద్రబాబు, పవన్ కల్యాణ్, జగన్మోహన్ రెడ్డి మాత్రం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి భజన చేస్తున్నారు. రాష్ట్రంపై భారం వేసేలా వీబీజీ రామ్‌జీ పథకానికి చంద్రబాబు, జగన్ ఎందుకు మద్దతు ఇచ్చారో ప్రజలకు సమాధానం చెప్పాలి. 2006 వ సంవత్సరం లో పదకం ప్రవేశ పెట్టినపుడు ప్రస్తుత 100 రోజుల పనిని 150 రోజులకు పెంచుతాము అని ఆ నాడే కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినది, ఇపుడు ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం 125 రోజులు పని కల్పిస్తాము అని ఇల్లలకి గోడలకి స్టికర్లు అంటించడం హస్య స్పదముగా వుంది మన కర్నూల్ జిల్లా నుండి వలసలు పెరిగి పోతాయి . నిరుద్యోగుల సమస్య, ఆకలి బాదలు పెరుగును, మహాత్మగాంధి గ్రామీణ జాతీయ ఉపాది హామి పథకం పేరు మార్చటం మరియు చట్టంలో మార్పులు తీసుకురావటమును కాంగ్రెస్ పార్టీ తీవ్రముగా ఖండిస్తుంది. మహాత్మగాంధీ గారి పేరును తొలగించుట మరియు చట్టంలో మార్పులు చేయకుండా మీరు ప్రభుత్వనికి మరియు అధికారులుకు సూచనలు ఇవ్వ వలిసినదిగా ఎమ్మార్వో గారికి ఎమ్మిగనూరు తాలూకా కాంగ్రెస్ కమిటీ కోరుచున్నది. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు షబ్బీర్ , ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు వీరేష్ యాదవ్, నందవరం మండల కాంగ్రెస్ అధ్యక్షులు నర్సప్ప , గోనెగండ్ల మండల అధ్యక్షులు ఖాసీం, గణేష్ రఫిక్ ,ముస్తఫా, న్యాయవాది ఇర్షాద్, అబ్దుల్ రెహ్మాన్ , తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# వనపర్తి పట్టణంలోని 33 వార్డులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి మేఘారెడ్డి పదివేల మందితో భారీ ర్యాలీ.

ఉదయం న్యూస్ వనపర్తి.



మున్సిపల్ ఎన్నికల చివరి రోజు ప్రచారంలో భాగంగా సోమవారం రోజున కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన భారీ ర్యాలీకి విశేష స్పందన లభించింది. వనపర్తి పట్టణంలోని 33 వార్డుల నుంచి జనాలు అశేషంగా అశేషంగా తరలివచ్చారు. పాలిటెక్నిక్ ముందు ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో దాదాపు 10 వేల మందికి పైగా ప్రజలు హాజరై కార్నర్ సమావేశాన్ని విజయవంతం చేశారు.

# ఈ నెల 12 నా బండే గురువు స్వాముల120 వ జాతర మహోత్సవం

వివిధ ప్రాంతాల నుండి తరలి వస్తున్న వేలాది మంది భక్తులులి

నందవరం (ఉదయం న్యూస్)



మండలం పూలచింత గ్రామం లో వెలసిన బండే గురువు స్వామి 120 వ జాతర మహోత్సవం ఫిబ్రవరి 12 నా మఠం పీఠాధిపతులు బండే గురువు స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ మహోత్సవం కు ఆంధ్ర,కర్ణాటక,తెలంగాణ ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు హాజరౌతారు .పీఠాధిపతులు బండే గురువు మాట్లాడుతూ ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు కుంకుమార్చన,ఆకు పూజ,రుద్రాభిషేకం వంటి పూజలు నిర్వహిస్తామని అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని రెండు గంటల నుండి పల్లకి, నందికోళ్లు మేళతాలతో స్వామి వారికి పూజలు నిర్వస్తామని నాలుగు గంటలకు రథోస్తవం,10 గంటలకు ఆఖండ భజన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ జాతర మహోత్సవం కు భక్తులు,ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

# మహాశివరాత్రి సందర్భంగా బోడబండ పుణ్యక్షేత్రం నందు ఉచిత అన్నదాన కార్యక్రమం

అన్నదాన కార్యక్రమం నిర్వాహకులు పసుల శ్రీరాములు,ఈశ్వరమ్మ దంపతులు.

తుగ్గలి:ఉదయం న్యూస్:



తుగ్గలి మండల పరిధిలోని ఉప్పర్ల పల్లె గ్రామపంచాయతీ పరిధిలోని గల బోడబండ పుణ్యక్షేత్రం నందు 16వ తేదీన మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బోడబండ పుణ్యక్షేత్రానికి విచ్చేసిన భక్తాదుల కొరకు ఉచితంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు మదనంతపురం గ్రామానికి చెందిన పసుల శ్రీరాములు, పసుల ఈశ్వరమ్మ దంపతులు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా పకీరప్ప గురు స్వాములు,ఎల్లప్ప గురు స్వాములు, ఆంజనేయుల తాత దర్శనానికి విచ్చేసిన భక్తుల కొరకు ప్రతి ఏటా పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని,ఈ శివరాత్రి రోజున కూడా పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు.కావున భక్తాదులందరూ బోడబండ పుణ్యక్షేత్రం నందు గురుస్వాముల దర్శనానంతరం అన్నదాన కార్యక్రమం నందు భోజనాన్ని స్వీకరించి దేవుని కృపకు పాత్రులు కావాలని మదనంతపురం శ్రీరాముల దంపతులు తెలియజేశారు.

# జ్యోతిర్ముడి సమర్పణకు శివ స్వాము లు



ఓం నమశ్శివాయ అనే పంచాక్షరి మంత్రాన్ని వరిస్తేనే ఎంతో పుణ్యప్రదం అలాంటిది నీయమ్మ నిష్ఠలతో ఆయన దీక్షను చేపడితే ముక్తి మోక్షఫలం లభించి జన్మం తరిస్తోందని భక్తుల విశ్వాసం నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం బ్రాహ్మణ కొట్కూరు గ్రామంలో శివ స్వాములు భక్తిశ్రద్ధలతో శివ దీక్షను ఆచరిస్తున్నారు శివ స్వాములు ఆచరించే మండల దీక్ష మానవ జీవన చక్రంపై ఆధారపడి ఉండేలా 48 రోజులుగా తొలిత ప్రారంభించారు అంటే జీవన చక్రంలోని తొమ్మిది గ్రహాలు 12 రాశులు 37 నక్షత్రాలు కలిపి మొత్తం 48 రోజులుగా పరిగణలోనికి తీసుకొని మండల దీక్షను పూర్తి చేసేవారు అయితే కార్యక్రమంలో మండల దీక్ష 41 రోజులు అర్ధమండలం దీక్ష 21 తో పాటు 11 రోజులతో కూడిన శివ దీక్షను శివ భక్తులు ఆచరిస్తున్నారు కొందరు కార్తీకమాసం నుంచి దీక్షను ఆరంభించి 108 రోజులపాటు మహా మండలం దీక్షతో పరమశివుని ఆరాధిస్తారు గ్రామంలో శ్రీ భోగేశ్వర స్వామి ఆలయం నందు వేద పండితులు జంధ్యాల సురేష్ శర్మ శివ భక్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని సకాలంలో తగినన్ని వర్షాలు కురిసి పాడిపంటలతో తులతూగాలని దేశ ప్రజలందరూ ఆయురారోగ్య ఐశ్వర్యాలతో ఉండాలని కాంక్షిస్తూ పేద పండితులు మహా సంకల్పాన్ని పఠించారు అనంతరం శివమాల దారుల మండల దీక్షలు పూర్తి చేసుకున్న శివ స్వాములకు ఇరుముడి సిద్ధం చేశారు అనంతరం శివ స్వాములు ఇరుముడితో దేవాలయము చుట్టూ ప్రదక్షిణలు చేసి వేద పండితులు జంధ్యాల సురేష్ శర్మ వారి ఆశీస్సులు అందుకొని మాలాదారుల జ్యోతిర్ముడి సమర్పణకు శ్రీశైలం కు శివ భక్తులు బయలుదేరారు ఈ కార్యక్రమంలో శివ భక్తుల కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు మరియు గురు స్వాములు మాదిరెడ్డి గోపాల్ రెడ్డి గౌరు రామిరెడ్డి బిజ్జుల శ్రీకాంత్ రెడ్డి అనకలి రాంబాబు తదితరులు పాల్గొన్నారు శివ స్వాముల ఓం నమశ్శివాయ నినాదాలతో హోరెత్తించారు

# అధికార పార్టీకి ఓటేసి వనపర్తిని అభివృద్ధి,పరుచుకుందాం.ఎమ్మెల్యే



# సతీమణి తూడిశారదామేఘారెడ్డి.

ఉదయం న్యూస్ వనపర్తి.

మున్సిపల్ ఎన్నికల సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సతీమణి తూడి శారదామేఘారెడ్డి వనపర్తి పట్టణంలోని 33 వార్డులో ఇంటింటి ప్రచారం చేపట్టారు. 33 వ వార్డు అభ్యర్థి అయిన గాచీ మాధవిరమేష్ ని గెలిపించాలని కోరుతూ తూడి శారద మేఘారెడ్డి ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి తూడి శారదామేఘారెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వంలో వనపర్తి పట్టణంలోని ప్రతి వార్డులో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ, మహిళలను గౌరవించుకునే విధంగా ఇందిరమ్మ చీరలు పంపిణీ లాంటి అనేక సంక్షేమ పథకాలను చేపట్టి నిరుపేదలకు తోడుగా కాంగ్రెస్ పార్టీ మరియు ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి గారు ఎల్లవేళలా తోడు ఉంటారు. 33 వార్డులో నిత్యం ప్రజల మధ్యలోనే ఉంటూ ప్రజా సమస్యలను ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి ద్వారా పరిష్కరిస్తున్న గాచీ మాధవిరమేష్ ను హస్తం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే సతీమణి తూడి శారదా మేఘారెడ్డి పేర్కొన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో వార్డ్ కాంగ్రెస్ కౌన్సిలర్ గాచీ మాధవిరమేష్, ప్రజా వైద్యులు పగిడాల శ్రీనివాసులు పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, పెద్దలు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు నష్టం

ఆత్మకూరు ఉదయం న్యూస్ కొత్తపల్లి :




ఉపాధి కూలీలకు నష్టం చేసే రాంజీ చట్టాన్ని రద్దుచేసి పాత చట్టాన్ని కొనసాగించాలి సిపిఐ ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఏపీ మహిళా సమైక్య ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ఈరోజు కొత్తపల్లె మండలంలో నీ ఏపీవో కార్యాలయం దగ్గర ఏపీఓ మేడంకి సిపిఐ మండల కార్యదర్శి కేతం వెంకట శివుడు వినతిపత్రం అందించారు. అతను మాట్లాడుతూ దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ తెచ్చినటువంటి విబిజి రాంజీ చట్టాన్ని రద్దుచేసి పాత పద్ధతిలోనే ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని వారు కోరారు అలాగే ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనులు కల్పించి వలసలు ఆపాలి ఉపాధి హామీ వ్యవసాయంతో పాటు ఇతర రంగాలకు అనుసంధానం చేయకూడదు కుటుంబ జాబు కార్డునిమిత్తం లేకుండా ప్రతి కూలికివిడిగా జాబ్ కార్డు ఇవ్వాలి పని అడిగిన వారికి సంవత్సరంలో 200 రోజులు పని దినాలు కల్పించాలి ప్రతి కూలికి రోజుకు 700 రూపాయలు ఇవ్వాలి సమ్మర్అలవెన్స్ పునరుద్ధన చేయాలి ప్రతి గ్రూపుకు పని కల్పించాలి పని కల్పించకపోతే ఉపాధి మృతిగా సంవత్సరంలో ప్రతికూలికి 12,000 అందించాలి ఉపాధి హామీలో యంత్రాలను కాంట్రాక్టర్లను నిషేధించాలి నూరు రోజులు పని పూర్తి చేసుకున్న ఉపాధి కూలికి పనిముట్లు ఇవ్వాలి పని ప్రదేశాలలో మెడికల్ కిట్లు అందజేయాలి ఎండాకాలంలో మజ్జిగ సరఫరా చేయాలి పోస్ట్ ఆఫీస్ ద్వారా వారంలో బిల్లులు చెల్లించాలి పెండింగ్లో ఉన్న పాత బకాయిలు తక్షణమే చెల్లించాలి మెట్ల వ్యవస్థ తీసుకొచ్చి వారికి గుర్తింపు కార్డులు అందజేసి రోజుకు ఐదు రూపాయలు పారితోషికం ఇవ్వాలి చేసిన పనికి పేస్లిప్పులు ఇవ్వాలి ప్రదేశంలో ప్రమాదంలో మరణిస్తే 10 లక్షలు ఎక్స్ గ్రేసియా ఇవ్వాలి ఉపాధి హామీలో పనిచేసే క్షేత్ర సాయి సిబ్బందిపై రాజకీయ వేధింపులు ఆపాలి ఉపాధి కూలీ వడదెబ్బ పాలైతే మెరుగైన ఆరోగ్య సేవలో అందించి కోరుకునే వరకు ఉపాధి వేతనాలు అందించాలి మండల స్థాయిలో వ్యవసాయ కార్మిక సంఘాలు ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలి ఈ కార్యక్రమంల వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి తలారి భీమ లింగం ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి తత్తరి మోక్షేశ్వరుడు మహిళా సమైక్య నాగరత్నమ్మ మరియు యూనియన్ సభ్యులు బాలకృష్ణ లింగమయ్య అధిక సంఖ్యలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలలో చదివి ప్రభుత్వ కొలువుకు ఎంపిక

గ్రూప్--2 ఉద్యోగం సాధించిన సుధీర్ ను సన్మానించిన నాయకులు.

తుగ్గలి:ఉదయం న్యూస్:





తుగ్గలి మండల పరిధిలోని గల గుత్తి ఎర్రగుడి గ్రామానికి సాధారణ రైతు కొండారెడ్డి లక్ష్మీదేవి దంపతుల కుమారుడు సుధీర్ కుమార్ ఇటీవల ఏపీపీఎస్సీ విడుదల చేసిన గ్రూప్-2 ఫలితాలలో విజయవాడ సచివాలయం నందు అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ గా ఉద్యోగం సంపాదించడంతో గుత్తి ఎర్రగుడి గ్రామానికి చెందిన వైఎస్సార్సీపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్,వైసిపి రాష్ట్ర నాయకులు శ్రీరంగడు,వైఎస్ఆర్సీపి నాయకులు దేవేందర్ రెడ్డి లు శాలువాను కప్పి పూలమాల వేసి సోమవారం రోజున ఎర్రగుడి గ్రామం నందు ఘనంగా సన్మానించారు. మారుమూల ప్రాంతంలోని రైతు కుటుంబానికి చెందిన సుధీర్ చిప్పగిరి మండలం దౌల్తాపురం పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ,గ్రూప్ 2 ఉద్యోగం సాధించడం చాలా సంతోషకరమని వారు సుధీర్ కుమార్ ను అభినందించారు. అదేవిధంగా గ్రామ టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ వెంకటస్వామి, మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్, రామాంజనేయులు,ఎన్జీవో ప్రతినిధి సురేష్ లు ఘనంగా సన్మానించి సుధీర్ కుమార్ ను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలలో చదివి అంచలంచెలుగా ఎదిగి ప్రభుత్వ కొలువు సంపాదించిన సుధీర్ కుమార్ ను నేటి యువత ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థానాలను చేరుకోవాలని టిడిపి నాయకులు తెలియజేశారు. గ్రూప్--2 ఉద్యోగం సాధించిన సుధీర్ కుమార్ ను గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు అభినందించారు.

# ఆత్మకూరులో తొలిసారి పాలిసెట్ పరీక్షా కేంద్రాలు -- విద్యార్థులకు సువర్ణావకాశం

ఆత్మకూరు ఉదయం న్యూస్



ఆత్మకూరు పట్టణంలో తొలిసారిగా ఏపీ పాలిసెట్--2026 పరీక్ష కోసం మూడు ఎగ్జామ్ సెంటర్లను అధికారులు ఎంపిక చేశారు. ఏప్రిల్ 25న నిర్వహించనున్న ఈ పరీక్షకు ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, థెరిసా కాలేజ్ కేంద్రాలుగా ఖరారు అయ్యాయి. నంద్యాల నుండి వచ్చిన అధికారులు ఈ కేంద్రాలను పరిశీలించి అన్ని సౌకర్యాలు సక్రమంగా ఉన్నాయని నిర్ధారించారు. గతంలో విద్యార్థులు పాలిసెట్ పరీక్ష రాయడానికి నంద్యాల లేదా కర్నూలుకు వెళ్లాల్సి వచ్చేది. అయితే ఈసారి ప్రభుత్వం ప్రత్యేక నిర్ణయం తీసుకొని ఆత్మకూరులోనే పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం విద్యార్థులకు ఎంతో ఊరటనిచ్చే అంశంగా మారింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, స్థానిక విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. పరిశీలన కార్యక్రమంలోడా. జి. సురేష్ బాబు -- హెడ్ ఆఫ్ జనరల్ సెక్షన్,బి.వి. రమణ ప్రసాద్ -- హెడ్ ఆఫ్ సివిల్ ఇంజినీరింగ్,కె. ఉమా మహేశ్వరప్ప -- లెక్చరర్ ఇన్ మెకానికల్ ఇంజినీరింగ్,ఎం. నవీన్ బాబు -- లెక్చరర్ ఇన్ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, థెరిసా కళాశాల డైరెక్టర్ సాయి ప్రణీత్ పాల్గొన్నారు పాల్గొన్నారు.

# బర్డ్ ఫ్లూ పై ఆందోళన వద్దు.!

రాయచోటి, ఫిబ్రవరి09: (ఉదయం ప్రతినిధి)

బర్డ్ ఫ్లూ పై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ స్పష్టం చేశారు. సోమవారం అన్నమయ్య జిల్లాలోని పుంగనూరు ,మదనపల్లె జిల్లాలోని బర్డ్ ఫ్లూ సోకిన పలు కోళ్ల ఫారాలను పశుసంవర్ధక శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు .కోళ్ల ఫారం యజమానులతో జిల్లా కలెక్టర్ వారి కష్టాలను బర్డ్ ఫ్లూ పై తీసుకుంటున్న చర్యలను ఈ బర్డ్ ఫ్లూ భవిష్యత్తులో రాకుండా పూర్తిస్థాయిలో నివారించేందుకు ఎలాంటి చర్యలు చేపట్టాలో విపులంగా చర్చించారు .అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూబర్డ్ ఫ్లూ వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లిస్తా మనీ హామీ ఇచ్చారు.అంతేకాకుండా మదనపల్లెలోబర్డ్ ఫ్లూ పై కంట్రోల్ రూమ్ ఏర్పాటు. చేశామని చెప్పారు.కోళ్ల నుండి మనుషులకు బర్డ్ ఫ్లూ సోకే అవకాశాలు దాదాపు శూన్య మనీ వివరించారు

100 డిగ్రీలకు పైగా వేడి చేసిన మాంసంలో బర్డ్ ఫ్లూ వైరస్ ఉండదనితెలిపారు.అన్నమయ్య జిల్లాలోని పుంగనూరు నియోజకవర్గంలోని సదుం మండలంలోని రెండు కోళ్ల ఫారాలలో గుర్తించిన బర్డ్ ఫ్లూ పై ప్రజలు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, బర్డ్ ఫ్లూ వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లిస్తామని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సదుం మండలంలోని పుత్తవారిపల్లె, అమ్మగారి పల్లె గ్రామాలలోని రెండు కోళ్ల ఫారాలలో కోళ్లకు బర్డ్ ఫ్లూ సోకిన నేపథ్యంలో కోళ్లను ఖననం చేయడానికి జిల్లా కలెక్టర్ పశుసంవర్ధక శాఖకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.సదుం




మండలంలో గుర్తించిన బర్డ్ ఫ్లూ పై చర్యలు తీసుకునేందుకు పశుసంవర్ధక శాఖకు తగిన ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. పోలీస్, రెవెన్యూ, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్యశాఖ తదితర శాఖల సమన్వయంతో.సదుం మండలం నుండి ఇతర ప్రాంతాలకు కోళ్ల సరఫరా జరగకుండా చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. ప్రజలు ఎవరు బర్డ్ ఫ్లూ పై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు. బర్డ్ ఫ్లూ వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. సదుం మండలం మినహా మిగతా ఏ మండలాలలో అసాధారణ కోళ్ళ మరణాలు సంభవించలేదని పేర్కొన్నారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి కార్యాలయానికి ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ అధికారి గుణశేఖర్ మాట్లాడుతూ.అన్నమయ్య జిల్లా సదుం మండలం పుత్తవారిపల్లె, అమ్మగారి పల్లె, కంభం వారి పల్లె, గ్రామాలకు చెందిన ముగ్గురు రైతుల కోళ్ల ఫారాలలో అనూహ్యమైన సంఖ్యలో కోళ్ల మరణాలు సంభవించగా అప్రమత్తమైన పశుసంవర్ధక శాఖ మొదటి రెండు కోళ్ల ఫారాల నుండి చనిపోయిన కోళ్ల శాంపుల్స్ ను మధ్యప్రదేశ్ భోపాల్ లోని హై సెక్యూరిటీ ల్యాబ్ కు పంపగా చనిపోయిన కోళ్లకు బర్డ్ ఫ్లూ సోకినట్లుగా నిర్ధారణ అయిందని పేర్కొన్నారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో... పుత్తవారిపల్లె మరియు అమ్మగారి పల్లె గ్రామాలలోని రెండు కోళ్ల ఫారాల లోని కోళ్లను స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ద్వారా బ్లీచింగ్ పౌడర్ సున్నం లను ఉపయోగించి కోళ్లను ఖననం చేసినట్లుగా పేర్కొన్నారు. కంభం వారి పల్లె గ్రామంలోని కోళ్ల ఫారానికి చెందిన కోళ్ల శాంపిల్స్ యొక్క నివేదిక భోపాల్ నుండి రావాల్సి ఉందని నివేదిక వచ్చిన వెంటనే దానిపై తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం, పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ మరియు అన్నమయ్య జిల్లా కలెక్టర్ అదేశాల మేరకు తగిన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. బర్డ్ ఫ్లూ పై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు ఆటోల ద్వారా టామ్ టామ్ వేయిస్తున్నామని పేర్కొన్నారు. కోళ్ల నుండి మనుషులకు బర్డ్ ఫ్లూ సోకే అవకాశాలు చాలా చాలా తక్కువ అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. నూరు డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతతో వేడి చేసిన చికెన్ ను తినడం వల్ల ఎటువంటి సమస్య ఉండదని ప్రజలు ఈ విషయంలో భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. అమ్మగారిపల్లె పుత్తవారిపల్లె గ్రామాలలో కంట్రోల్ రూమ్ను ఏర్పాటు చేశామని, ప్రజలు ఎవరైనా కోళ్లలో అసాధారణ మరణాలు సంభవించడం గమనిస్తే వెంటనే 7013914401, (అమ్మవారి పల్లి), 9398262752, (పుత్తవారిపల్లె) నెంబర్లకు ఫోన్ చేసి వివరాలు తెలపవచ్చని పేర్కొన్నారు.కోళ్ల ఫారం యజమానులతో చర్చిస్తున్న జిల్లా కలెక్టర్

# "కబళిస్తోన్న పేదరికం.?

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఎన్నో దేశాలతో పాటు భారత్‌ను పట్టి పీడిస్తోన్న భూతం పేదరికం. 147కోట్ల దేశ జనాభాలో నేటికీ 28 శాతం మంది పేదరికంలోనే మగ్గుతున్నారని ఇటీవలి అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. భారత్ జిలుగు వెలుగుల గురించి మనం వినని రోజంటూ వుండదు. 'ఇండియా ఈజ్ నాట్ పూర్. ఇండియన్స్ ఆర్ పూర్' అనేవారట మాజీ రక్షణమంత్రి కృష్ణమీనన్. భారత్ పేద దేశం కాదని, భారతీయులే పేదవారని ఆయన అభిప్రాయం. పేదరికం ఎంతటి సామాజిక రుగ్మత అంటే-అది మనిషిని సహజ హక్కులను, జీవితానందాలను పరాయీకరించి, లోలోపలి నుంచి ధ్వంసం చేస్తుంటుంది. ఆ ఊబి నుంచి బయటపడే అవకాశం లేక ఆత్మహత్యే శరణ్యమన్న ధోరణిలోకి నెట్టివేస్తుంది. దేశంలో గతేడాది 1.7లక్షలకు పైగా ఆత్మహత్యలు నమోదయ్యాయి. వాటిలో 40శాతం పేదరికం, సంబంధిత కారణాలే ప్రధానమైనవి. 'పేదరికం అత్యంత హింసాత్మకమైనది, అది జీవితాలను నాశనం చేస్తుంది' అంటారు నెల్సన్ మండేలా. దీనికి తాజా ఉదాహరణే పార్వతీపురం మన్యం జిల్లాలో ఆత్మహత్యకు పాల్పడిన ఓ దళిత కుటుంబం. పేదరికం, ఆర్థిక ఇబ్బందులే దీనికి కారణం. ఓ నిరుపేద వృద్ధురాలు ఆస్పత్రిలో చనిపోతే..చెత్త తీసుకెళ్లే రిక్షాలో మృతదేహాన్ని తరలించిన హృదయ విదారక ఘటన కూడా ఇదే జిల్లాలో చోటు చేసుకుంది. ఆకలి, జీవన ఒత్తిళ్లు ఒక కుటుంబాన్ని ఎలా నిస్తేజంగా మార్చుతాయో, నిశ్శబ్దంగా వారి ప్రాణాలనే



ఎలా మింగేస్తున్నాయో..ఈ ఆత్మహత్యలు ధ్రువీకరిస్తున్నాయి.పాత ప్రపంచం మరణిస్తూ, కొత్త ప్రపంచం జనిస్తున్న ఈ సంధి కాలంలో రాక్షసులు రాజ్యమేలుతున్నారు. అని వందేళ్ల క్రితం అన్న ఆంటోనియో గ్రాంసీ మాటల ప్రాసంగికత నేటికీ వర్తిస్తుంది. దేశంలో పేదరికం గణనీయంగా తగ్గిందని ప్రపంచబ్యాంక్, వాస్తవిత మరో విధంగా వుంది. ప్రస్తుత కాలం భారతీయ మహా కుబేరులకు స్వర్ణయుగంగా మారింది అని 2026 అంతర్జాతీయ అసమానతల నివేదిక చెబుతోంది. అంతేకాదు..బ్రిటిష్ పాలన నాటికంటే ఆర్థిక అసమానతలు తీవ్రంగా పెరిగాయని కూడా ఈ నివేదిక వెల్లడించింది. దేశ సంపదలో సగానికి పైగా సంపద కేవలం 10శాతం మంది కుబేరుల దగ్గర పోగుబడిందని 'బ్లూమ్ వెంచర్స్' అనే పెట్టుబడుల సంస్థ నివేదించింది. మేడిపండు చూడు మేలిమై వుండు' అన్న చందంగా పేదలు మరింత పేదలు కావడానికి, మధ్య తరగతి వర్గం పేదరికంలోకి జారిపోవడానికి ప్రధానకారణం..వ్యవసాయ క్షీణత, నిరుద్యోగం, విద్య, వైద్యం అత్యంత ఖరీదైనవిగా మారడం అని నిపుణులు చెబుతున్నారు. ప్రపంచ ఆకలి సూచీ-2025లో భారత్ 102వ స్థానంలో నిలవడం ఆందోళన కలిగించే విషయం. ఈ గణాంకాలు దేశంలోని పేదరికానికి అద్దం పడుతున్నాయి. కొద్దిమందిగా వున్న కార్పొరేట్లకు లక్షల కోట్ల రాయితీలిస్తున్న సంక్షేమ పథకాలను కుదించడమో లేదా రద్దు చేయడమో చేస్తున్నారు. గ్రామీణ పేదలకు పని హక్కుగా వున్న గ్రామీణ ఉపాధి పథకాన్ని రద్దు చేయడంతో మరింత ఆకలి కేకలు పెరుగుతాయి.

అభివృద్ధి చెందుతున్న భారత్ వంటి దేశాల్లో ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం, సామాజిక సమస్యలు పేదరికానికి కారణమౌతున్నాయి. ఇవి ఒకదానితో ఒకటి ముడిపడి వుంటాయి. గత కొన్ని దశాబ్దాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదరిక నిర్మూలనకు అనేక ప్రణాళికలు రూపొందిస్తున్నా, వాటి ఫలాలు, ఫలితాలు పేదలకు

చేరడంలేదు. అట్టడుగు వర్గాలు, పేదలు పేదరికం ఊబిలో కూరుకుపోతునే వున్నారు. సంపన్నుల ఆదాయం రెట్టింపవుతూనే వుంది. ఫోర్బ్స్ ఇండియా లెక్క ప్రకారం దేశంలోని టాప్-25 బిలియనీర్ల సంపద సగటున దేశవ్యాప్తంగా వున్న పేదల సంపదకన్నా అనేక రెట్లు ఎక్కువ. సమాజం ఎంత సంపద సృష్టించిందన్నదే కాదు, ఆ సంపద అవకాశాలను ఎంత న్యాయంగా పంచిందన్నదే సమాజాన్ని అంచనా వేసే ప్రమాణం అంటారు ప్రముఖ ఆర్థికవేత్త అమర్త్యసేన్. ఇలాంటి సంక్షోభ సమయంలోనూ తీవ్ర పేదరిక రహిత రాష్ట్రంగా కేరళ నిలవడం విశేషంగా చెప్పాలి. కాలే కడుపుకు గరిటెడు గంజి, జారే సిగ్గుకు మూరెడు పాతా, ఎల్లర కందే చల్లని రోజులు, వెలిసే విధమును వెదకండీ, అంటాడు రాయప్రోలు. దేశంలో సృష్టించబడుతోన్న సంపద పేదలకు చెందాలి. అందుకు అవసరమైన మార్గాలను వెతకాలి.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు తెలిపారు.

## కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో 163 బిఎన్ ఎస్ఎస్ సెక్షన్ పాత 144 సెక్షన్ అమలు:

కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్



కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ నగరంలో మరియు జిల్లాలోని పలు మున్సిపాలిటీలలో ఈ నెల 11వ తేదీన జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్ మరియు మున్సిపల్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 163 బిఎన్ ఎస్ఎస్ సెక్షన్ గతంలో 144 సెక్షన్, విధిస్తూ కమిషనర్ ఆఫ్ పోలీస్ గౌస్ ఆలం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం పైన పేర్కొన్న ప్రాంతాల్లో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమిగూడటంపై నిషేధం విధించడమైనది .ప్రధానాంశాలు:అమలులో ఉండే ప్రాంతాలు: కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్, చొప్పదండి, హుజూరాబాద్ మరియు జమ్మికుంట మున్సిపాలిటీల పరిధిలో ఈ ఉత్తర్వులు వర్తిస్తాయి. ?నిషేధాజ్ఞల సమయం: ఫిబ్రవరి 10వ తేదీ ఉదయం 6:00 గంటల నుండి 12వ తేదీ ఉదయం 6:00 గంటల వరకు ఈ నిబంధనలు అమల్లో ఉంటాయి.అనుమతులు తప్పనిసరి: ఏదైనా చట్టబద్ధమైన సమావేశాలు లేదా కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తే, సంబంధిత అధికారుల నుండి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి.ఎన్నికల ప్రక్రియకు ఎలాంటి ఆటంకం కలగకుండా, శాంతిభద్రతలను కాపాడేందుకు ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరించాలని కమీషనర్ విజ్ఞప్తి చేశారు.ఈ ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.గమనిక: ప్రజా శాంతిని కాపాడటం మరియు స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణే ఈ ఉత్తర్వుల ముఖ్య ఉద్దేశ్యం అని సీపీ పేర్కొన్నారు.

## కరీంనగర్ డీసీసీ కార్యాలయం ఇందిరా భవన్ లో మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్




ఈ సమావేశంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, వెలిచాల రాజేందర్ రావు, లైబ్రరీ చైర్మన్ సత్తు మల్లేష్, మాజీ ఎమ్మెల్యేలు ఆరేపల్లి మోహన్, కోడూరి సత్యనారాయణ, పడాల రాహుల్, ఆర్టీఏ మెంబర్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్ , అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ఇతర ముఖ్య నేతలతో కలిసి మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు ఉమ్మడి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీ లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి.ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆశీర్వదించండి.కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ నుండి దివంగత నేత సత్యనారాయణ రావు దీనిని కార్పొరేషన్ గా చేశారు.. అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుంటున్నాం కరీంనగర్ లో ఏ అభివృద్ధి జరిగిన అది కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే జరిగింది.

ఇటీవల బిఆర్ఎస్ 10 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న మానేరు రివర్ ఫ్రంట్, కుంగిపోయిన తీగల వంతెన, స్మార్ట్ సిటీ మెయిన్ రోడ్డులకే పరిమితం అవడం..కేంద్ర నిధులు అయిన అవినీతి జరిగింది అని చెప్పిన చర్యలు తీసుకోవడం లో కేంద్ర మంత్రి విఫలమయ్యారు.అవినీతిమయం అయిందన్న మేయర్ నే పార్టీలో చేరుకున్నారుకార్పొరేటర్లు అవినీతి తో జైలుకు వెళ్లారు.ఈ నియోజకవర్గం శాసన సభ్యుడి మంత్రి గా ఉన్న ఒక్కరికి కూడా డబుల్ బెడ్ రూం ఇవ్వలేదు,కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు చొప్పున ఇస్తూ పేద ప్రజలకు గూడు కల్పించిందిచెప్పులు అరిగేలా తిరిగిన ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వలేదు,మేము అర్హత ఉన్న వారందరికీ రేషన్ కార్డులు ఇస్తున్నాం.

దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ లో మాత్రమే తినడానికి యోగ్యంగా ఉండే సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాంగతంలో నెల రాగానే కరెంట్ బిల్లులతో ఇబ్బందులు పడేవారు,ఇప్పుడు 80 శాతం మంది 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లబ్ధి పొందుతున్నారు.

## మార్చి 31 లోపు దేశంలో నక్సలిజం అంతం: అమిత్ షా

న్యూఢిల్లీ, ఉదయం న్యూస్



మార్చి 31 లోపు దేశంలో నక్సలిజం అంతం అమిత్ షాదేశంలో వచ్చే మార్చి 31లోపు నక్సలిజాన్ని పూర్తిగా అంతం చేస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. ఛత్తీస్‌ఘఢ్ రాజధాని రాయ్‌పూర్‌లో జరిగిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వామపక్ష తీవ్రవాదానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలు సత్ఫలితాలిస్తున్నాయని, మావోయిస్టుల నిధులను అడ్డుకోవడం, లొంగుబాటు చర్యలు, భద్రతా దళాల ఆపరేషన్స్, మౌలిక వసతుల కల్పన వంటి అంశాలు వారి ప్రభావాన్ని గణనీయంగా తగ్గించాయని తెలిపారు.



## నా గెలుపు పట్టణ అభివృద్ధికి కీలకం.పిలిస్తే పలుకుతా...

ఉదయం న్యూస్ వనపర్తి.

తెలిస్తే వస్తా.మరోసారి అవకాశం ఇవ్వండి.అభివృద్ధి చేసి చూపిస్తా.వాకిటి.శ్రీధర మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్. 30వ వార్డులో బి.ఆర్.ఎస్ అభ్యర్థి వాకిటి.శ్రీధర్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వాకిటి.శ్రీధర్ మాట్లాడుతూ గత 25సంవత్సరాలుగా సేవచేసే భాగ్యం కల్పించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.తన వ్యక్తిగత జీవితాన్ని కూడా వదిలిపెట్టి పట్టణ అభివృద్ధిలో ప్రజాసేవలో నిత్యం పనిచేస్తున్నామని కొత్త కాలనీ 30వార్డులో గెలిచి సమగ్ర అభివృద్ధికి పాటుపడినానని మరింత అభివృద్ధి చేయాల్సిన బాధ్యత నాపై ఉందని అందుకే మరోసారి వికాసం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

నిరంజన్ రెడ్డి ఆశీర్వాదంతో వార్డు అభివృద్ధితో పాటు పట్టణానికి సేవచేస్తానని కుట్రలు కుతంత్రాలు చేసే నాయకులకు చెంప చెల్లుమనిపించే విధంగా నా గెలుపు ఉండాలని అభ్యర్థించారు.

## 33 వార్డ్ బిజెపిఅభ్యర్థి బచ్చు సౌజన్య రామ్ వార్డులో ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది.

ఉదయం న్యూస్ వనపర్తి.



33 వార్డులో బచ్చు రాము మాట్లాడుతూ కాంగ్రెస్ టిఆర్ఎస్ శ్రీ శ్రీ కన్యకా పరమేశ్వరి గుడి ఆలయాన్ని రోడ్డు కటింగ్ భాగంలో కుల కొట్టడానికి పంపించిన నాయకులకు ఏ విధంగా ఓట్లు వేస్తారు మరి ఎమ్మెల్యే గెలిచిన తర్వాత వనపర్తి గౌరవాధ్యక్షులు పూరి బాలరాజు దగ్గరికి నలుగురు కౌన్సిలర్లను పంపించిన ఘనత కాంగ్రెస్ నాయకుడు కన్యకా పరమేశ్వరి గుడిని ఎప్పుడు తీస్తారు అని అడగడం జరిగింది కాంగ్రెస్ నాయకులకు ఏ విధంగా ఓట్లు వేస్తారు టిఆర్ఎస్ కు రెండు సార్లు అవకాశం చారు. 33 వార్డు ప్రజలు ఒక్క అవకాశం ఇవ్వండి అని కోరడం జరిగింది బిజెపి అభ్యర్థి సౌజన్యబచ్చు రాము గుడి కాపాడడానికి దీక్షలు చేయడం జరిగింది బచ్చు రాము

వనపర్తికి ఎన్నో సేవలు చేయడం జరిగింది మరిఆ విధంగా వారికి వార్డు ప్రజలు కమలం గుర్తుకు బిజెపి అభ్యర్థి సౌజన్య బచ్చురామ్ ఓట్లు వేసి గెలిపించాలని కోరడం జరిగింది కౌన్సిలర్ అభ్యర్థిగా గెలిచిన ప్రతిరోజు నిత్యం నిరంతరం ప్రతి ఇంటికి సేవా అందించడానికి బచ్చు రాము తెలపడం జరిగింది మరి ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సుమిత్రమ్మ కవిత సరోజ సత్తి నాగరాజు అనీలు అర్జున్ రాహుల్ సన్నీ చంటి కాశి శివ బాలువార్డు ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లా వనపర్తి పట్టణంలో మున్సిపల్ ఎన్నికల్లో 24 వ వార్డు అభ్యర్థి శిరీష రమేష్ గౌడ్ ను గెలిపించండి సామనాథ్ గౌడ్ మాజీ ఎమ్మెల్సీ.

ఉదయం న్యూస్ వనపర్తి.



వనపర్తి పట్టణంలోని 24 వ వార్డులో ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుస్తూ కారు గుర్తుకే ఓటు వేయాలని గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ పార్టీ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిందని కాంగ్రెస్ పార్టీ మోసపూరితమైన వాగ్దానాలు చేస్తూ ప్రజలను ఇబ్బంది పాలు చేసిందని 24 వార్డ్ అభ్యర్థి శిరీష రమేష్ గౌడ్ ఈ మున్సిపల్ ఎన్నికల్లో గెలిస్తే 24 వార్డు ఆదర్శ వార్డ్ తీర్చిదిద్దుతారని ప్రతి ఒక్కరిని పలకరిస్తూ వృద్ధులు వికలాంగులు వితంతువులు అందరి సంక్షేమ టిఆర్ఎస్ దేయమని ఓటర్లకు చెప్తూ జోరుగా ప్రచారం సాగిస్తూ ముందుకు వెళ్తున్నారు ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటయ్య గౌడ్ రమేష్ గౌడ్ సత్యనారాయణ గౌడ్ రాంబాబు రఘు రాఘవేందర్ కళ్యాణ్ సీనియర్ బి ఆర్ ఎస్ పార్టీ 24 వ వార్డు అధ్యక్షుడు తోట బాలరాజ్ వెంకటాచారి రాజశేఖర్ రెడ్డి దాదాపు 300 మంది మహిళలు పాల్గొన్నారు

# 18న ఖమ్మం జిల్లాలో సీఎం పర్యటన

ఖమ్మం:ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నెల18న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. సీఎం పర్యటనకు సంబంధించిన వివరాలను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. శుక్రవారం మద్దులపల్లిలో పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు మంత్రి పొంగులేటి. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఈ నెల 18న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటిస్తారని తెలిపారు. అదే రోజున పాలేరు నియోజకవర్గంలోనూ పర్యటిస్తారని మంత్రి పేర్కొన్నారు. మద్దులపల్లిలో జేఎన్టీయూ ఫౌండేషన్, నర్సింగ్ కాలేజ్, మున్నేరు – పాలేరు లింక్ కెనాల్, కూసుమంచిలో 100 పడకల ఆస్పత్రి, మార్కెట్ యార్డ్ ప్రారంభం సహా ఎన్నో కార్యక్రమాలను సీఎం ప్రారంభిస్తారని పొంగులేటి చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రితో పాటు అదే సభలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి పాల్గొంటారని తెలిపారు. మొత్తం రూ.362 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభం కానున్నాయని పొంగులేటి వెల్లడించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రాబోయే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల సన్నాహక సమావేశం కూడా ఇక్కడే జరుగుతుందని చెప్పారు. ఉమ్మడి జిల్లాకు సంబంధించిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలతో సీఎం మాట్లాడతారని మంత్రి అన్నారు. ఎన్నికలప్పుడే తాము ప్రజల్లో తిరగడం లేదని..

నిరంతరం ప్రజల మధ్యనే ఉంటున్నామని పొంగులేటి స్పష్టం చేశారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వంలా ఎన్నికలప్పుడు బొమ్మ చూపెట్టే ప్రభుత్వం కాదని.. తమ సర్కార్ ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసేదని వ్యాఖ్యానించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ హైదరాబాద్‌లో తప్ప బయట ఎక్కడా కేబినెట్ సమావేశం జరగలేదని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఈ నెల 18న మొట్టమొదటిసారిగా మేడారంలో కేబినెట్ మీటింగ్ జరగనుందన్నారు. కాకతీయుల నాటి రాతి కట్టడాలను తమ ప్రభుత్వం మేడారంలో ఏర్పాటు చేసిందని చెప్పుకొచ్చారు. ఆరోజు ఉదయం కొత్తగా ఏర్పాటుచేసిన రాతి కట్టడాలను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని అన్నారు. కుంభమేళా కంటే అద్భుతంగా మేడారం జాతర ఏర్పాట్లు చేశామని ఆయన తెలిపారు. గడువు పూర్తయిన మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లకు మాత్రమే ఎన్నికలు జరుగుతున్నాయని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

# లక్ష్యం మేరకు ఉద్యోగాల కల్పన



హైదరాబాద్: తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రాణ త్యాగాలతో సాధించుకున్నామని.. కానీ బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగుల ఆశలు నెరవేరలేదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. నిరుద్యోగుల జీవితాలతో బీఆర్ఎస్ పాలకులు ఆడుకున్నారని మండిపడ్డారు. ఈ పాలనలో వారు.. వారి స్వప్రయోజనాలే చూసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాంతో ఓపిక నశించిన యువత.. కేసీఆర్‌ను ఇంటికే పరిమితం చేశారని వ్యంగ్యంగా పేర్కొన్నారు. శుక్రవారం శిల్పకళా వేదికలో కొలువుల పండగ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి.. గ్రూప్- 3కి ఎంపికైన 1,370 మంది అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలకుల ఉద్యోగాలు పోతేనే మీకు ఉద్యోగాలు వచ్చాయన్నారు. పిల్లల భవిష్యత్ కోసం తల్లిదండ్రులు ఎంతో కష్టపడుతున్నారని చెప్పారు. ఉద్యోగాలు ఇవ్వకూడదని కోర్టుల్లో కేసులూ వేశారన్నారు. అన్ని అవరోధాలు అధిగమించి ఉద్యోగాలు ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలో గ్రూప్ 1 నియమకాలు చేపట్టలేదన్నారు. గతంలో నియామక పరీక్షలు కూడా సరిగా నిర్వహించ లేదని గుర్తు చేశారు. నిరుద్యోగులు తమ విలువైన సమయం కోల్పోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తాము వచ్చాక తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళన చేశామన్నారు. యూపీఎస్సీ తరహాలోనే టీజీపీఎస్సీని సంస్కరించామని తెలిపారు. ఇప్పటి వరకు 70 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని వివరించారు. గతంలో అర్హత లేనివారికి టీజీపీఎస్సీలో కీలక ఉద్యోగాలు ఇచ్చారంటూ బీఆర్ఎస్ పార్టీ నేతలపై సీఎం రేవంత్ నిప్పులు చేశారు. గత ప్రభుత్వ పెద్దల ఉద్యోగాలు ఊడగొట్టి.. తమకు ఉద్యోగాలు ఇచ్చే ప్రజా ప్రభుత్వాన్ని యువత తెచ్చుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. వివిధ శాఖల్లో గ్రూప్-3 ఉద్యోగాలకు ఎంపికైన 1,370 మందికి నియామక పత్రాలను సీఎం చేతుల మీదుగా అందజేశారు. గత ప్రభుత్వం గ్రూప్-1 పరీక్ష నిర్వహించలేదని, పోటీ పరీక్షలు నిర్వహించకపోవడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. పేపర్లు లీకవ్వడం, మళ్లీ పరీక్షలు నిర్వహించడం మరో బాధ్యతారాహిత్యమని మండిపడ్డారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ విశ్వసనీయతను దెబ్బతీశారు. యూపీఎస్సీ తరహాలోనే టీజీపీఎస్సీని సంస్కరించాం. గ్రూప్-1 నియామకపత్రాలు ఇచ్చే సమయంలో కూడా కోర్టుకు వెళ్లి కుట్రలు చేశారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 60వేల ఉద్యోగ నియామకపత్రాలు అందించాం. ఉద్యోగాలు ఇవ్వడం మాకు బాధ్యత.. మీకు జీవితం. ప్రభుత్వ ఉద్యోగం అంటే జీతం తీసుకోవడం కాదు.. ఒక భావోద్వేగం. అందరికీ విద్య అందుతుంది.. కానీ, నాణ్యమైన విద్య అందడం లేదు. ప్రైవేటు పాఠశాలల మీద ప్రజలకు ఎందుకు విశ్వాసం పెరిగింది? లక్షల మంది ఇంజినీరింగ్ చేసి బయటకు వస్తున్నా.. అందరికీ ఎందుకు ఉద్యోగాలు రావట్లేదు? జాబ్ మార్కెట్‌లో అవకాశాలు ఉన్నా స్కిల్ లేక అందుకోలేకపోతున్నాం. నైపుణ్యాభివృద్ధి కోసం మీరు ప్రయత్నించాలి. ఒకప్పుడు పేదరికం పోగొట్టడానికి

భూములు ఇచ్చే వాళ్లం. ఇప్పుడు ఇవ్వడానికి భూములు లేవు.. నాణ్యమైన విద్యను మాత్రమే అందించగలం. విద్య ఒక్కటే పేదరికాన్ని పోగొడుతుంది. కులం, డబ్బు, అధికారంతో కాదు.. విద్యతోనే గౌరవం వస్తుంది. 2047 నాటికి రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చాలి. రాబోయే రోజుల్లో అన్ని ఉద్యోగ నియామకాలు పూర్తి చేస్తా.. రాజకీయపార్టీల చేతుల్లో ఆయుధాలుగా మారొద్దు. ఎవరూ మనకు చెప్పాల్సిన అవసరం లేదు.. నాకు సంపూర్ణ అవగాహన ఉంది. ప్రభుత్వంలోనే కాదు.. ప్రవేటు రంగంలో కూడా రూ.లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చి ప్రపంచంతోనే పోటీ పడే విధంగా యువతను తీర్చి దిద్దే బాధ్యత నాదని సీఎం హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మంత్రులు జూపల్లి తదిరులు పాల్గొన్నారు.

## మెట్రో రెండోదశకు కేంద్ర సుముఖం

హైదరాబాద్: హైదరాబాద్ మెట్రో రెండో దశ కోసం కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌ని కలిసి చర్చించానని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వివరించారు.ముందుగా మెట్రో మొదటి దశను ఎల్ అండ్ టీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం టేకోవర్ చేసుకోవాలని, అందుకు అన్ని ఒప్పందాలు, నిర్ణయాలు, లావాదేవీలు పూర్తి చేయాలని సూచించారు. ఈ మేరకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి శుక్రవారం లేఖ రాశారు. ఈ లేఖలో హైదరాబాద్ మెట్రో రెండో దశ పనుల పురోగతి గురించి ప్రస్తావించారు. అలాగే హైదరాబాద్ నగరంలో ఎదురవుతున్న ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి, రవాణా సౌకర్యాలను మెరుగుపరచడంలో భాగంగా నగరంలో మెట్రో రెండో దశ పనులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ అనుమతి కోరిందని గుర్తుచేశారు. ఇప్పటికే అమలు జరుగుతున్న మొదటి దశ మెట్రోను ఎల్ అండ్ టీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుని, తామే నిర్వహిస్తామని ప్రకటించిందని ప్రస్తావించారు. లావాదేవీలు పూర్తయిన తర్వాత రెండో దశ నిర్మాణంపై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే హైదరాబాద్ మెట్రో రెండో దశ నిర్మాణానికి అంగీకరించిందని కూడా కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ గుర్తు చేశారని అన్నారు. మెట్రో మొదటి దశను రాష్ట్ర ప్రభుత్వం ఎల్ అండ్ టీ నుంచి తీసుకోవడం, రెండో దశకు సన్నాహాల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సంయుక్తంగా కమిటీ ఏర్పాటు చేయడంపై సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి నిర్ణయించారని కూడా కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ తనకు తెలిపారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇద్దరు, కేంద్ర ప్రభుత్వం తరఫున మరో ఇద్దరు అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇందుకోసం రాష్ట ప్రభుత్వం తరఫున ఇద్దరు అధికారుల పేర్లను పంపాలని కోరినట్లు కూడా వివరించారు. కానీ, ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం అధికారుల పేర్లను ఎందుకు ప్రతిపాదించలేదని ప్రశ్నించారు. కావున సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే ఇద్దరు అధికారుల పేర్లను పంపి సమావేశ నిర్వహణకు ప్రయత్నం చేయాలని సూచించారు. అదేవిధంగా, వేగవంతంగా ఎల్ అండ్ టీ నుంచి మెట్రో నెట్‌వర్క్‌ను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుని, ఆ తర్వాత మెట్రో రెండో దశ నిర్మాణానికి కావాల్సిన ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి పంపాలని విజ్ఞప్తి చేశారు. వీలైనంత త్వరగా పనులు పూర్తి

చేయాలని కిషన్‌రెడ్డి కోరారు.

## పోచారం ఇంకా బిఆర్‌ఎస్‌లోనే ఉన్నాడని అంటారా?

నిజామాబాద్: చట్టసభల గౌరవాన్ని హక్కులను రక్షించాల్సిన అసెంబ్లీ స్పీకర్ భక్షకుడుగా మారడం శోచనీయమని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు , మాజీ ఎమ్మెల్యే, ఆర్టీసీ మాజీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ ఆరోపించారు. స్పీకర్ జడ్జిమెంట్ రాష్ట్ర అసెంబ్లీ చరిత్రలో చీకటి రోజుగా అభివర్ణించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి ఇంకా బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారని, పార్టీ మారినట్లు ఎలాంటి ఆధారాలు లేవని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తీర్పునివ్వడం రాష్ట్ర చట్టసభల గౌరవాన్ని దిగజార్చిందని అన్నారు. నిజామాబాద్ జిల్లా రాజకీయాల్లో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలు ప్రజాస్వామ్య వ్యవస్థను తీవ్రంగా దెబ్బతీసే విధంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి పార్టీ ఫిరాయింపు చేసినప్పటికీ, అనర్హత వేటు వేయకపోవడం రాజ్యాంగ విరుద్ధమైన చర్యగా మారిందని అభిప్రాయ పడ్డారు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం స్పష్టంగా ఉన్నా, దాన్ని అమలు చేయడంలో స్పీకర్ నిర్లక్ష్యం, ప్రజాస్వామ్యంపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీస్తోందన్నారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి అవలంబిస్తున్న ఈ అనైతిక రాజకీయ విధానం ప్రజలు ఇచ్చిన తీర్పుకు విరుద్ధమని దుయ్యబట్టారు. బిఆర్ఎస్ బీ ఫామ్ కింద గెలిచి, మంత్రిగా ఉన్నత పదవులు అనుభవించి, కాంగ్రెస్ పార్టీ లోకి ఫిరాయించిన పోచారం తాను బీఆర్ఎస్ కొనసాగుతున్నారని చెప్పుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. నిజంగా బిఆర్ఎస్ పార్టీలోనే ఉంటే పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలకు తన చిత్తశుద్ధిని చాటాలని డిమాండ్ చేశార. జీవిత చరమాంకంలో ఉన్న విలువ తీసుకోవద్దని పోచారానికి హితవు పలికారు. మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కేటాయించకుండా

ముందుకెళ్లడం ద్వారా కాంగ్రెస్ పార్టీ బీసీ లను మరోసారి వంచించిందని బాజిరెడ్డి గోవర్ధన్ స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను తగ్గించడం మరో ప్రజావ్యతిరేక నిర్ణయంగా మారిందని ఆరోపించారు. బీసీ వర్గాల హక్కులను కాలరాసేలా తీసుకున్న ఈ నిర్ణయం సామాజిక న్యాయ సూత్రాలకు పూర్తిగా విరుద్ధమని స్పష్టం చేశారు. బీసీ వర్గాలు రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న తరుణంలో, వారి ప్రాతినిధ్యాన్ని తగ్గించే ప్రయత్నాలు ప్రజాస్వామ్యానికి తీవ్ర ముప్పుగా మారతాయని, కాంగ్రెస్ ప్రభుత్వ బీసీ వ్యతిరేక విధానానికి బీసీ లు రాబోయే ఎన్నికల్లో గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## వేములవాడ అభివృద్ధికి శ్రీకారం

వేములవాడ: వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టారని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. రాజన్న అనుబంధ భీమేశ్వర ఆలయంలో స్వామి వారిని మంత్రి శుక్రవారం కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో కలిసి మీడియాతో మంత్రి మాట్లాడారు. వేములవాడలో భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించాల్సి ఉంది. ఆలయాల అభివృద్ధి.. భావోద్వేగాలు, ఆచారాలతో ముడిపడి ఉంది. ఈనెల 18న మేడారంలో క్యాబినెట్ భేటీ జరుగుతుంది. 19న మేడారం ఆలయాన్ని సీఎం పునఃప్రారంభిస్తారు. పుష్కరాల దృష్ట్యా గోదావరి పరివాహక ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని సీతక్క తెలిపారు. కేసీఆర్ హయాంలో వేములవాడ రాజన్న ఆలయాన్ని పట్టించుకోలేదని ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ఆలయాన్ని ఎంతగానో అభివృద్ధి చేస్తోందని వ్యాఖ్యానించారామె. వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ జంక్షన్ అభివృద్ధికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆమె.. బీఆర్ఎస్ హయాంలో వేములవాడ రాజన్న ఆలయాన్ని ఎందుకు అభివృద్ధి చేయలేదని ప్రశ్నించారు. మేడారం సమ్మక్క – సారక్క, వేములవాడ ఆలయాల అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి ఏకకాలంలోనే నిధులు కేటాయించారని ప్రస్తావించారు మంత్రి. సమ్మక్క – సారలమ్మ చరిత్ర, ప్రత్యేకతను శిలలపై రాయిస్తున్నామని పేర్కొన్నారు. గతంలో రాజన్నను దర్శించుకుంటే నష్టం అంటూ దుష్ప్రచారాలు చేశారని అన్నారు. వేములవాడ రాజన్నను ఎంతోమంది భక్తులు తమ ఇంటి ఇలవేల్పుగా కొలుస్తారని తెలిపారు సీతక్క. ప్రస్తుతం.. వేములవాడకు భారీగా భక్తులు తరలివచ్చి రాజన్నకు మొక్కులు సమర్పిస్తుంటారని పేర్కొన్నారు. రాజన్నపై నమ్మకంతోనే ఇంతమంది భక్తులు ఆలయానికి వస్తున్నారని వెల్లడించారు. కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా స్వామివారిని భక్తులు కొలుస్తుంటారని తెలిపారు. తెలంగాణ సార్వత్రిక ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తాను వేములవాడ రాజన్నను దర్శించుకున్నామని గుర్తుచేశారు. అలాగే, మేడారం సమ్మక్క – సారక్క అమ్మవార్ల నుంచి పాదయాత్ర ప్రారంభించామని తెలిపారు. ఏ దేవాలయాల ప్రత్యేకత వాటికి ఉంటుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

------------

# ధరణి,భూభారతి కుంభకోణంలో 15మంది అరెస్ట్

**నిందితుల నుంచి**

**రూ.63.19లక్షల నగదు స్వాధీనం**

**మరో 9 మంది పరారీలో ఉన్నట్టు**

**పోలీసుల వెల్లడి**



వరంగల్: తెలంగాణలో సంచలనం సృష్టించిన ధరణి, భూ భారతి కుంభకోణంలో 15 మందిని అరెస్టు చేసినట్టు వరంగల్ కమిషనర్ సన్ ప్రీత్‌సింగ్ తెలిపారు. మరో 9 మంది పరారీలో ఉన్నట్టు చెప్పారు. ప్రధాన నిందితులుగా బసవరాజు, జెల్లా పాండుగా గుర్తించాం. జనగామ, యాదాద్రి జిల్లాల్లో గతంలో అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగాయి. యాదగిరిగుట్టలోని ఆన్‌లైన్ సర్వీస్ సెంటర్ల ద్వారా మోసాలు జరిగాయన్నారు. రూ.3.90 కోట్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పడింది. వెబ్‌సైట్‌లో సాంకేతిక లోపాల ఆధారంగా లూటీ చేశారు. నిందితుల నుంచి రూ.63.19లక్షల నగదు స్వాధీనం చేసుకున్నాం. నిందితుల బ్యాంక్ ఖాతాల్లోని రూ.లక్ష సీజ్ చేశాం. రూ.కోటి విలువైన ఆస్తి పత్రాలు, కారు, ల్యాప్ టాప్‌లు, డెస్క్ టాప్‌లు, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నాం. పరారీలో ఉన్న నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. ధరణి- భూ భారతి కేసులో మరిన్ని అరెస్టులు జరిగే అవకాశముందని సీపీ తెలిపారు.

మొత్తం మూడు కోట్ల 72 లక్షల రూపాయల కుంభకోణం జరిగినట్టు పోలీసులు వెల్లడించారు. జనగామ, యాదాద్రి జిల్లాల్లో సంచలనం సృష్టించిన ధరణి, భూ భారతి కుంభకోణం కేసులో కీలక ఆధారాలు సేకరించారు పోలీసులు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారం



న్యూఢిల్లీ: బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసుపై సుప్రీం కోర్టులో విచారణ వాయిదా పడింది. రెండు వారాల తరువాత ముగ్గురు ఎమ్మెల్యేల అనర్హతపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేపట్టిన పక్రియపై అఫిడవిట్ దాఖలు చేయాలని ధర్మాసనం ఆదేశించింది. అయితే నాలుగు వారాల సమయం కావాలని స్పీకర్ తరఫు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ న్యాయస్థానాన్ని కోరారు. ఈ కేసులో పురోగతిని పరిశీలించి అవసరమైతే మరో రెండు వారాల గడువు పెంచుతామని ధర్మాసనం స్పష్టం చేసింది. శుక్రవారం ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసుపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టిన్ జార్జ్‌ల ధర్మాసనం ముందు ఈ కేసు విచారణకు వచ్చింది. బీఆర్ఎస్ నుంచి ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలలో ఇప్పటికే ఏడుగురు ఎమ్మెల్యేల అనర్హతపై తెలంగాణ స్పీకర్ నిర్ణయం తీసుకున్నారని.. మిగతా ముగ్గురు ఎమ్మెల్యేలపై నిర్ణయానికి కొంత సమయం కావాలని స్పీకర్ తరఫు న్యాయవాది కోరారు. స్పీకర్‌కు కంటి శస్త్ర చికిత్స జరగడంతో ఆస్పత్రిలో ఉన్నారని, కొత్త అసెంబ్లీ సెక్రటరీ జనరల్ వచ్చినందున పక్రియ ఆలస్యమైందని న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీ కోర్టుకు నివేదించారు. ఇప్పటివరకు స్పీకర్ తీసుకున్న నిర్ణయాలను నివేదిక రూపంలో ఆయన కోర్టుకు సమర్పించారు. మిగతా ముగ్గురు సభ్యులపై నిర్ణయం తీసుకునేందుకు నాలుగు వారాల సమయం కావాలని ధర్మాసనానికి స్పీకర్ తరఫు న్యాయవాది విజ్ఞప్తి చేశారు. త ఏడాదిగా ఇదే చెబుతున్నారని బీఆర్ఎస్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. గతంలో మూడు నెలల్లోనే ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించినా పట్టించుకోలేదని పాడి కౌశిక్ రెడ్డి తరఫు న్యాయవాది శేషాద్రి నాయుడు న్యాయస్థానం దృష్టికి తీసుకొచ్చారు. ఏడుగురు ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ నిర్ణయం తీసుకున్నారని, మిగిలిన ముగ్గురిపై నిర్ణయం తీసుకునేందుకు సమయం కావాలని స్పీకర్ తరఫు న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీ కోర్టును కోరారు. అయితే రెండు వారాలు సమయం ఇస్తున్నామని.. రెండు వారాల్లో స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకున్నారో కోర్టుకు చెప్పాలని ధర్మాసనం ఆదేశించింది. ఆ తరువాత అవసరం అయితే మరో రెండు వారాలు సమయం ఇస్తామని సుప్రీం కోర్టు ధర్మాసనం చెబుతూ.. తదుపరి విచారణను వాయిదా వేసింది. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై విచారణ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ తరఫున అభిషేక్ సింఘ్వి వాదనలు వినిపించారు. ఇప్పటికే ఏడుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌లపై స్పీకర్ నిర్ణయం ప్రకటించారని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ మసీహ్ ధర్మాసనం విచారణ చేపట్టింది. స్పీకర్ తీసుకున్న చర్యలపై ఆయన తరఫు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ నివేదిక అందించారు. అనంతరం తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

## సంక్రాంతి సెలవుల ముగింపు

నల్లగొండ,: సంక్రాంతి సంబురాల ముగింపుతో పల్లెలకు వెళ్లిన వారు ఇళ్లకు చేరే సమయం ఆసన్నమైంది. శని, ఆదివారాల్లో నగరాలకు బయలుదేరనున్నారు. ఈ క్రమంలో రోడ్లు జామ్ కాకుండా, ట్రాఫిక్ చిక్కులు ఏర్పడకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. సొంతూళ్లకు వెళ్లిన ప్రజలు మళ్లీ పట్నం బాట పట్టనున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ – విజయవాడ హైవేపై రద్దీని తగ్గించేందుకు నల్గొండ పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టారు.హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిపై చిట్యాల, పెద్ద కాపర్తి వద్ద

÷÷-లఓల్గ÷వర్ నిర్మాణ పనులు జరుగుతుండటతంతో ట్రాఫిక్ జామ్ అయ్యే అవకాశం ఉన్నందున దారి మళ్లింపు చర్యలు చేపట్టినట్లు నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. ప్రయాణికులు, వాహనదారులు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని పోలీసులకు సహకరించాలని కోరారు.దారి మళ్లింపు వివరాలు ఇలావున్నామి. గుంటూరు నుంచి హైదరాబాద్ వెళ్లే వాహనాలను గుంటూరు, మిర్యాలగూడ, హాలియా, కొండమల్లేపల్లి,చింతపల్లి,మాల్ మీదుగా హైదరాబాద్‌కు మళ్లిస్తున్నారు. మాచర్ల నుంచి హైదరాబాద్ వెళ్లే వాహనాలలను మాచర్ల,నాగార్జునసాగర్, పెద్దవూర,కొండపల్లేపల్లి, చింతపల్లి-మాల్ మీదుగా హైదరాబాద్ మళ్లిస్తారు. నల్లగొండ నుంచి హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలను నల్లగొండ,మర్రిగూడ బై పాస్ -మునుగోడు , నారాయణపూర్- చౌటుప్పల్ (ఎన్.హెచ్ 65)మీదుగా హైదరాబాద్ తరలిస్తారు. విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్లే భారీ వాహనాలను కోదాడ- హుజూర్‌నగర్-మిర్యాలగూడ-హాలియా-చింతపల్లి- మాల్ మీదుగా హైదరాబాద్ మళ్లించారు. ఎన్. హెచ్ 65 విజయవాడ -హైదరాబాద్ రహదారి పై చిట్యాల,పెద్దకాపర్తిలో ఫ్లై ఓవర్ నిర్మాణాలు జరుగుతున్నందున ట్రాఫిక్ జామ్ అయిన పక్షంలో చిట్యాల నుంచి భువనగిరి గుండా హైద్రాబాద్ మళ్లించడం జరుగుతుంది.ఈ మార్గాల ద్వారా వెళ్లడం వల్ల ప్రధాన రహదారి విజయవాడ, హైద్రాబాద్ పై ట్రాఫిక్ ఒత్తిడి తగ్గి, ప్రయాణికులు గమ్యస్థానాలకు త్వరగా చేరుకోవచ్చని పోలీసులు తెలిపారు.

## కన్యాకుమారిలో రోడ్డు ప్రమాదం

**లక్సెట్టిపేటకు చెందిన దంపుతల దుర్మరణం**

మంచిర్యాల: తమిళనాడులోని కన్యాకుమారి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తెలంగాణకు చెందిన దంపతులు మరణించారు. అయ్యప్ప మాల ధరించిన వారు.. శబరిమలకు వెళ్లొస్తుండగా ఈ దారుణం జరిగింది.వివరాల్లోకి వెళ్తే.. మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేటకు చెందిన పాలకుర్తి సత్యనారాయణ (63), రమాదేవి (59) జనరల్ స్టోర్ నిర్వహిస్తున్నారు. ఇటీవల అయ్యప్ప మాల ధరించిన ఈ దంపతులు జనవరి 8వ తేదీన ఓ ప్రైవేటు సర్వీస్‌లో శబరిమల దర్శనానికి వెళ్లారు. జనవరి 15వ తేదీన మకర సంక్రాంతి రోజున అయ్యప్ప స్వామి దర్శనం చేసుకుని తిరిగి బయల్దేరారు. ఈ క్రమంలో కన్యాకుమారి సమీపంలో బైపాస్ రోడ్డులో బస్సును ఆపారు. అక్కడ సముద్ర స్నానం చేసుకుని దేవాలయాలు సందర్శించుకుని బస్సు దగ్గరకు వస్తుండగా వారికి ఓ వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో దంపతులిద్దరూ అక్కడికక్కడే దుర్మరణం చెందారు.మృతదేహాలను కన్యాకుమారి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కన్యాకుమారి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## కోనసీమ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక

కోనసీమడాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా సంక్రాంతి ప్రభల ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. 476 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర ఉన్న జగ్గన్నతోట ప్రభల ఉత్సవాన్ని వీక్షించేందుకు పెద్దఎత్తున ప్రజలు తరలివచ్చారు. జిల్లాలోని అంబాజీపేట, అయినవిల్లి, అమలాపురం గ్రామీణ మండలాలకు చెందిన 11 ఏకాదశరుద్ర ప్రభలను ఇక్కడికి తీసుకొస్తున్నారు. గ్రామాల్లో ముహూర్తం నిర్ణయించి ఊరేగించారు. జగ్గన్నతోట ప్రభల ఉత్సవాన్ని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించిన విషయం తెలిసిందే. ఏటా కనుమ రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రభలను కొలువుదీర్చుతారు. అక్కడ భక్తులు ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం ఆయా గ్రామాలకు తరలివెళతాయి. వీటిల్లో టన్నులకొద్దీ బరువుండే గంగలకుర్రు, అగ్రహారం ప్రభలను స్థానిక ఎగువకౌశిక నదిని దాటించి యువకులు భుజాలపై మోసుకుని జగ్గన్నతోటకు తీసుకొస్తారు. ఈ సన్నివేశాన్ని చూసేందుకు జనం తరలివస్తారు. మిగతా వాటిని రోడ్డు మార్గంలో తీసుకొస్తారు. ఈ ఉత్సవం బందోబస్తులో 300కు పైగా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేసారు. ఈ ఉత్సవం కోనసీమ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోంది. ఈ సంప్రదాయ ఉత్సవంలో ఏకాదశ రుద్రుల ప్రభలు 11 గ్రామాల నుంచి ఊరేగింపుగా జగ్గన్నతోటకు తరలిరానున్నాయి. వ్యాఘ్రేశ్వరం, కె.పెదపూడి, ఇరుసుమండ, వక్కలంక వంటి గ్రామాల నుంచి కూడా ప్రభలు ఊరేగింపుగా వచ్చాయి. లక్షలాది మంది భక్తులు, పర్యాటకులు తరలి వచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం, స్థానిక అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. జగ్గన్నతోటకు వచ్చే వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశారు. వాహనాల దారి మళ్లింపు చేపట్టారు. భక్తులకు అవసరమైన తాగునీరు, మరుగుదొడ్లు తదితర సౌకర్యాలు కల్పించారు. అలాగే ప్రభల ఉత్సవంలో ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా భారీ భద్రతను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా ముందుస్తు జాగ్రత్త చర్యలో భాగంగా వైద్య సిబ్బందిని కూడా ఉంచారు. ప్రభుత్వం ఇచ్చిన రాష్ట్ర పండుగ హోదాతో జగ్గన్నపేట ప్రభల ఉత్సవం ఇకపై ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందే అవకాశం ఉందని స్థానిక ప్రజలు భావిస్తున్నారు.

## వైబవంగా కొత్తకొండ వీరభద్రస్వామి ఉత్సవాలు

హన్మకొండ:హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గురు, శుక్రవారాల్లో లక్షలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కోనేరులో పవిత్ర స్నానాలు ఆచరించారు. కోరిన కోరికలు తీర్చాలని స్వామివారికి కోర మీసాలు సమర్పించుకున్నారు. తమ గండాలు తొలగిపోవాలని గండా దీపంలో నూనె పోశారు. వీరభద్రుని సన్నిధిలో కోడె ప్రదక్షిణ చేశారు. గుమ్మడికాయ మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి దర్శనం కోసం భక్తులు గంటల తరబడి క్యూ కట్టారు. భక్తులు అధికం కావడంతో శీఘ్ర దర్శనం, విఐపి క్యూలైన్లు సైతం కిక్కిరిసిపోయాయి. జాతరలోని దుకాణాలు, రంగులరాట్నం, సర్కస్ తదితర షాపులన్నీ రద్దీగా మారాయి. జాతరలో భక్తుల సౌకర్యార్థం వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. భక్తులకు ఇబ్బందులు వాటిల్లకుండా ఆలయ చైర్మన్ అశోక్ ముఖర్జీ, ఈవో కిషన్ రావు పూర్తి సదుపాయాలు కల్పించారు. మకర సంక్రాంతి పర్వదినం

గురువారం అర్ధరాత్రి ఆనవాయితీ ప్రకారం వరంగల్ జిల్లా వేలేరు కు చెందిన యాదవులు డబ్బు చప్పుళ్ళు, శివసత్తులు నృత్యాల మధ్య మేకల బండితో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం ఎడ్లబండ్లతో వచ్చిన భక్తులు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి గుట్టపైన కొలువుదీరిన వీరభద్ర స్వామి ఆత్మలింగం ఆలయంలో దివ్యాలంకరణ పూజలు జరిగాయి. గుట్టపైకి వెళ్ళిన భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గుట్టపైకి వెళ్లి ప్రకృతి రమణీయతను వీక్షించేందుకు యువత పోటీపడ్డారు. మాజీ ప్రధాని దివంగత పీవీ నరసింహారావు స్వగ్రామం వంగర లోని అతని ఇంటి నుంచి కొత్త కొండకు ఎడ్ల బండి రథం మకర సంక్రాంతి రోజున వెళ్లడం అనవాయతీగా వస్తుంది. ఈ ఏడాది సైతం ఎడ్ల బండి రథాన్ని అందంగా అలంకరించారు. శివ సత్తుల నృత్యాలు, మహిళల కోలాటాల నడుమ ఎడ్ల బండి రథాన్ని కొత్తకొండకు గ్రామస్తులు అంగరంగ వైభవంగా సాగనంపారు. బండెనుక బండి కట్టి పదహారు బండ్లు కట్టి అనే చందంగా కొత్తపల్లి నుంచి కొత్తకొండకు వెళ్లిన ఎడ్లబండ్లు రథాలను తలపించాయి. ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది సైతం సుమారు 72 వరకు ఎడ్లబండ్లను బంతిపూలతో వివిధ రంగులతో అందంగా అలంకరించి రథాలుగాతీర్చిదిద్దారు. కొత్తకొండ వరకు సాగిన ఎడ్ల బండి రథాలను తిలకించేందుకు ప్రజలు దారి వెంట బారులు తీరారు. హిందూ, ముస్లిం అనే భేదం లేకుండా ఎడ్ల బండ్లతో వచ్చి ఆలయ ప్రదక్షిణలు చేసి మత సామరస్యానికి ప్రతీకగా నిలిచారు.

మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మకర సంక్రాంతి పర్వదినాన దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారిని పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.

# వారంతా కొత్త ఫాస్ట్‌ట్యాగ్ తీసుకోవాలి..

వాహనదారులకు బిగ్ అలర్ట్. ఎవరైతే పేటీఎం ఫాస్‌ట్యాగ్ వినియోగిస్తున్నారో వారికి కీలక సూచనలు చేసింది జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ఎన్‌హెచ్‌ఏఐ. ఈనెల 15వ తేదీ లోపు అంటే రేపటి లోపు మరో బ్యాంక్ నుంచి కొత్త పాస్ట్ ట్యాగ్ కొనుగోలు చేయాలని కోరింది. ఫాస్ట్‌ట్యాగ్ వినియోగిస్తున్న వాహనదారులకు బిగ్ అలర్ట్. ఎవరైతే పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ ఫాస్ట్ ట్యాగ్ వినియోగిస్తున్నారో వారంతే ఈనెల 15వ తేదీలోగా మరో బ్యాంక్ నుంచి కొత్త ఫాస్ట్ ట్యాగ్ తీసుకోవాలని సూచించింది నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (%చీనాూ×%). దీంతో టోల్ ప్లాజాల వద్ద పెనాల్టీలు, రెట్టింపు ఫీ చెల్లించాల్సిన పరిస్థితుల నుంచి తప్పించుకోవచ్చని పేర్కొంది. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ పై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్‌బీఐ విధించిన ఆంక్షలు మార్చి 15వ తేదీ తర్వాత అమలులోకి రానున్నాయి. దీంతో పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ సేవలన్నీ




నిలిచిపోతాయి. ఈ క్రమంలోనే ఎన్‌హెచ్‌ఏఐ పేటీఎం ఫాస్ట్ ట్యాగ్ వినియోగదారులకు కీలక సూచనలు చేసింది.
ఆర్‌బీఐ ఆంక్షల నేపథ్యంలో పేటీఎం ఫాస్ట్ ట్యాగ్ వినియోగదార్లు ఈ నెల 15 తర్వాత తమ బ్యాలెన్స్ టాపప్ లేదా రీఛార్జ్ చేసుకోలేరు. అయితే, పేటీఎం ఫాస్ట్ ట్యాగ్ లో బ్యాలెన్స్ ఉంటే దానిని మార్చి 15 తర్వాత కూడా ఉపయోగించుకునే వీలుంటుంది. కానీ, సరిపడా బ్యాలెన్స్ లేని సందర్భంలో పెనాల్టీలు లేదా రెట్టింపు ఫీజులు కట్టాల్సి వస్తుందని గుర్తుంచుకోవాలి. ఏవైనా సందేహాలు ఉంటే పేటీఎం పాస్ట్ ట్యాగ్ వినియోగదార్లు తమ బ్యాంకులను సంప్రదించాలని లేదంటే ఇండియన్ హైవేస్ మేనేజ్‌మెంట్ కంపెనీ వెబ్ సైట్లోని ప్రశ్నలు- సమాధానాలను పరిశీలించొచ్చని ఎన్‌హెచ్‌ఏఐ సూచించింది. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ (పీపీబీఎల్) వినియోగదార్లతో పాటు వ్యాపారులు తమ బ్యాంక్ అకౌంట్లను మార్చి 15వ తేదీ లోపు ఇతర బ్యాంకులకు మార్చుకోవాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గత ఫిబ్రవరి నెలలోనే సూచించిన సంగతి తెలిసింది. ఆర్‌బీఐ ఆంక్షలు తొలుత మార్చి 1 నుంచే అమలులోకి రావాల్సి ఉంది. అయితే, మరి కాస్త సమయం ఇస్తూ గడువును మార్చి 15కు పొడిగించారు. ఇప్పుడు ఈ గడువు సైతం మరో రోజులోనే ముగియనుంది. ఇప్పుడు మరోసారి పొడిగింటే అవకాశాలు లేనట్లే కనిపిస్తోంది. ఇప్పటి వరకు దీనిపై ఎలాంటి అప్డేట్ లేదు. దేశ వ్యాప్తంగా మొత్తం 8 కోట్లకుపైగా పాస్ట్ ట్యాగ్ లు వినియోగంలో ఉన్నాయి.



# మరో కంపెనీ వాటా మొత్తం కొనుగోలు..

భారత అత్యంత సంపన్నుడు ముకేశ్ అంబానీ తన వ్యాపారాల్ని విస్తరించడంలో దూసుకెళుతున్నారు. తాజాగా మరో డీల్ చేసుకున్నారు. ఇప్పటికే వాల్ట్ డిస్నీతో తమ మీడియా వ్యాపార కార్యకలాపాల్ని విలీనం చేయనున్నట్లు రిలయన్స్ ఇండస్ట్రీస్ ప్రకటించగా.. ఇప్పుడు మరో కీలక ప్రకటన చేసింది.
వయాకామ్18లో మరో సంస్థకు ఉన్న13 శాతం వాటాల్ని కొనుగోలు చేయనున్నట్లు పేర్కొంది. ఇండియా టెలివిజన్ రంగం వ్యాపారంలో తమకు ఉన్న వాటాల్ని రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు విక్రయిస్తున్నట్లు అమెరికాకు చెందిన పారామౌంట్ గ్లోబల్ గురువారం రోజు ప్రకటన చేసింది. ఈ మేరకు ఇప్పటికే రెండు సంస్థల మధ్య నిశ్చయాత్మక ఒప్పందం కుదిరిందని వెల్లడించింది. అయితే నియంత్రణ సంస్థల నుంచి వచ్చే అనుమతులు మాత్రమే మిగిలి ఉన్నట్లు తెలిపింది. ఈ డీల్‌లో భాగంగా కొన్ని షరతులు విధించుకున్నామని.. వాటికి రెండు సంస్థలు కట్టుబడి ఉంటే మాత్రమే డీల్ ప్రాసెస్ పూర్తవుతుందని స్పష్టం చేసింది. వయాకామ్18 మీడియా ప్రైవేట్ లిమిటెడ్‌లో పారామౌంట్ గ్లోబల్ కు ఉన్న 13.1 శాతం వాటాల్ని రూ. 4286 కోట్లతో కొనుగోలు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు మరోవైపు రిలయన్స్ ఇండస్ట్రీస్ కూడా స్టాక్ ఎక్స్ఛేంజీ ఫైలింగ్‌లో వెల్లడించింది. ఇంకోవైపు రిలయన్స్, వయాకామ్18, స్టార్ డిస్నీ మధ్య ఏర్పాటు చేయాలని నిర్ణయించిన జాయింట్ వెంచర్ పూర్తయిన తర్వాత మాత్రమే ఈ తాజా కొనుగోలు ఒప్పందం అమల్లోకి వస్తుందని ఎక్స్ఛేంజీలకు పారామౌంట్ తెలియజేసింది. కొనుగోలు ప్రక్రియ పూర్తయ్యాక కూడా పారామౌంట్ తన కంటెంట్‌ను వయాకామ్18కు అందిస్తున్నట్లు వెల్లడించింది. ఇక ఈ కొనుగోలు ప్రక్రియ పూర్తయితే.. వయాకామ్ కంపెనీలో రిలయన్స్ వాటా 70.49 శాతానికి చేరుతుంది. భారత్‌లో తమ మీడియా వ్యాపార కార్యకలాపాల్ని విలీనం చేస్తామని రిలయన్స్ ఇండస్ట్రీస్, అమెరికా సంస్థ వాల్ట్ డిస్నీ ఇప్పటికే ప్రకటించాయి. విభిన్న భాషల్లో మొత్తం 120 టీవీ ఛానెల్స్ (స్టార్ ప్లస్, కలర్స్, స్టార్ గోల్డ్ వంటి ఎంటర్‌టైన్మెంట్ ఛానెళ్లు, స్టార్ స్పోర్ట్స్, స్పోర్ట్18 వంటి క్రీడా ఛానెళ్లు), రెండు ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ (హాట్‌స్టార్, జియో సినిమా) కలిగి ఉండటం సహా దేశవ్యాప్తంగా చూస్తే 75 కోట్ల మంది వీక్షకుల సంఖ్యతో భారత మీడియా, వినోద రంగంలోనే అతిపెద్ద సంస్థగా ఇది అవతరిస్తుంది. డీల్‌లో భాగంగా.. స్టార్ ఇండియాలో వయాకామ్ 18 మీడియా వ్యాపారం విలీనం అవుతుందని రెండు సంస్థలు తెలిపాయి. విలీనం అనంతరం.. సంస్థ విలువ రూ. 70,352 కోట్లుగా ఉండొచ్చని అంచనా. ఇంకా సోనీ, నెట్‌ఫ్లిక్స్ వంటి సంస్థలతో పోటీపడేందుకు విలీన అనంతర సంస్థలో రూ. 11,500 కోట్లు పెట్టుబడిగా పెట్టేందుకు అంగీకరించింది రిలయన్స్ ఇండస్ట్రీస్.

# శాలరీ, అద్దె, క్యాష్ విత్ డ్రా, డిపాజిట్లు..

ఆదాయపు పన్ను గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అయితే, కొన్ని లావాదేవీలపై ట్యాక్స్ డిడక్టెడ్ ఎట్ సోర్స్ కట్ అవుతుంది. అందులో జీతం, ఇంటి అద్దె, వడ్డీ ఆదాయాలు, నగదు ఉపసంహరణ, ఫిక్స్‌డ్ డిపాజిట్ల వంటివి ఉన్నాయి. మరి ఆయా ట్రాన్సాక్షన్లపై దేనికి ఎంత టీడీఎస్ రేటు ఉంది? అనే లిస్ట్ ఓసారి పరిశీలిద్దాం. జీతం, బ్యాంకు డిపాజిట్లపై వడ్డీ ఆదాయం, కమీషన్, ఇంటి రెంటు, డివిడెండ్లు వంటి ఆదాయాలపై నిర్దేశిత పరిమితి దాటి రాబడి ఉంటే ఆయా ట్రాన్సాక్షన్లపై ట్యాక్స్ డిడక్టెడ్ ఎట్ సోర్స్ (టీడీఎస్) కట్ అవుతుంది. అయితే, టీడీఎస్ అనేది నిబంధనల ప్రకారం.. ఒక్కో ట్రాన్సాక్షన్‌కు ఒక్కో విధంగా ఉంది. ఉదాహరణకు ఒక వ్యక్తి నెలకు రూ.50 వేలు ఆ పైన ఇంటి రెంటు చెల్లిస్తున్నాడు అనుకుందాం. ఇంటి యజమానికి రెంటు చెల్లించే ముందే దానిపై 5 శాతం టీడీఎస్ కట్టాల్సి ఉంటుంది. టీడీఎస్ డిడక్షన్‌కి సంబంధించిన రూల్స్ కచ్చితంగా అనుసరించాల్సి ఉంటుంది. అలాగే టీడీఎస్

**194ఈఈ సెక్షన్ ప్రకారం.. నేషనల్ సేవింగ్స్ స్కీమ్ లో ఇన్వెస్ట్ చేస్తే రూ.2,500 వరకు మినహాయింపు ఉంటుంది. ఆ తర్వాత 10 శాతం టీడీఎస్ కట్టాలి.సెక్షన్ 194ఎఫ్ ప్రకారం.. మ్యూచువల్ ఫండ్స్ యూనిట్ల కొనుగోలు చేస్తే ఎలాంటి మినహాయింపు లేదు 20 శాతం టీడీఎస్ పడుతుంది. 194హెచ్ ప్రకారం.. కమీషన్, బ్రోకరేజీ రూ.15 వేల వరకు మినహాయింపు ఉంటుంది. ఆ పైన 5 శాతం టీడీఎస్ పడుతుంది.**

రిటర్న్ ఫైల్ చేయాలి. లేదంటే పెనాల్టీలు పడే అవకాశం ఉంది. కొన్ని సార్లు చట్టపరమైన చర్యలూ ఎదుర్కోవలసి వస్తుంది.
టీడీఎస్ రేట్లు అనేవి ఆదాయ స్థాయి, ఎక్కడి నుంచి వస్తుంది?, ఆదాయం పొదుతున్న వ్యక్తి రెసిడెంటా, నాన్ రెసిడెంటా అనే అంశాలపై ఆధారపడి ఉంటుంది. కొన్ని కేసుల్లో టీడీఎస్ డిడక్ట్ చేయకపోతే 7 ఏళ్ల వరకు జైలు శిక్ష సైతం పడే అవకాశం ఉంది. ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 276బీ ప్రకారం జైలు శిక్ష సైతం ఉంటుంది. డబ్బులు చెల్లిస్తున్నప్పుడు సంబంధిత రేటులో టీడీఎస్ చెల్లించాల్సి ఉంటుంది. నిర్దేశిత సమయంలోపూ టీడీఎస్ సర్టిఫికేట్ తీసుకోవాలి. ఇంటి రెంటు విషయానికి వస్తే రూ.50 వేలు, ఆపైన రెంటు చెల్లిస్తే అద్దెకు ఉండే వ్యక్తి ఫామ్ 26క్యూసీ దాఖలు చేసిన తర్వాత యజమానికి 15 రోజుల్లోగా ఫామ్ 16సీ అందించాల్సి ఉంటుంది.
ఏ ట్రాన్సాక్షన్లకు ఎంత టీడీఎస్ రేటు?
సెక్షన్ 192 ప్రకారం నెలవారీ జీతంపై బేసిక్ ఎగ్జెంప్షన్ ఉంటుంది. బేసిక్ శాలరీని బట్టి టీడీఎస్ కట్ చేస్తాయి కంపెనీలు
సెక్షన్ 192ఏ ప్రకారం.. ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ప్రీమెచ్యూర్ విత్ డ్రా చేస్తే రూ.50 వేల వరకు మినహాయింపు ఉంటుంది. ఆపైన విత్ డ్రా చేస్తే పాన్ కార్డు ఇచ్చిన వారికి 10 శాతం, పాన్ కార్డు ఇవ్వకుంటే 20 శాతం టీడీఎస్ కట్టాలి. సెక్షన్ 193 ప్రకారం.. సెక్యూరిటీలపై వడ్డీ రూ.5000 వరకు మినహాయింపు ఉంటుంది. ఈ లిమిట్ దాటితే 10 శాతం టీడీఎస్ పడుతుంది. సెక్షన్ 194 ప్రకారం.. డివిడెండ్ ఆదాయంపై రూ.5000 వరకు మినహాయింపు లభిస్తుంది. ఈ పరిమితి దాటితే 10 శాతం టీడీఎస్ ఉంటుంది. సెక్షన్ 194ఏ ప్రకారం.. బ్యాంకులు, పోస్టాఫీసు డిపాజిట్లపై వడ్డీ ఆదాయం సీనియర్ సిటిజన్లకు అయితే రూ.50 వేల వరకు మినహాయింపు లభిస్తుంది. జనరల్ కస్టమర్లకు రూ.40 వేల వరకు ఎలాంటి టీడీఎస్ ఉండదు. లిమిట్ దాటితే 10 శాతం చొప్పున టీడీఎస్ కట్ అవుతుంది. సెక్షన్ 194బీ ప్రకారం.. లాటరీ, పజిల్స్, కార్డు ఆటల ద్వారా ఆదాయం వస్తే రూ.10 వేల వరకు మినహాయింపు ఉంటుంది. లిమిట్ దాటితే 30 శాతం టీడీఎస్ కట్టాలి. సెక్షన్ 194బీఏ ప్రకారం.. ఆన్‌లైన్ గేమ్స్ ద్వారా ఆదాయం వస్తే ఎలాంటి మినహాయింపులు లేవు. 30 శాతం టీడీఎస్ కట్టాల్సిందే. సెక్షన్ 194బీబీ ప్రకారం.. గుర్రపు పందేల ద్వారా ఆదాయం వస్తే రూ.10 వేల వరకు మినహాయింపు ఉంటుంది. లిమిట్ దాటితే 30 శాతం టీడీఎస్ పడుతుంది.



సెక్షన్ 194డీ ప్రకారం.. వ్యక్తులు, కంపెనీలకు ఇన్సూరెన్స్ కమీషన్ వస్తే రూ.15 వేల వరకు మినహాయింపు ఉంటుంది. లిమిట్ దాటితే వ్యక్తులకు అయితే 5 శాతం, కంపెనీలకు అయితే 10 శాతం టీడీఎస్ పడుతుంది. సెక్షన్ 194డీఏ ప్రకారం.. లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీల ప్రీమియం రూ.1 లక్ష వరకు మినహాయింపు ఉంటుంది. దాటితే 5 శాతం టీడీఎస్ కట్టాలి. 194ఈఈ సెక్షన్ ప్రకారం.. నేషనల్ సేవింగ్స్ స్కీమ్ లో ఇన్వెస్ట్ చేస్తే రూ.2,500 వరకు మినహాయింపు ఉంటుంది. ఆ తర్వాత 10 శాతం టీడీఎస్ కట్టాలి. సెక్షన్ 194ఎఫ్ ప్రకారం.. మ్యూచువల్ ఫండ్స్ యూనిట్ల కొనుగోలు చేస్తే ఎలాంటి మినహాయింపు లేదు 20 శాతం టీడీఎస్ పడుతుంది. 194హెచ్ ప్రకారం.. కమీషన్, బ్రోకరేజీ రూ.15 వేల వరకు మినహాయింపు ఉంటుంది. ఆ పైన 5 శాతం టీడీఎస్ పడుతుంది.
194ఐ ప్రకారం.. ఇంటి అద్దె విషయంలో ప్లాంట్, మెషనరీ కోసం రూ.2,40,000 వరకు మినహాయింపు ఉంటుంది ఆపైన 2 శాతం టీడీఎస్ కట్టాలి. అదే ల్యాండ్, బిల్డింగ్, ఫర్నీచర్ దాని కోసం రూ.2.40 లక్షల మినహాయింపు ఉంటుంది. ఆపైన 10 శాతం టీడీఎస్ కట్టాలి. 194 ఐఏ ప్రకారం.. వ్యవసాయ భూమి మినహా స్థిరాస్తి లావాదేవీలకు రూ.50 లక్షల వరకు మినహాయింపు ఉంటుంది. ఆపైన 1 శాతం టీడీఎస్ కట్టాలి. 194ఎన్ ప్రకారం.. క్యాష్ విత్ డ్రా చేసినప్పుడు కోఆపరేటివ్ సొసైటీల్లో రూ.3 కోట్లు, ఇతరులకు రూ.1 కోటి వరకు మినహాయింపు ఉంటుంది. ఆ పైన 2 శాతం టీడీఎస్ పడుతుంది. వివిధ బ్యాంకు ఖాతాల నుంచి నగదు విత్ డ్రా చేస్తే రూ.1 కోటి వరకు మినహాయింపు ఉంటుంది. ఆపైన 2 శాతం టీడీఎస్ పడుతుంది. యాప్ ల ద్వారా విత్ డ్రా చేస్తే రూ.20 లక్షల వరకు మినహాయింపు ఉంటుంది. ఆపైన 2 శాతం టీడీఎస్ కట్టాలి. అదే రూ.1 కోటి దాటితే 5 శాతం టీడీఎస్ పడుతుంది.

# క్రిస్టియన్లకు, పార్శీలకు సీఏఏ వర్తింపు.. కానీ ముస్లింలకు మాత్రం నో..

ప్రస్తుతం దేశంలో పౌరసత్వ సవరణ చట్టం అమల్లోకి వచ్చింది. ఈ సీఏఏ ద్వారా 3 దేశాల్లో ఉన్న మైనారిటీలు అక్కడ హింసకు గురై.. శరణార్థులుగా సరిహద్దులు దాటి భారత్‌లోకి చేరుకుని నివసిస్తున్న 6 మతాలకు చెందిన వారికి భారత పౌరసత్వం అందించనున్నారు. అయితే ఇందులో ముస్లింలకు పౌరసత్వం ఇవ్వకపోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పార్శీలు, క్రిస్టియన్లకు కూడా భారత పౌరసత్వం అందించి.. ముస్లింలను మినహాయించడం ఏంటనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ప్రశ్నలకు తాజాగా కేంద్రమంత్రి అమిత్ షా సమాధానాలు ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు దేశంలో పౌరసత్వ సవరణ చట్టం అమలు చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. 2019 లోనే ఈ సీఏఏ పార్లమెంటు ఆమోదం పొందినా.. అమలు చేయడానికి మాత్రం దాదాపు 5 ఏళ్లు పట్టింది. ఇందుకు ప్రధాన కారణం.. సీఏఏ ద్వారా ముస్లింలకు భారత పౌరసత్వం ఇవ్వడానికి కేంద్రం నిరాకరించడం. దీని వల్లే ప్రస్తుతం దేశంలోని కొన్ని వర్గాలు, ప్రతిపక్షాలు తీవ్ర ఆందోళన, నిరసనలు వ్యక్తం చేస్తున్నాయి. అయితే పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్ దేశాల నుంచి భారత దేశంలోని వలస వచ్చిన హిందువులు, క్రిస్టియన్లు, సిక్కులు, జైనులు, పార్శీలు, బౌద్ధులకు భారత పౌరసత్వం కల్పించేందుకు ఈ సీఏఏను తీసుకువచ్చారు. అయితే ఇందులో ముస్లింలకు అవకాశం కల్పించకపోవడమే వివాదానికి కారణం అయింది. ముస్లింలకు ఎందుకు అవకాశం ఇవ్వలేదు అనే విషయాన్ని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తాజాగా స్పష్టం చేశారు. దేశంలోని ప్రతిపక్షాలు, కొన్ని వర్గాలు.. సీఏఏ అమలుపై చేస్తున్న విమర్శలను అమిత్ షా సమర్థవంతంగా తిప్పికొట్టారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్ వంటి దేశాల్లో మతపరమైన హింసకు గురై.. 2014 డిసెంబర్ 31 వ తేదీకి ముందు భారత్‌లోకి శరణార్థులుగా వచ్చిన వారికి పౌరసత్వం కల్పించేందుకే ఈ సీఏఏను తీసుకువచ్చినట్లు అమిత్ షా స్పష్టం చేశారు. భారత్‌లో పుట్టిన మతాలు అయిన పార్శీలు, క్రిస్టియన్లకు కూడా భారత పౌరసత్వం



కల్పించి.. ముస్లింలను ఎందుకు వదిలేశారు అన్న ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. ముస్లిం జనాభా కారణంగా ప్రస్తుతం ఆ ప్రాంతం భారతదేశంలో భాగం కాదని.. వారికోసం కొంత భూభాగం ఇచ్చేశారని తెలిపారు. ఈ సందర్భంగానే అఖండ భారత్‌లో భాగమై మతపరమైన హింసకు గురైన వారికి ఆశ్రయం కల్పించడం భారత దేశానికి నైతికంగా, రాజ్యాంగ పరంగా బాధ్యత అని తాను నమ్ముతానని అమిత్ షా స్పష్టం చేశారు. అఖండ భారత్ అంటే ప్రస్తుతం ఉన్న భారత్, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, భూటాన్, మాల్దీవులు, నేపాల్, మయన్మార్, పాకిస్తాన్, శ్రీలంక, టిబెట్‌లలో విస్తరించి ఉంది. దేశ విభజన సమయంలో పాకిస్థాన్‌లో 23 శాతం మంది హిందువులు ఉండేవారని.. ప్రస్తుతం ఆ సంఖ్య 3.7 శాతానికి పడిపోయిందని తెలిపారు. వారంతా ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు. వారంతా భారత్‌కు రాలేదని.. బలవంతంగా మతమార్పిడికి గురయ్యారని.. తీవ్ర అవమానాలకు గురయ్యారని పేర్కొన్నారు. ద్వితీయ శ్రేణి పౌరులుగా గుర్తించబడ్డారని వెల్లడించారు. వారంతా ఎక్కడికి వెళ్తారని ప్రశ్నించారు. మన భారత పార్లమెంటు, రాజకీయ పార్టీలు నిర్ణయం తీసుకోకూడదా అని అన్నారు. 1951 లో బంగ్లాదేశ్ జనాభాలో 22 శాతం హిందువులు ఉండగా.. 2011 లో అది 10 శాతానికి తగ్గిపోయిందని తెలిపారు. 1992 లో ఆఫ్ఘనిస్థాన్‌లో 2 లక్షల మంది సిక్కులు, హిందువులు ఉండేవారని.. ప్రస్తుతం అక్కడ 500 మంది మాత్రమే మిగిలిపోయారని వెల్లడించారు. అలాంటి వారు తమ మత విశ్వాసాల ప్రకారం జీవించే హక్కు లేదా అని ప్రశ్నించారు. అఖండ భారత్‌గా ఉన్నప్పుడు వాళ్లు కూడా మన సోదరులు, సోదరీమణులు, తల్లులు అని అమిత్ షా తెలిపారు.
ఇక ముస్లింలలో షియా, బలూచ్, అహ్మదీయులు తీవ్రంగా పీడించబడుతున్నారని.. వారి గురించి అడిగిన ప్రశ్నకు అమిత్ షా సమాధానం ఇచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఇలాంటి అన్ని వర్గాలను కలిపి ముస్లిం కూటమిగానే పరిగణిస్తారని వెల్లడించారు. అయితే ముస్లింలు కూడా భారత పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపిన అమిత్ షా.. దాని కోసం రాజ్యాంగంలో ఒక నిబంధన కూడా ఉందని తెలిపారు. ముస్లింలు కూడా పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని.. అయితే జాతీయ భద్రత, ఇతర అంశాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు.
ఎలాంటి పత్రాలు లేకుండా పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్ దేశాల నుంచి సరిహద్దులు దాటి భారత్‌లోకి వచ్చిన మైనారిటీలకు పౌరసత్వం అందించేందుకే ఈ సీఏఏ చట్టమని స్పష్టం చేశారు. ఇక ఎలాంటి పత్రాలు లేకుండా శరణార్థులుగా వచ్చిన వారికి సంబంధించి ప్రభుత్వం ఒక పరిష్కారాన్ని కనుక్కుంటుందని అమిత్ షా తెలిపారు. తనకు తెలిసి 85 శాతం మందికిపైగా శరణార్థులకు పత్రాలు ఉన్నాయని వెల్లడించారు.

**1951 లో బంగ్లాదేశ్ జనాభాలో 22 శాతం హిందువులు ఉండగా.. 2011 లో అది 10 శాతానికి తగ్గిపోయిందని తెలిపారు. 1992 లో ఆఫ్ఘనిస్థాన్‌లో 2 లక్షల మంది సిక్కులు, హిందువులు ఉండేవారని.. ప్రస్తుతం అక్కడ 500 మంది మాత్రమే మిగిలిపోయారని వెల్లడించారు. అలాంటి వారు తమ మత విశ్వాసాల ప్రకారం జీవించే హక్కు లేదా అని ప్రశ్నించారు. అఖండ భారత్‌గా ఉన్నప్పుడు వాళ్లు కూడా మన సోదరులు, సోదరీమణులు, తల్లులు అని అమిత్ షా తెలిపారు. ఇక ముస్లింలలో షియా, బలూచ్, అహ్మదీయులు తీవ్రంగా పీడించబడుతున్నారని.. వారి గురించి అడిగిన ప్రశ్నకు అమిత్ షా సమాధానం ఇచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఇలాంటి అన్ని వర్గాలను కలిపి ముస్లిం కూటమిగానే పరిగణిస్తారని వెల్లడించారు. అయితే ముస్లింలు కూడా భారత పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపిన అమిత్ షా.. దాని కోసం రాజ్యాంగంలో ఒక నిబంధన కూడా ఉందని తెలిపారు.**

# కేంద్ర ఎన్నికల కమిషనర్లుగా జ్ఞానేశ్ కుమార్, సుఖ్‌బీర్ సింగ్ సంధూ

ఎన్నికల కమిషనర్లుగా అనూప్ చంద్ర పాండే పదవీ విరమణ, అరుణ్ గోయల్ అనుహ్య రాజీనామాతో కేంద్ర ఎన్నికల సంఘంలో ఏర్పడిన ఖాళీల భర్తీకి కసరత్తు కొలిక్కి వచ్చింది. ప్రధాని నేతృత్వంలో సెలక్షన్ కమిటీ గురువారం భేటీ అయ్యింది. మొత్తం 212 మంది పేర్లలో ఆరుగుర్ని వడపోసి .. చివరకు ఇద్దర్ని ఎంపిక చేశారు. అయితే, దీనిపై ఇంకా అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. కానీ, ఇంతలోనే కాంగ్రెస్ ఎంపీ లీక్‌లు ఇవ్వడం గమనార్హం.
కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్లుగా సుఖ్‌బీర్ సింగ్ సంధు, జ్ఞానేశ్ కుమార్‌లను నియమించినట్టు లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత అధీర్ రంజన్ చౌధరీ గురువారం వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్నికల కమిషనర్ల నియామక కమిటీలో అధీర్ రంజన్ చౌధురి సభ్యుడిగా ఉన్నారు. ప్రస్తుతం ప్రధాని ఎన్నికల కమిషనర్‌గా రాజీవ్ కుమార్ కొనసాగుతుండగా.. సహాయ కమిషనర్లుగా సుఖ్‌బీర్ సింగ్ సంధు, జ్ఞానేశ్ కుమార్‌లను నియమించారు. అనూప్ చంద్ర




పాండే గత ఫిబ్రవరిలో పదవీ విరమణ చేయగా.. గతవారం మరో కమిషనర్ అరుణ్ గోయెల్ తన పదవికి రాజీనామా చేశారు. కొద్ది రోజుల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనుండగా.. అందుకు సంబంధించిన ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. దీంతో ఇద్దరు కమిషనర్ల నియామకం అనివార్యమైంది. కానీ, కొత్త ఎన్నికల కమిషనర్ల ఎంపికపై ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన రాకముందే.. అధీర్ రంజన్ ఛౌదరీ పేర్లను వెల్లడించడంతో ప్రాధాన్యత సంతరించుకుంది. కొత్త ఎన్నికల కమిషనర్ల నియామకం కోసం న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్, హోంశాఖ కార్యదర్శి, సిబ్బంది, శిక్షణ వ్యవహారాలశాఖ కార్యదర్శి సభ్యులుగా ఉన్న సెర్చ్ కమిటీ ప్రతిపాదిత పేర్లతో జాబితాను రూపొందించింది. అనంతరం మోదీ నేతృత్వంలోని ఎంపిక కమిటీ సమావేశమై దీనిపై చర్చించింది. ఇందులో అధీర్‌తో పాటు కేంద్ర హోం మంత్రి అమిత్ షా సభ్యులుగా ఉన్నారు. ఈ భేటీ అనంతరం అధీర్ మీడియాతో మాట్లాడుతూ.. 'కమిటీలో ప్రభుత్వానికే మెజార్టీ ఉంది.. తొలుత నాకు 212 పేర్లను పంపించారు.. సమావేశానికి 10 నిమిషాల ముందు ఆరుగురు పేర్లను వెల్లడించారు. చివరకు పంజాబ్‌కు చెందిన సుఖ్‌బీర్ సింగ్ సంధు, కేరళకు చెందిన జ్ఞానేశ్ కుమార్‌లను ఎంపిక చేశారు. ఇది ఏకపక్షమని నేను చెప్పను. కాకపోతే ఈసీల ఎంపికకు అనుసరిస్తున్న ప్రక్రియలో లోపాలున్నాయి' అని ఆయన వ్యాఖ్యానించారు.

# జమిలీ ఎన్నికలకు జై కొట్టిన కోవింద్ కమిటీ..

ప్రస్తుతం దేశవ్యాప్తంగా జమిలీ ఎన్నికలు అంశంపై తీవ్ర చర్చ జరుగుతోంది. ఒకే దేశం.. ఒకే ఎన్నిక అంటూ ప్రధాని మోదీ గత కొన్నాళ్లుగా తన వాణిని వినిపిస్తూ ఉన్నారు. అయితే, జమిలీ ఎన్నికలు నిర్వహించడం సాధ్యమా అనే చర్చ రాజకీయ వర్గాల్లో ఉంది. ఈ క్రమంలోనే ఒకే దేశం ఒకే ఎన్నికపై కసరత్తు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అధ్యక్షతన కమిటీని నియమించింది. తాజాగా ఈ కమిటీ నివేదిక అందజేసింది. నిర్వహణపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీ కీలక ప్రతిపాదనలు చేసింది. దీనికి సంబంధించిన నివేదికను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు అందజేసిన కమిటీ.. జమిలీ ఎన్నికలకు జైకొట్టింది. మొదటగా లోక్‌సభ, శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని, ఆ తర్వాత వంద రోజుల వ్యవధిలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని కోవింద్ కమిటీ సిఫార్సు చేసింది. ఒకవేళ హంగ్ ఏర్పడితే అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాల్సి ఉంటుందని తెలిపింది. అనంతరం మరో ఐదేళ్లకు ఎన్నికలను మళ్లీ నిర్వహించాల్సి ఉంటుందని సూచించింది. తొలిసారి జరిగే జమిలీ ఎన్నికలకు అన్ని రాష్ట్రాల శాసనసభల కాలపరిమితి లోక్‌సభ ఎన్నికల తేదీ నాటికే ముగుస్తుందని స్పష్టం చేసింది. జమిలీ ఎన్నికలు నిర్వహించాలని కమిటీలో ఏకాభిప్రాయం వ్యక్తమైనట్టు పేర్కొంది. జమిలీ ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తు ప్రణాళిక ఉండాలని, అందుకు అవసరమైన సామాగ్రి, సిబ్బంది, భద్రతా బలగాలను సిద్ధం చేసుకోవాల్సి ఉంటుందని తెలిపింది. జమిలీ ఎన్నికల ఉమ్మడి ఓటర్ల జాబితా, ఆయా రాష్ట్రాల అధికారులతో కలిసి లోక్‌సభ, అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికలకు ఓటరు ఐడీ కార్డులను రూపొందించాల్సి ఉంటుంది. 'ఒకే దేశం.. ఒకే ఎన్నిక'ల నిర్వహణ ద్వారా పారదర్శకత పెరుగుతుందని కోవింద్ కమిటీ అభిప్రాయపడింది. జమిలీ ఎన్నికల ద్వారా భారతీయుల ఆకాంక్షలు సాకారమవుతాయని, అలాగే, పరిపాలనా వ్యవస్థ వృద్ధి చెందుతుందని నివేదిక పేర్కొంది. దేశంలో ప్రస్తుత ప్రభుత్వ పదవీకాలం ముగిసినప్పుడు లేదా కొన్ని కారణాల వల్ల రద్దైనప్పుడు పార్లమెంటు సభ్యులను ఎన్నుకునే సాధారణ ఎన్నికలు, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు వేర్వేరుగా జరుగుతాయి. అయితే, ఒకే దేశం.. ఒకే ఎన్నిక గురించి ప్రదాని నరేంద్ర మోదీ పలు సందర్భాల్లో ప్రస్తావించారు. బీజేపీ ఎన్నికల మేనిఫేస్టో 2024లో జమిలీ ఎన్నికలను చేర్చనున్నట్టు తెలిపారు. ఇక, రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రాజ్యసభలో మాజీ ప్రతిపక్ష నేత గులాం నబీ ఆజాద్, ఆర్థిక కమిషన్ మాజీ ఛైర్మన్ ఎన్కే సింగ్, లోక్‌సభ మాజీ సెక్రెటరీ జనరల్ సుభాశ్ కశ్యప్, సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వేలు సభ్యులుగా ఉన్నారు. కాగా, దేశంలో 1967 వరకూ లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. కొన్ని రాష్ట్రాల్లో గడువుకంటే ముందుగానే అసెంబ్లీలు రద్దయ్యాయి. అలాగే, లోక్‌సభ కూడా మొదటిసారి గడువుకు ముందే 1970లో రద్దుకాగా.. 1971లో మధ్యంతర ఎన్నికలు నిర్వహించారు.

# సోలో హీరోగా



రెబల్ స్టార్ కృష్ణంరాజు నట వారసుడిగా సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చి 'బాహుబలి'తో పాన్ ఇండియా సూపర్‌స్టార్‌గా ఎదిగాడు ప్రభాస్ . ఆ తర్వాత ఆయన్నుంచి వస్తోన్న చిత్రాలన్నీ పాన్ ఇండియా రేంజులో ప్రేక్షకుల్ని అలరిస్తూనే ఉన్నాయి. సినిమా సినిమాకీ తన రేంజు పెంచుకుంటూ పాన్ ఇండియా నుంచి పాన్ వరల్డ్ హీరో స్థాయికి చేరుకున్నారు. కేవలం ఇండియాలోనే కాకుండా విదేశాల్లోనూ తిరుగులేని స్టార్‌డమ్ సొంతం చేసుకున్న ప్రభాస్ నుంచి సినిమా వస్తుందంటే సినీ లవర్స్‌కి పండగే. ఇప్పటికే అంతర్జాతీయంగా ఎన్నో రికార్డులు తన సొంతం చేసుకున్న ప్రభాస్ మరో అరుదైన ఘనత ముంగిట నిలిచారు.

జపాన్‌కు చెందిన ప్రఖ్యాత అనన్ మ్యాగజైన్ కవర్ పేజీపై కనిపించనున్న తొలి భారతీయ సోలో హీరోగా ప్రభాస్ చరిత్ర సృష్టిస్తున్నారు. ఈ నెల 10న విడుదల కానున్న ఆ మ్యాగజైన్‌లో, ప్రభాస్‌కు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆదరణను, ముఖ్యంగా జపాన్ ప్రేక్షకుల్లో ఆయనకు ఏర్పడిన అభిమానాన్ని అందులో ప్రత్యేకంగా ప్రస్తావించినట్లు సమాచారం. గతంలో 'ఆర్‌ఆర్‌ఆర్' విడుదల అనంతరం రామ్‌చరణ్, ఎన్టీఆర్ కలిసి ఆ మ్యాగజైన్ కవర్‌పై కనిపించగా, ఇప్పుడు ప్రభాస్‌కు సోలోగా ఆ గౌరవం దక్కడం విశేషం. ఇప్పటికే ఆ కవర్ ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అవుతూ అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది.

ప్రభాస్‌కు జపాన్‌లో ఈ స్థాయి క్రేజ్ రావడానికి ప్రధాన కారణం 'బాహుబలి' సిరీస్. ఆ సినిమాల తర్వాత ఆయనకు అక్కడ భారీ ఫ్యాన్‌బేస్ ఏర్పడింది. అప్పటి నుంచే ప్రభాస్ సినిమాలు జపాన్‌లో కూడా విడుదలవుతూ మంచి ఆదరణ పొందుతున్నాయి. ఇటీవల విడుదలైన 'కల్కి 2898 ఏడీ' కూడా అక్కడ విజయవంతంగా ప్రదర్శితమైంది. ఆ ప్రమోషన్స్ సమయంలోనే ప్రభాస్ త్వరలో జపాన్ వస్తానని అభిమానులకు మాట ఇచ్చారు. ఆ మేరకే గత డిసెంబరులో ఆయన టోక్యో పర్యటన చేపట్టారు. 'బాహుబలి: ది ఎపిక్' ప్రత్యేక ప్రదర్శనల సందర్భంగా జరిగిన ఈ పర్యటనలో, అభిమానుల ప్రేమాభిమానాలను చూసి ప్రభాస్ భావోద్వేగానికి గురయ్యారు. "కొన్నిచ్చివా" అంటూ జపాన్ భాషలో అభిమానులను పలకరించడం అక్కడ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అదే సమయంలో ఈ మ్యాగజైన్ కవర్ ఫొటో షూట్ కూడా జరిగినట్లు తెలుస్తోంది.

# హాట్ కేక్




నటసింహ బాలకృష్ణతో సినిమాలు రూపొందించాలని యంగ్ డైరెక్టర్స్ ఉవ్విళ్ళూరుతున్నారు. ప్రస్తుతం గోపీచంద్ మలినేని డైరెక్షన్ లో బాలయ్య హీరోగా ఓ మూవీ రూపొందనుంది. ఈ సినిమా తరువాతి ప్రాజెక్ట్ కోసం పలువురు డైరెక్టర్స్ పేర్లు వినిపిస్తున్నాయి.

బాలకృష్ణ హీరోగా గోపీచంద్ మలినేని దర్శకత్వంలో వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్న చిత్రం మార్చి 19వ తేదీ నుండి రెగ్యులర్ షూటింగ్ మొదలు కానుంది. ఈ లోగా గోపీచంద్ తన స్క్రిప్ట్ ను మరింత పటిష్టం చేసుకొనే ప్రయత్నం చేస్తున్నారు.

యాక్షన్ డ్రామాలో ఫ్యామిలీ సెంటిమెంట్ తో ఈ మూవీ రూపొందనుంది. ఈ చిత్రం తరువాత బాలయ్య నటించే సినిమా ఏది అన్న అంశంపై పలు వార్తలు వినిపిస్తున్నాయి. బాలయ్య హీరోగా మళయాళ చిత్రం 'మార్కో' డైరెక్టర్ హనీఫ్ అదేని డైరెక్షన్‌లో దిల్ రాజు ఓ సినిమా నిర్మించనున్నారని టాక్. తరువాత హరీశ్ శంకర్ దర్శకత్వంలోనూ బాలయ్య ఓ సినిమా చేస్తారనీ వినికిడి. 'బ్రోచేవారెవరురా, అంటే సుందరానికి' చిత్రాలు రూపొందించిన వివేక్ ఆత్రేయ కూడా బాలయ్య కోసం ఓ సబ్జెక్ట్ తయారు చేశారని, దానిని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తారనీ ఓ వార్త చక్కర్లు కొడుతోంది. అలాగే బాలయ్యతో 'డాకూ మహారాజ్' నిర్మించిన సూర్యదేవర నాగవంశీ కూడా మరో సినిమాను ప్లాన్ చేస్తున్నారని టాక్. ఈ చిత్రానికి కొరటాల శివ దర్శకత్వం వహిస్తారనీ సమాచారం. ఇలా బాలయ్య చుట్టూ నలుగురు దర్శకుల పేర్లు సందడి చేస్తున్నాయి. బాలకృష్ణతో దర్శకులు పనిచేయడానికి ఉత్సాహం ప్రదర్శిస్తూ ఉంటారు. ఎందుకంటే బాలయ్య ఒక్కసారి సబ్జెక్ట్ విని ఓకే చెప్పిన తరువాత, మేకింగ్ టైమ్ లో ఏలాంటి మార్పులూ చేర్పులకు అవకాశం ఇవ్వరు. అంతేకాదు, సబ్జెక్ట్ విషయంలో ఆ పై ఆయన ఏలాంటి జోక్యం చేసుకోరు. అలా బాలయ్య దగ్గర దర్శకులకు ఫ్రీడమ్ లభిస్తుందని అందరూ అంటూ ఉంటారు. అందువల్లే బాలయ్యతో పనిచేయడానికి డైరెక్టర్స్ ఆసక్తి చూపిస్తూంటారు. ప్రస్తుతం బాలయ్యతో సినిమాలు తీయడానికి ఉత్సాహం చూపిస్తున్న వారెవరు? అంటే వివేక్ ఆత్రేయ, హరీశ్ శంకర్, కొరటాల శివ, మళయాళ డైరెక్టర్ హనీఫ్ అని వినిపిస్తోంది. ప్రయోగాలకు వెళ్ళకుండా, అందరినీ ఆకట్టుకొనేలా ఓ ఫ్యామిలీ డ్రామాకు యాక్షన్, సెంటిమెంట్ మిళితం చేసి సేఫ్ ప్రాజెక్ట్ ను తెరకెక్కించే ప్రయత్నం చేస్తున్నారు. ఉగాది నుండి ఈ సినిమా షూటింగ్ సాగనుంది. త్వరగా ఈ చిత్రాన్ని పూర్తి చేసి దసరా కానుకగా రిలీజ్ చేయాలని సంకల్పించారు. పైగా ఇందులో వీఎఫ్ఎక్స్ వర్క్ అంతగా లేకపోవడంతో, అనుకున్న సమయానికే సినిమా పూర్తవుతుందనీ పరిశీలకులు చెబుతున్నారు.

# వెంకీ విలన్‌గా



మన శంకరవరప్రసాద్ గారు సినిమాతో భారీ విజయాన్ని అందుకున్న దర్శకుడు అనిల్ రావిపూడి తన తరువాత సినిమాను విక్టరీ వెంకటేష్‌తో చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించిన విషయం తెల్సిందే. ప్రస్తుతం స్క్రిప్ట్ పనులలో బిజీగా ఉన్న అనిల్.. ఈ సినిమా కోసం కూడా స్టార్స్ ని రంగంలోకి దింపుతున్నట్లు తెలుస్తోంది. కొన్నిరోజుల నుంచి వెంకీ- అనిల్ చిత్రంలో తమిళ్ హీరో కార్తీ నటిస్తున్నాడని వార్తలు వినిపించాయి. కానీ, ఇప్పుడు ఆ ప్లేస్ లో మలయాళ హీరో ఫహాద్ ఫాజిల్ నటిస్తోన్నట్లు సమాచారం.

పుష్ప సినిమాతో తెలుగువారికి సుపరిచితుడిగా మారారు ఫహాద్ ఫాజిల్. ఈ సినిమా ఆయనకు మంచి గుర్తింపును తీసుకొచ్చింది. పుష్ప 2 తరువాత ఫహాద్ ఫాజిల్ తెలుగులో నటించలేదు. కథలను ఆచితూచి ఎంచుకొనే ఈ మలయాళ హీరో దగ్గరకు అనిల్ వెళ్లి కథను వినిపించారని, ఆ కథ నచ్చడంతో వెంటనే ఫహాద్ కూడా ఓకే చెప్పినట్లు టాక్. ప్రస్తుతం అగ్రిమెంట్ పనులు నడుస్తోన్నాయని, త్వరలోనే మేకర్స్ అధికారికంగా ఫహాద్ ఫాజిల్ ను సినిమాలోకి ఆహ్వానించనున్నారని సమాచారం.

ఇప్పటికే వెంకీ- అనిల్ కాంబోలో మూడు సినిమాలు వచ్చాయి. మూడు కూడా మంచి విజయాలను అందుకున్నాయి. ఇప్పుడు వస్తోన్న ఈ నాలుగో సినిమాపై కూడా అభిమానులు భారీ అంచనాలను పెట్టుకున్నారు. ఇక ఈ చిత్రంలో టాలెంటెడ్ హీరో ఫహాద్ ఫాజిల్ కూడా భాగం అవుతుండడంతో మరింత ఆసక్తి నెలకొంది. అందులోనూ ఈ చిత్రంలో ఫహాద్.. వెంకీకి విలన్ గా నటిస్తున్నాడని టాక్ నడుస్తోంది. అదే నిజమైతే వెంకీ- ఫహాద్ కి మధ్య సీన్స్ చాలా రసవత్తరంగా ఉండబోతున్నాయని ఫ్యాన్స్ మాట్లాడుకుంటున్నారు.

# ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్..

కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్‌గా గుర్తింపను సంపాదించుకుని ఎప్పటికప్పుడు వైవిధ్యమైన చిత్రాలతో ప్రేక్షకులను మెప్పిస్తున్న శ్రీవిష్ణు కాస్త గ్యాప్ తర్వాత రూట్ మార్చి నటించిన చిత్రం 'మృత్యుంజయ్'. ఇప్పటివరకు యూత్, కామెడీ సినిమాలతో అలరించిన ఈ హీరో ఇప్పుడు ఫస్ట్ టైం ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌థో ప్రేక్షకుల ఎదుటకు వచ్చేందుకు రెడీ అయ్యాడు. హుస్సేన్ షా కిరణ్ ఈ సినిమాకు దర్శకత్వం వహించగా రమ్య గున్నం సమర్పణలో లైట్‌బాక్స్ మీడియా, పిక్చర్ పర్‌ఫెక్ట్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్స్‌పై సందీప్ గున్నం, వినయ్ చిలకపాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. బ్లాక్ బస్టర్ మూవీ 'సామజవరగమన' మూవీ తర్వాత రేబా మోనికా జాన్ మరోసారి శ్రీ విష్ణు సరసన కథానాయికగా చేస్తోంది. అయితే.. ఇప్పటి వరకు ఈ మూవీ నుంచి ఎలాంటి అప్డేట్స్ లేకపోవడంతో వేసవిలో వస్తెందేమో అనుకుంటున్న సమయంలో సడన్‌గా ఈ మూవీ రిలీజ్ డేట్ ప్రకటించి మేకర్స్ షాక్ ఇచ్చారు. ఈ సినిమాను ప్రపంచ వ్యాప్తంగా ఫిబ్రవరి 27న గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. తాజాగా రిలీజ్ చేసిన పోస్టర్‌ను గమనిస్తే.. పేపర్లతో నిండిన రోడ్డుపై శ్రీవిష్ణు ఒంటరిగా నిలబడి ఉండి దేని కోసమో వెతుకుతున్నట్లుగా ఉండి ఆసక్తికరంగా ఉంది.

ఇదిలాఉంటే శ్రీ విష్ణు నటించిన మరో చిత్రం విష్ణు విన్యాసం ఈ నెలలోనే రిలీజ్ ఉంటుందని ప్రకటించిన మేకర్స్ సడన్‌గా ఈ మూవీ రిలీజ్ కానుండడంతో ఇప్పుడు ఇప్పటికే ప్రకటించిన ఈ విష్ణు విన్యాసం చిత్రం వాయిదా పడే అవకాశం ఉంది. శ్రీకర్ ప్రసాద్ ఈ చిత్రానికి ఎడిటర్‌గా వర్క్ చేయగా, కాల భైరవ సంగీతం సమకూర్చాడు.



# ప్రతిబింబం



భూమిక ప్రధాన పాత్రలో సారా అర్జున్, నాజర్, రోహిత్, విఘ్నేశ్ గవిరెడ్డి కీలక పాత్రలు పోషించిన చిత్రం 'యుఫోరియా'. రాగిణి గుణ సమర్పణలో నీలిమ గుణ, యుక్తా గుణ నిర్మాతలుగా డైరెక్టర్ గుణశేఖర్ తెరకెక్కించిన ఈ చిత్రాన్ని నేడు విడుదల చేయబోతున్నారు. ఈ క్రమంలో చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను మేకర్స్ అత్యంత వైభవంగా నిర్వహించారు. డైరెక్టర్ గుణ శేఖర్ మాట్లాడుతూ,'1992లో 'లాఠీ' చిత్రంతో ఇండస్ట్రీలోకి వచ్చాను. ఇన్నేళ్ల కెరీర్‌లో ఇది నా 14వ సినిమా. నా మొదటి చిత్రానికి ఎలా ఫీల్ అయ్యానో ఇప్పుడు కూడా అదే ఫీల్‌తో ఉన్నాను. ఓ మంచి కథను, కొత్త కథను మరింత కొత్తగా చెప్పే ప్రయత్నం చేశాను. నేను ప్రేక్షకుల దేవుళ్లని నమ్ముతాను. నేను వారి టైంకి, డబ్బుకి, విజ్ఞతకి విలువ ఇస్తాను. నేను వాటిని దృష్టిలో పెట్టుకునే ఈ మూవీని తెరకెక్కించాను. నేను ప్రేక్షకుల డబ్బుని, సమయాన్ని వృథా చేయను. ఇదొక ఫ్యామిలీ ప్రొడక్ట్‌లా తీశారని చాలా మంది మెచ్చుకున్నారు. ఈ కథకు సారా అర్జున్ ఆత్మ. ఆమె ఒప్పుకుంటేనే మూవీ తీయాలని అనుకున్నాను. సినిమా చూశాక ఆ విషయం ఆడియెన్స్‌కి అర్థం అవుతుంది. ఈ సినిమాకి భూమిక బ్యాక్ బోన్. ఆమె చాలా స్ట్రాంగ్ పర్సన్. వింధ్య వేములపల్లి పాత్రలో ఆమె జీవించారు. విఘ్నేశ్ ఈ సినిమాకి బ్రెయిన్ లాంటివాడు. ప్రస్తుత పరిస్థితులకు అద్దం పట్టేలా ఈ మూవీ ఉందని చూసిన వారంతా ప్రశంసించారు. పృథ్వీ సైతం పాత్రకు తగ్గట్టుగా అద్భుతంగా నటించాడు. స్పాయిల్ కిడ్స్‌ని చూపించేలా రూపొందించిన పాత్రలో లిఖిత గొప్పగా నటించారు. అడాల్‌సెన్స్, పేరెంటింగ్, సోషల్ ఇంపాక్ట్ అనే అంశాలతోనే ఈ చిత్రాన్ని తెరకెక్కించాను. నా మేధస్సుని ఉపయోగించి కాకుండా ఓ సాధారణ వ్యక్తిలా, సమాజాన్ని చూసిన వ్యక్తిగా ఈ మూవీని తీశాను. తెలుగు టైటిల్ పెట్టనందుకు నన్ను క్షమించండి. సినిమా చూసిన తరువాత 'యుఫోరియా' టైటిల్ కరెక్ట్‌గా సెట్ అయిందని అంటారంతా. సమాజంలో జరిగిన కొన్ని సంఘటనల ఆధారంగా ఈ కథను అల్లుకున్నాను. ప్రవీణ్ కెమెరా వర్క్ చాలా కొత్తగా ఉంటుంది. కాలభైరవ బీజీఎం అదిరిపోతుంది.


తండ్రికి తగ్గ తనయుడు అని కాలభైరవ నిరూపించు కుంటాడు. మేం కుటుంబ సమేతంగా ఈ మూవీని నిర్మించాం. ఈ చిత్రాన్ని యూత్, పేరెంట్స్ ఇలా అందరూ వీక్షిస్తారని ఆశిస్తున్నాను' అని అన్నారు. 'ఇలాంటి చిత్రాలను చేయాలంటే చాలా ధైర్యం ఉండాలి. ఇలాంటి చిత్రాల్లో రిస్క్ ఎంతో ఉంటుంది. కానీ గుణశేఖర్, ఆయన ఫ్యామిలీ కలిసి రిస్క్ చేస్తున్నారు. నేను ఆల్రెడీ ఈ మూవీని చూశాను. రాత్రంతా ఈ మూవీ నన్ను వెంటాడుతూనే ఉంది. ఈ మూవీని అందరూ చూసి సపోర్ట్ చేయండి' అని భూమిక చెప్పారు.

# 90 % ఫేక్



హిట్ 3 గతేడాది రిలీజైన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఇక ఈ చిత్రంలో బాలీవుడ్ యాక్టర్ ప్రతీక్ స్మితా పాటిల్ విలన్‌గా నటించాడు. అతనికి మంచి గుర్తింపు కూడా వచ్చింది. ప్రతీక్.. దివంగత నటి స్మితా పాటిల్ కుమారుడు. హిట్3 తరువాత వరుస అవకాశాలను అందుకొంటున్న ప్రతీక్ ఈ మధ్యనే నటి ప్రియా బెనర్జీ ని రెండో వివాహం చేసుకున్నాడు. పెళ్లి తరువాత ప్రతీక్-ప్రియా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఈ ఇంటర్వ్యూలో వీరు బాలీవుడ్ ఇండస్ట్రీలో జరిగే వివాహాలు 90 శాతం వరకు ఫేక్ అని చెప్పడం హాట్ టాపిక్ గా మారింది. ఇండస్ట్రీలో తామూ ఉన్నాం కాబట్టి నిజం చెప్తున్నామని, ఇక్కడ ఒకరినొకరు మోసం చేసుకుంటున్నారని వారు తెలిపారు. ముఖ్యంగా ప్రతీక్ మాట్లాడుతూ.. 'బయట ఉండే ప్రజలకు లోపల ఏం జరుగుతుందో వాస్తవాలు తెలియవు. అవి ఇండస్ట్రీలో ఉన్నవారికి మాత్రమే తెలుస్తాయి. ఏదోరోజు అవన్నీ కథ, సినిమా, డాక్యుమెంటరీ రూపంలో ప్రజలకు తెలుస్తాయి. బాలీవుడ్ లో పెళ్ళిళ్ళు 90 శాతం ఫేక్. వారందరూ పెళ్ళిని జోక్ గా చూస్తారు. రాత్రి అయిపోతే.. విషయం అయ్యినట్టే అని పెళ్ళైనవాళ్ళే చెప్తున్నారు. ఇదంతా మేము ఇండస్ట్రీలో ఉన్నాం కాబట్టి మాకు తెలిసింది. పెళ్ళి పేరుతో ఒకరినొకరు మోసం చేసుకుంటున్నారు.

# కామెడీ డ్రామా



టాలీవుడ్‌లో వైవిధ్యమైన సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్న అల్లరి నరేష్, నారా రోహిత్ కాంబినేషన్‌లో కొత్త మల్టీస్టారర్ సినిమా రాబోతోందన్న టాక్ ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమాకు వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వం వహించనున్నట్లు సమాచారం. పూర్తి స్థాయి కామెడీతో పాటు భావోద్వేగాలకు చోటు ఉన్న కథతో ఈ చిత్రం తెరకెక్కనున్నట్లు ప్రచారం. ఇటీవలి కాలంలో సరైన హిట్ కోసం ఎదురుచూస్తున్న ఈ ఇద్దరు హీరోలకు, ఈ కాంబినేషన్ సినిమా కెరీర్‌లో కీలక మలుపుగా మారుతుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఇద్దరికీ నటులుగా మంచి పేరు ఉన్నప్పటికీ, ఇటీవలి కాలంలో ఆశించిన స్థాయిలో కమర్షియల్ హిట్స్ మాత్రం దక్కలేదు. ఈ నేపథ్యంలో ఇప్పుడు వీరిద్దరి కాంబినేషన్‌లో ఓ మల్టీస్టారర్ సినిమా రాబోతోందన్న వార్త ఇండస్ట్రీలో ఆసక్తికర చర్చకు దారితీసింది. అల్లరి నరేష్, నారా రోహిత్ కలిసి ఓ పూర్తి స్థాయి కామెడీ ఎమోషనల్ ఎంటర్‌టైనర్‌లో నటించనున్నట్లు టాలీవుడ్‌లో టాక్ బలంగా వినిపిస్తోంది. ఈ చిత్రానికి వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వం వహించనున్నట్లు టాక్. ఇప్పటికే నారా రోహిత్‌తో 'సుందరకాండ' వంటి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రాన్ని తెరకెక్కించిన ఆయన, ఇప్పుడు అల్లరి నరేష్‌ను కూడా జతచేసి మల్టీస్టారర్‌కు సిద్ధమవుతున్నారట. ఈ చిత్రాన్ని హరీష్ పెద్ది నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాకి సంబంధించి హీరోల మధ్య చర్చలు జరిగాయని, త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశముందని సినీ వర్గాలు చెబుతున్నాయి. కామెడీతో పాటు ఎమోషన్స్ బాగా దట్టించి అన్ని వర్గాల ప్రేక్షకుల్ని మెప్పించేలా వెంకటేష్ నిమ్మలపూడి కథని సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇక నారా రోహిత్ విషయానికి వస్తే... కెరీర్ ప్రారంభం నుంచే వైవిధ్యమైన పాత్రలతో ప్రత్యేకమైన ఇమేజ్ తెచ్చుకున్నారు. మధ్యలో కొంత గ్యాప్ తీసుకున్న ఆయన, గతేడాది 'భైరవం', ఆ తర్వాత 'సుందరకాండ'తో తిరిగి ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ప్రస్తుతం వెంకటేష్-త్రివిక్రమ్ కాంబోలో తెరకెక్కుతోన్న 'ఆదర్శ కుటుంబం' సినిమాలో నెగెటివ్ షేడ్స్ ఉన్న పోలీస్ పాత్రకు ఓకే చెప్పారన్న టాక్ కూడా వినిపిస్తోంది.



# ఫ్యామిలీ డ్రామా

యాక్షన్ కింగ్ అర్జున్ సర్జా స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన రొమాంటిక్ ఫ్యామిలీ డ్రామా 'సీతా పయనం' ఫిబ్రవరి 14, 2026న వాలంటైన్స్ డే కానుకగా విడుదల కానుంది. ఈ చిత్రంతో ఆయన కుమార్తె ఐశ్వర్య అర్జున్ హీరోయిన్‌గా ప్రేక్షకుల ముందుకు రానున్నారు. నిరంజన్ సుధీంద్ర హీరోగా నటిస్తుండగా, ప్రకాష్ రాజ్, సత్యరాజ్, కోవై సరళ కీలక పాత్రలు పోషించారు. ధ్రువ సర్జా ప్రత్యేక పాత్రలో కనిపించనున్నారు. అనూప్ రూబెన్స్ సంగీతం అందించిన ఈ సినిమా, ప్రేమ, కుటుంబ విలువల నేపథ్యంలో సాగే కథతో ఫ్యామిలీ ఆడియన్స్‌ను ఆకట్టుకునేలా తెరకెక్కినట్లు యూనిట్ చెబుతోంది.

యాక్షన్ కింగ్‌గా దక్షిణాది సినీ పరిశ్రమలో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న అర్జున్ సర్జా స్వీయ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం ' సీతా పయనం '. శ్రీ రామ్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ సినిమా ప్రేమికుల రోజు కానుకగా ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రంతో అర్జున్ కుమార్తె ఐశ్వర్య అర్జున్‌ను తెలుగు తెరకు హీరోయిన్‌గా పరిచయం కాబోతున్నారు.. ఇప్పటికే పలు భాషల్లో నటుడిగా తనకంటూ గుర్తింపు తెచ్చుకున్న అర్జున్ ఈ రొమాంటిక్ ఫ్యామిలీ డ్రామాని దర్శకుడిగా ఎలా డీల్ చేశారన్నది ఆసక్తికరంగా మారింది.



Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.